ప్రభాతనవ

SINGIDI | తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

శుక్రవారం 10 జులై 2026 | సంపుటి: 1 సంచిక: 23 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar Adilabad

## వైసిపి పాలనతో ప్రజలకు తప్పని ఇక్కట్లు

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో భయాందోళనలు

అధికారంలోకి రాగానే దాన్ని రద్దు చేశాం

దళారులతో పనిలేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు

కులమత విద్వేషాలు రగిలించే వారిపట్ల జాగ్రతగా ఉండాల్సిందే

బనగానిపల్లె సభలో సిఎం చంద్రబాబు నాయుడు

2





## ట్రంప్ మెడకు లైంగిక వేధింపుల కేసు

దోషిగా తేల్చిన అమెరికా ఫెడరల్ కోర్టు

కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశం

2




## బిఆర్ఎస్ ఖాతాలోని 1400 కోట్లు పంచాలి

అమరలు కుటుంబాలకు పంచి నిజాయితీ చాటాలి

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత డిమాండ్

2

**భద్రాద్రికొత్తగూడెం, జూలై9(సింగిడి):** బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ.1,400 కోట్లు అమరుల కుటుంబాలకు పంచాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు.



## బండి భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్

దర్యాప్తుకు సహకరించాలని హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,జూలై9(సింగిడి):** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కు ఊరట లభించింది. పోక్సో కేసులో అతడికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. దర్యాప్తునకు సహకరించాలని బండి భగీరథ్‌ను ఆదేశించింది. హైదరాబాద్‌లోని పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో అతడిపై పోక్సో కేసు నమోదైంది. మే 16న పోలీసులు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు వాయిదా వేసింది.

# పైసల మత్తులో 'పాట'!

## ఇస్తే ప్రతోడికీ పాడుడేనట..!

ఒకప్పుడు ప్రజల బాధలు, ఉద్యమాల ఆకాంక్షలు, అన్యాయాలపై ప్రశ్నగా మారిన తెలంగాణ పాట... నేడు వ్యక్తుల ప్రశంసలకే పరిమితమవుతోందా? ఉద్యమాలకు ఊపిరిగా నిలిచిన గీతాలు అధికారాన్ని నిలదీయడం మానేసి ప్రచార వేదికలుగా మారుతున్నాయా? ప్రజల సమస్యలపై స్పందించే పాటలు తగ్గిపోతుండగా, నాయకులను కీర్తించే గీతాలు పెరుగుతుండటంపై సాహిత్య, సాంస్కృతిక వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కొంతమంది లక్షల రూపాయలకు పాటను అమ్ముకుంటూ, ప్రభుత్వ, ప్రతిపక్ష, నాయక,అధికార తారతమ్యం లేకుండా... ఎలాంటి వారికి పాడుతున్నామన్న సోయి లేకుండా పాడితే.., ఆ పాట, ఆ సాహిత్యం ఎటు పోతున్నట్టంటూ సమాజం ప్రశ్నిస్తున్నది.

(స్టేట్ బ్యూరో ఛీఫ్ - సింగిడి)



సింఎంలకైనా.. బస్తీ లీడరుకైనా..

రొక్కం ఉంటే సరిపాయె

గతి తప్పిన గాత్రం.. ఆవేదనలో సంగీతం

తల్లడిల్లుడున్న చైతన్యాభిమానులు

పాటకు సరిహద్దులు ఉండవు.. కానీ దానికి ఒక బాధ్యత ఉంటుంది. తెలంగాణ చరిత్రను చూస్తే ఈ మాట అక్షరాలా నిజమని తెలుస్తుంది. ఈ నేలపై తుపాకీ కంటే పాటే ఎక్కువ విప్లవాన్ని సృష్టించింది. కత్తి చేయలేని పని కలం చేసింది... కలం చేయలేని పని పాట చేసింది. పల్లె నుంచి పార్లమెంట్ వరకు తెలంగాణ ఆత్మ గౌరవాన్ని మోసింది పాట. రాష్ట్ర సాధన కోసం లక్షల మంది హృదయాల్లో ఉద్యమ జ్వాలను రాజేసింది పాట. కానీ నేడు అదే పాట తన అసలు లక్ష్యాన్ని మరిచిపోయింది.

**ఉద్యమ గీతం... వ్యక్తి గీతంగా మారిందా..?**

ఒకప్పుడు తెలంగాణ పాట అంటే ప్రజల బాధ, రైతు కన్నీరు, విద్యార్థి ఆవేదన, కార్మికుడి చెమట, నిరుద్యోగి నిరాశ, అన్యాయంపై తిరుగుబాటు. అధికారాన్ని ప్రశ్నించే ధైర్యం. ప్రజల తరపున నిలిచే గళం. కానీ ఇప్పుడు ఆ పాట ప్రజల సమస్యలను పక్కనపెట్టి వ్యక్తులను పొగిడే వేదికగా మారిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు వ్యక్తులు ఉద్యమానికి అండగా నిలిచారు... ఇప్పుడు ఉద్యమమే వ్యక్తుల ప్రచారానికి అండగా మారిందా? అనే చర్చ సాగుతోంది.

**ప్రశ్నించే గొంతు మాయం.**

తెలంగాణ ఉద్యమంలో ఒక పాట వినిపిస్తే వేల మంది రోడ్లపైకి వచ్చేవారు. ఒక పాట వింటే ప్రజల్లో చైతన్యం ...మిగతా 2లో

## తెలంగాణ క్రీడా వైభవానికి సరికొత్త రూపు

### ఒలింపిక్స్ ఆతిథ్యమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యూహరచన

82 ఎకరాల్లో అత్యాధునిక వసతులతో స్పోర్ట్స్ యూనివర్సిటీ

2

భారతదేశం 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణ రేసులో నిలుస్తున్న తరుణంలో ఆ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి తెలంగాణ సర్వసన్నద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి క్రీడా హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం నూతన క్రీడా విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఇందులో భాగంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, లెజెండరీ అథ్లెట్ పీటీ ఉషతో కలిసి గచ్చీబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టారు.

- హైదరాబాద్, జులై 9 (సింగిడి)



## దేశంలోనే పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామి

### యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

తెలంగాణ 2047తో మూడు ట్రిలియన్ డాలర్ల "లక్ష్యం

భూములు కోల్పోయిన కుటుంబాల సంక్షేమానికి సీఎం ఆదేశం

సీతారాంపూర్‌లో ప్రీమియర్ ఎనర్జీస్, సోలార్ యూనిట్లు ప్రారంభించిన: సీఎం రేవంత్

2



## దక్షిణాదికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా బీబీనగర్ ఎయిమ్స్

### కేంద్ర మంత్రి జేపీ నడ్డా

బీబీనగర్ ఎయిమ్స్ ను దక్షిణ భారతదేశానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా మారుస్తామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. మెడికల్ ఎడ్యుకేషన్, పేషెంట్ కేర్, రీసర్చ్ రంగాల్లో బీబీనగర్ ఎయిమ్స్ తన ప్రత్యేకతను చాటుకోనుందని ఆయన పేర్కొన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీ నగర్ ఎయిమ్స్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన సందర్శించారు.

- హైదరాబాద్, జులై 9 (సింగిడి)



2

## తాడిచర్ల-2 బొగ్గు గని.. తెలంగాణకు భరోసా

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణ బిడ్డగా తాడిచర్ల-2 బొగ్గు గని కోసం తాను కృషి చేస్తే అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆ విమర్శలను సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞతకే వదిలేస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో సింగరేణి కార్మికులకు రూ.30వేల కోట్ల బకాయిలు పెట్టారని.. ఆ పార్టీకి తనను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.

- హైదరాబాద్, జులై 9 (సింగిడి)

2



## హరీష్ రావుపై కెసిఆర్‌కు నమ్మకం లేదు

### అందుకే మంత్రి పదవికి దూరం పెట్టారు

ఎల్‌నినోపై కార్యాచరణ చేపడుతున్నాం

సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్

2

ఇరిగేషన్‌లో హరీశ్‌రావు నిష్ణాతుడైతే వాళ్ల మామ కేసీఆర్ ఆయనను మంత్రి పదవి నుంచి మొదట్లో ఎందుకు తొలగించారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేకనే మంత్రి పదవి నుంచి తీసేశారని విమర్శించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్‌రావుకి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో వచ్చే వేసవి వరకు రిపేర్లు పూర్తి అవుతాయని తెలిపారు.

- హైదరాబాద్,జూలై 9 (సింగిడి)





## బిఆర్ఎస్ రాజ్యసభ నేతగా వద్దిరాజు

సురేశ్ రెడ్డి పదవీకాలం ముగియడంతో కెసిఆర్ నిర్ణయం

2

## వ్యవసాయ రంగానికి పెద్దపీట

### రెండున్నరేళ్లలోనే 35వేల కోట్లు రైతులకు అందచేత

రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నాం

బిఆర్ఎస్ పాలనలో క్రాప్ డ్యామేజ్‌కు కెసిఆర్ ఒక్క పైసా ఇవ్వలేదు

ఖమ్మం పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఖమ్మం,జూలై9 (సింగిడి)




2

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలిదశ పనులకు గ్రీన్ సిగ్నల్

### రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్, జూలై 9 (సింగిడి)**

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట తొలి దశ పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జోన్-1ఏ, జోన్-1బీ ప్రాధాన్య కారిడార్లలో మూసీ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.20 కి.మీ., ఉస్మాన్ సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11.80 కి.మీ. మేర అభివృద్ధి పనులు కొనసాగనున్నాయి. మొత్తం 21 కి.మీ. ప్రాధాన్య స్ట్రెచ్‌లో రివర్‌ఫ్రంట్ పనులు జరుగనున్నాయి.



2

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శుక్రవారం
10 జులై 2026

# తెలంగాణ క్రీడా వైభవానికి సరికొత్త రూపు

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే నవంబర్‌లో ప్రతిష్ఠాత్మక ఖేలో ఇండియా పోటీలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు 2036 ఒలింపిక్స్‌కు హైదరాబాద్‌ను ప్రధాన వేదికగా నిలపడమే తమ లక్ష్యమన్నారు. ఇందుకోసం 82 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో కూడిన స్పోర్ట్స్ యూనివర్సిటీని, ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ అకాడమీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. 2028 డిసెంబరు నాటికి ఈ విశ్వవిద్యాలయ నిర్మాణ పనులను పూర్తి చేసి పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామన్నారు. గతంలో దేశంలో స్పష్టమైన క్రీడా విధానం లేకపోవడం వల్లే అంతర్జాతీయ వేదికలపై భారత్ వెనుకబడిందని ఆ లోపాన్ని సవరిస్తూ తెలంగాణలో పటిష్టమైన పాలసీని తెచ్చామని చెప్పారు. మహాత్మా గాంధీ నడిపిన యంగ్ ఇండియా పత్రిక స్ఫూర్తితోనే ఈ వర్సిటీకి నామకరణం చేసినట్లు వివరించారు. హైదరాబాద్ గతంలో ఆఫ్రోఏషియన్ గేమ్స్,




వరల్డ్ మిలిటరీ గేమ్స్ వంటి అంతర్జాతీయ పోటీలను విజయవంతంగా నిర్వహించిందని అయితే గత 20 ఏళ్లుగా ఆ వైభవాన్ని కోల్పోయిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. 23 ఏళ్ల క్రితం నిర్మించిన స్టేడియాలను క్రీడలకు కాకుండా పెళ్లిళ్లకు, రాజకీయ సభలకు వేదికలుగా మార్చేశారని వాటన్నింటినీ తిరిగి పునరుద్ధరిస్తామన్నారు. ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రభుత్వ జోక్యం ఏమాత్రం ఉండదని దీనిని పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం కింద నడుపుతామన్నారు. దీని నిర్వహణ బాధ్యతలను సంజీవ్ గోయెంకా, అభినవ్ బింద్రా, కపిల్ దేవ్, కావ్యా మారన్, ఉపాసన కొణిదెల, రవికాంత్ రెడ్డి వంటి ప్రముఖ క్రీడా, వ్యాపార దిగ్గజాలకు అప్పగిస్తూ పూర్తి స్వేచ్ఛను ఇచ్చినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల ద్వారా దేశానికి కీర్తి తెచ్చే ఆటగాళ్లకు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఒలింపిక్స్ మెడల్స్ పట్టికలో భారత్ చివరి స్థానాల్లో ఉండటం మారాలని అందుకు పీటీ ఉష వంటి దిగ్గజాల మార్గదర్శకత్వం రాష్ట్రానికి అవసరమని కోరారు. ఓటములకు కుంగిపోకుండా ఏకాగ్రత, శ్రమతో సాధన చేయాలని యువతకు దిశానిర్దేశం చేశారు. ఈ వేదికపై వివిధ క్రీడల్లో అంతర్జాతీయంగా రాణించిన తెలంగాణకు చెందిన ఆరుగురు అగ్రశ్రేణి క్రీడాకారులను సత్కరించి, వారికి రూ. 7.15 కోట్ల భారీ నగదు ప్రోత్సాహకాలను ముఖ్యమంత్రి అందజేశారు.

# దేశంలోనే పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామి

**హైదరాబాద్, జులై 9 (సింగిడి)**

2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగు తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. షాబాద్ మండలం సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియాస్ నెక్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే.. స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. ఏటా 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలి. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు. గతంలోనూ రంగారెడ్డి జిల్లా ప్రజల త్యాగాల వల్లే ఓఆర్ఆర్, పరిశ్రమలు వచ్చాయన్నారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందుంటుంది. అయినప్పటికీ హైదరాబాద్‌ను కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది. 1.34 కోట్ల మంది ఓఆర్ఆర్ లోపల నివసిస్తున్నారు. ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలని నిర్ణయించాం. పెరి అర్బన్ రీజియన్‌లో ప్రత్యేక మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లు ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాజకీయంగా ఎన్ని ఆరోపణలు వచ్చినా తమ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని సీఎం అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధికి అందరూ సహకరించాలని ప్రతిపక్షాలను కోరారు. అధికారం కోల్పోయిన బాధ ఉన్నా అభివృద్ధిని అడ్డుకోవద్దని, తమ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ట్రాఫిక సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్న సీఎం.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నామని చెప్పారు. అందుకే ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న సుమారు 2,100 చ.కి.మీ. ప్రాంతాన్ని ఏరియాగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు. అలాగే రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్ ప్రాంతాలుగా విభజించి సమతుల అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో 2034 నాటికి రాష్ట్రాన్ని1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించాలంటే మెరుగైన మౌలిక సదుపాయాలు అవసరమని సీఎం అభిప్రాయ పడ్డారు. యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీతారాంపూర్‌లో సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్న సీఎం.. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు ఉపాధి కోసం వ్యాపార సముదాయాలు నిర్మించి అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా రైతులు చేసిన త్యాగాల వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని సీఎం కొనియాడారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు 100 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సీతారాంపూర్‌లో నిర్మిస్తున్న ఆలయ ప్రారంభోత్సవానికి త్వరలో మరోసారి వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో తెలంగాణను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో ప్రజలు విసిగిపోయారు: జేపీ నడ్డా

**హైదరాబాద్, జులై 9 :(సింగిడి)**

బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో తెలంగాణ ప్రజలు విసిగి పోయారని కేంద్రమంత్రి జేపీ నడ్డా విమర్శించారు. ఇతర పార్టీ నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా తమకు సమాచారం ఉందని.. వారిని పార్టీలోకి చేర్చుకోవాలనీ సూచించారు. ఈరోజు (గురువారం) హైదరాబాద్‌లో నడ్డా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేతలతో జేపీ నడ్డా సమావేశం అయ్యారు. అనంతరం నడ్డా మాట్లాడారు.

**విభేదాలు పక్కన పెట్టి పనిచేయండి..**

'పార్టీ డోర్స్ ఓపెన్ చేయాలని.. వేరే పార్టీ వాళ్లు చేరినప్పుడే బీజేపీ మరింత బలపడుతుంది. నేను హిమాచల్ ప్రదేశ్‌లో అనేక మంది కాంగ్రెస్ నేతలను బీజేపీలో చేరాలా చేస్తున్నా. విభేదాలు పక్కన పెట్టి పనిచేయండి. ఈసారి తెలంగాణలో గెలుస్తున్నాం. మీరు పని చేయాలని.. మీతో పాటు మేము ఉంటాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలను ప్రతి ఒక్కరూ అభిమానిస్తారు. మీ నియోజకవర్గం ప్రజలు మిమ్మల్ని అభిమానించేలా చూసుకోవాలి. కార్యకర్తలతో మంచిగా ఉండాలి. కార్యకర్తలతో మంచిగా లేకుంటే మీరు ఇబ్బంది పడతారు. చిన్నస్థాయి నుంచి కేంద్రమంత్రి వరకు నేను ఎదిగాను. నా సొంత ఆసక్తితో నేను ఈ మీటింగ్ ఏర్పాటు చేయాలని చెప్పా' అని జేపీ నడ్డా పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ తరహాలోనే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహరిస్తోంది**

అలాగే, మేధావుల సదస్సులో జేపీ నడ్డా పాల్గొని మాట్లాడారు.
'కేసీఆర్ హయాంలో అనేక అవినీతి, అక్రమాలు జరిగాయి. అప్పుడు ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ తరహాలోనే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహరిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ ఏటీఎంలాగా వాడుకుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను వాడుకుంటున్నారు. రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని బద్నామ్ చేయడం అలవాటైంది. తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఎలా సహకరించిందో ఒకసారి లెక్కలు చూస్తే తెలుస్తోంది' అని జేపీ నడ్డా పేర్కొన్నారు.

**రేవంత్‌రెడ్డి లెక్కల్లో వీక్ అనుకుంటా..**

దేశంలో నక్సలిజం కేవలం రెండు జిల్లాల్లో మాత్రమే ఉందని జేపీ నడ్డా తెలిపారు. 'తెలంగాణలో కోటి 90 లక్షల మందికి ఉచిత రేషన్ ఇస్తున్నాం. రేవంత్‌రెడ్డి లెక్కల్లో వీక్ అనుకుంటా. సౌత్ వర్సెస్ నార్త్ అని మాట్లాడుతున్నారు. పన్నుల్లో తెలంగాణకు రూ.2.74 లక్షల కోట్లు వచ్చింది. తెలంగాణలో నేషనల్ హైవేలు, పవర్ ప్రాజెక్టులు, ఎయిమ్స్ వచ్చాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీ కాంగ్రెస్‌కు ఏటీఎంలాగా మారింది. ఏటీఎం ప్రభుత్వం ఇక్కడా ఉండాలా..?, ఆ డబ్బులు మీవి, కాళేశ్వరం ఒకప్పుడు ఏటీఎం. పేదలకు ఇస్తానని చెప్పిన డబల్ బెడ్ రూం ఇళ్లు ఎక్కడ పోయాయి' అని జేపీ నడ్డా ప్రశ్నిచారు.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలిదశ పనులకు గ్రీన్ సిగ్నల్

భూసేకరణ వ్యయం మినహా రూ.7,345.12 కోట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో ఏడీబీ నుంచి రూ.4,500 కోట్ల రుణాన్ని తీసుకోనుండగా..మిగతా .2,845.12 కోట్లు ఊఓఆం లేదా నుంచి రుణం తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూసీ
రివర్‌ఫ్రంట్ పనులను ఈపీసీ (ఇఖఅ) విధానంలో నిర్వహించనున్నారు. ప్రాజెక్టు పర్యవేక్షణకు ప్రాజెక్ట మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ(ఖఓఅ) నియామకానికి సర్కార్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని ఎమ్ఆర్‌డీసీఎల్(ఓఖీఆఅఒ)కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## హరీష్ రావుపై కెసిఆర్‌కు నమ్మకం లేదు

బ్యారేజీలో డ్యామేజీల మరమ్మతులు చేయడానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తనకు మంత్రి పదవి ఇవ్వాలని అంటున్నారని.. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చెప్పినట్లుగా హరీశ్‌రావు తమ పార్టీలో చేరుతారా అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై సరైన సమయంలో సవివరంగా తాము సమాధానం చెబుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లాల వారీగా కార్యాచరణకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రతి పరిస్థితినీ ప్రభుత్వం పర్యవేక్షిస్తోందన్నారు. గ్రామసభల ద్వారా ఎల్‌నినోపై చైతన్యం కల్పిస్తామన్నారు. శాస్త్రవేత్తల సూచనలతో పంటల ఎంపిక చేసుకోవాలని, ప్రతి రైతుకు సాంకేతిక సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రిజర్వాయర్ల నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి తెలిపారు. సాగునీటి వినియోగం శాస్త్రీయంగా నిర్వహిస్తామన్నారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

# పైసల మత్తులో 'పాట'!

మొదటి పేజీ
తరువాయి

వచ్చేది. ఒక పాటతో ప్రభుత్వం కదిలేది. కానీ ఇప్పుడు వందల పాటలు వస్తున్నా... ప్రజలను ఆలోచింపజేసేవి ఎన్ని? అధికారాన్ని నిలదీసేవి ఎన్ని? సమాజానికి అద్దం పట్టేవి ఎన్ని? అనే ప్రశ్నలు సాహిత్య వర్గాల్లో వినిపిస్తున్నాయి. పాటలో ప్రశ్నలు తగ్గాయి... ప్రశంసలు పెరిగాయి. ఆవేదన తగ్గింది... ఆరాధన పెరిగింది.

**అధికారాన్ని మెచ్చుకుంటూ పాడితే..?**

కళకు విలువ ఉండాలి... కళాకారుడికి గౌరవం ఉండాలి... పారితోషికం కూడా ఉండాలి. కానీ ప్రజల కోసం పుట్టిన కళ... అధికారానికి సేవ చేసే స్థాయికి వెళ్లినప్పుడు ఆందోళన మొదలవుతుందని సాహితీవేత్తలు చెబుతున్నారు. ఒకప్పుడు అధికారాన్ని నిలదీసిన గొంతు... ఇప్పుడు అధికారాన్ని మెచ్చుకునే స్వరంగా మారితే ఆ మార్పును ఎలా చూడాలనే ప్రశ్న ముందుకొస్తోంది. పాటకు ధర ఉండొచ్చు... కానీ పాటలోని ధర్మానికి ధర ఉండకూడదు.

**తెలంగాణ పాట దారి మారిందా..?**

ఒకప్పుడు జానపద గాయకుడు గ్రామంలో వి(క)నిపించే బాధనే పాడేవాడు. ఇప్పుడు ఎవరు అధికారంలో ఉంటే వారికో పాట... ఎవరు సభ పెడితే వారికో గీతం... ఎన్నికలొస్తే ప్రచార గేయాలు... నాయకుడు మారితే పాట కూడా మారిపోతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మారుతున్నది సంగీతం కాదు... మారుతున్నది పాట ఆత్మ అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ప్రజలకు ఉపయోగపడే పాటలు ఎక్కడ..?**

నేడు రైతు ఆత్మహత్యలపై పాటలు ఎన్ని వస్తున్నాయి? నిరుద్యోగ యువత ఆవేదనపై ఎన్ని గీతాలు వినిపిస్తున్నాయి? మహిళల భద్రత, విద్య, వైద్యం, సామాజిక అసమానతలు, పర్యావరణం, గ్రామీణ సమస్యలపై ప్రజలను ఆలోచింపజేసే పాటలు ఎన్ని వస్తున్నాయి? సమాజాన్ని మేల్కొలిపే గళం కంటే... వ్యక్తిని గొప్పగా చూపించే పదాలు ఎక్కువ వినిపిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**పాట బతకాలి... ప్రజల కోసం బతకాలి..!**

పాట అనేది వినోదం మాత్రమే కాదు... అది ఒక బాధ్యత. సమాజానికి దిక్సూచి. చరిత్రకు సాక్ష్యం. ప్రజల గొంతుక. అధికారాన్ని ప్రశ్నించని కళ... సమాజాన్ని మార్చలేదని చరిత్ర చెబుతోంది. ఉద్యమాలను గెలిపించిన పాటలు... వ్యక్తులను కాదు, విలువలను కీర్తించాయి. అందుకే నేడు తెలంగాణ సమాజం కోరుకుంటున్నది ఒక్కటే... పాట మళ్లీ ప్రజల వైపు తిరగాలి.

**తెలంగాణ అడుగుతున్న ప్రశ్న ఇదే..!**

ఉద్యమానికి ఊపిరి పోసిన పాట... నేడు ప్రచారానికి పరిమితమయ్యింది?... ప్రజల కోసం పుట్టిన గళం... వ్యక్తుల కోసం మాత్రమే పలుకుతుంది?... పాట చప్పట్లు కొట్టించడానికా... లేక చైతన్యం తీసుకురావడానికా?... ఇవే ఇప్పుడు తెలంగాణ సమాజం అడుగుతున్న ప్రశ్నలు.
ఒక మంచి పాట నాయకుడిని కాదు... ఒక తరం ఆలోచనను మార్చగలదు.
వ్యక్తిని పొగిడే పాట కాలంతో కలిసి మాయమవుతుంది...
ప్రజల కోసం పుట్టిన పాట మాత్రం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# వ్యవసాయ రంగానికి పెద్దపీట

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప, కొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమిది ఎకరాల చొప, న పూర్తి స్థాయిలో అందరికీ రూ.8759 కోట్లు ఇచ్చామని వెల్లడించారు. రైతు ఆశీర్వాద సభలో మరో రూ.1900 కోట్లు రైతు భరోసాకు తొమ్మిది ఎకరాల నుంచి యాభై ఎకరాల వరకూ విడుదల చేయనున్నామని తెలిపారు. అన్నదాతలు రైతు ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మెగా రైతు మేళాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకరతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించడమే ఈ మెగా రైతు మేళా ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.మెగా రైతు మేళా ప్రాంగణంలోనే శుక్రవారం మధ్యాహ్నం రైతు ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ అభివృద్ధి చర్యలపై సీఎం రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ, కడెం వంటి ప్రాజెక్టులు ఇప్పటికీ బలంగా ఉన్నాయని, బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టుల పరిస్థితి రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాకు గత ప్రభుత్వాలు తగిన నీటి వనరులు అందించలేదని, ఆ విషయాన్ని చరిత్రతో సహా నిరూపిస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రజలను మాటలతో మోసం చేసే పార్టీ అని, 2023 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పార్టీ నేతలు జిల్లాల పర్యటనలు చేస్తూ విమర్శలుచేస్తున్నప్పటికీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతోందని, రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ కాలంలో దిగుబడి వచ్చే పంటలు, ఆరుతడి పంటలు, పప, ధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు, రాజీవ్ లింక కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఆ నీరు ఇవాళ లేదా రేపటిలోగా వైరా రిజర్వాయర్‌కు చేరుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలోని మొక్కజొన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరడంతో రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. ప్రకృతి, కేంద్ర ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో లేకపోయినా రైతుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కేంద్రం నుంచీ అవసరమైన ఎరువులు సాధించామని, బ్లాక మార్కెట్‌ను అరికట్టేందుకు టెక్నాలజీ వినియోగిస్తూ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని చెప్పారు.

# ట్రంప్ మెడకు లైంగిక వేధింపుల కేసు

**వాషింగ్టన్,జూలై9(సింగిడి):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరో న్యాయపరమైన ఎదురుదెబ్బ తగిలింది. లైంగిక వేధిపుల కేసులో ట్రంప్‌ను అమెరికా ఫెడరల్ కోర్టు దోషిగా తేల్చింది. రచయిత్రి, మాజీ కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే దాదాపు రూ.47 కోట్లు చెల్లించాలని అమెరికా ఫెడరల్ కోర్టు ఆదేశించింది. 2023లో విచారణ జరిపిన జ్యూరీ, ట్రంప్ లైంగిక దాడికి పాల్పడినట్లు, అనంతరం క్యారల్ పరువును దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసినట్లు తేల్చింది. దీంతో 5 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించాలని అప, దే తీర్పు వెలువరించింది. లైంగిక దాడికి గాను 2 మిలియన్ డాలర్లు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలకు గాను 3 మిలియన్ డాలర్లు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ మే 2023లో కోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై ట్రంప్ చేసిన అప్పీలును విచారించడానికి గత వారం అమెరికా సుప్రీంకోర్టు నిరాకరించింది. 1996లో న్యూయార్క్‌లోని ఒక డిపార్ట్‌మెంట్ స్టోర్‌లోని డ్రెస్సింగ్ రూమ్‌లో తనపై ట్రంప్ లైంగిక దాడి చేశారని క్యారల్ ఆరోపించారు. ఆ విషయాన్ని 2019లో ప్రచురితమైన ఓ పుస్తకంలో క్యారల్ రాశారు. ఆ ఆరోపణలు పూర్తిగా కల్పితమని, క్యారల్ ఒక పిచ్చిదని ట్రంప్ కొట్టిపడేశారు. కాగా, ఇది ట్రంప్‌నకు సంబంధించిన ఏకైక సివిల్ కేసు కాదు. 2024లో పరువు నష్టం కేసులో క్యారల్‌కు అదనంగా 83.3 మిలియన్ డాలర్లు చెల్లించాలని మరో జ్యూరీ తీర్పు ఇచ్చింది. ఆ కేసు కూడా ప్రస్తుతం న్యాయపరమైన పక్రియలో కొనసాగుతోంది.

# వైసిపి పాలనతో ప్రజలకు తప్పని ఇక్కట్లు

**ల్యాండ్ టైటిలింగ్ యాక్టతో భయాందోళనలు**
**అధికారంలోకి రాగానే దాన్ని రద్దు చేశాం**
**బనగానిపల్లె సభలో సిఎం చంద్రబాబు నాయుడు**

**నంద్యాల,జూలై9(సింగిడి):**

గత వైసిపి పాలకుల నిర్ణయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని సీఎం చంద్రబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట.. ప్రజల్లో భయాందోళనలు సృష్టించిందని విమర్శించారు. మాట వినని వారి భూములను 22ఏ జాబితాలో చేర్చారని వ్యాఖ్యానించారు. బనగానపల్లెలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆస్తిపై ప్రజలకే హక్కు ఉండాలని స్పష్టం చేసిన సీఎం.. భూమి ప్రజలదైతే పట్టా పుస్తకాలపై, భూమి సరిహద్దు రాళ్లపై గత ప్రభుత్వం తమ ఫొటోలు, పేర్లు ముద్రించడం సరైంది కాదన్నారు. ఫొటోల పిచ్చి పరాకాష్ఠకు చేరిందని విమర్శించారు. జగన్ ఫొటోలతో ఉన్న పాత పట్టాదారు పాస్‌పుస్తకాలను రద్దు చేసి, ఇప డు రాజముద్రతో పాస్‌పుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. రైతులకు పారదర్శకమైన సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి సమస్యనూ పరిష్కరించే బాధ్యత తమదేనని చెప్పారు. దళారీ వ్యవస్థకు తావు లేకుండా గ్రామసభల్లోనే పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పట్టాదారు పాస్‌పుస్తకాలపై ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా భూమికి సంబంధించిన పూర్తి వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నాది. తిరుపతి జిల్లా శెట్టిపల్లిలో, గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో 70 ఏళ్ల నాటి సమస్యలు పరిష్కరించాం. భూముల వివరాలన్నీ మీ సమక్షంలోనే పొందుపరుస్తున్నాం. దళారీ వ్యవస్థకు చోటు లేకుండా గ్రామసభల్లోనే పుస్తకాలిస్తున్నాం. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా చేయాలన్నదే మా లక్ష్యం. 6,887 గ్రామాల్లో సర్వే చేశాం.. 29,04,000 పాస్ పుస్తకాలిచ్చాం. క్యూఆర్ కోడ్‌లో రికార్డులన్నీ స్పష్టంగా ఉంటాయి. డోన్‌లో ఎన్నో ఏళ్లుగా వక్ఫ భూములు సాగు చేసుకుంటున్న 784 మంది రైతుల సమస్య పరిష్కరించాం అని వివరించారు. రౌడీలు, సంఘ విద్రోహ శక్తులను ఎవరూ ప్రోత్సహించవద్దు. కుల, మతాలను విభజించడానికి వీల్లేదు. రావణ్ అనే వ్యక్తి.. పురాణాలను దూషించాడు. రాముడు, సీతపై నీచంగా మాట్లాడాడు. తీవ్రవాదాన్ని, పాకిస్థాన్‌ను సమర్థించాడు. ఇలాంటి వాళ్లకు గొడ్డలిపార్టీ ఆర్థికసాయం చేసింది. రాష్ట్రంలో వింత ప్రవర్తన కలిగిన కొందరు వ్యక్తులున్నారు. ఆస్తి కోసం తల్లిని హింసిస్తున్నారు. ఓట్ల కోసం చనిపోయిన తండ్రికి పూజలు చేస్తున్నారు. తల్లిని గౌరవించలేని వ్యక్తి మనకు అవసరమా తల్లులంటే గౌరవం ఉండాలనే.. తల్లికి వందనం తీసుకొచ్చా. గొడ్డలి పార్టీ.. విసుగు, విరామం లేకుండా కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది. కులం, మతం, ప్రాంతాల వారీగా ముక్కలు చేసే కుట్రకు పాల్పడుతోంది. రాయలసీమలో ముఠాలు లేకుండా చేసింది తెదేపానే. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణగా ఉండాలి. ఆడబిడ్డలు స్వేచ్ఛగా తిరగాలి. మత విద్వేషాలు రెచ్చగొట్టడం, మనోభావాలు దెబ్బతీయడం మంచిదికాదు. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరిరోజు అని మళ్లీ హెచ్చరిస్తున్నానని చంద్రబాబు అన్నారు. గ్రామసభలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. బనగానపల్లె.. బ్రహ్మంగారు నడయాడిన పవిత్ర ప్రాంతమని పేర్కొన్న ఆయన, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి కంటే అరాచక పాలనే ఎక్కువగా కనిపించిందని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని మంత్రి విమర్శించారు. ఐదేళ్లలో రాయలసీమ కోసం వైసీపీ నేతలు ఏం చేశారో, తాము ఏం చేశామో ప్రజల సమక్షంలో చర్చకు రావాలని సవాల్ చేశారు. బనగానపల్లె బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని టీడీపీ ప్రభుత్వం ప్రారంభిస్తే, వైసీపీ ప్రభుత్వం దానిని నిలిపివేసిందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మళ్లీ తమ ప్రభుత్వం ఆ పనులను వేగవంతం చేసి బైపాస్ రోడ్డు నిర్మాణంలో 70 శాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే బనగానపల్లెలో 41 కిలోమీటర్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేశామని మంత్రి వెల్లడించారు. గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేశారని బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## తాడిచర్ల-2 బొగ్గు గని.. తెలంగాణకు భరోసా

"రాష్ట్రానికి బొగ్గు బ్లాక్ తేవడం తప్పా?బీఆర్ఎస్ హయాంలో రెండు కోల్ బ్లాక్స్‌ను ప్రైవేటు వాళ్లకు అప్పగించారు. బొగ్గు గని వేలం పాటను మోదీ తీసుకురాలేదు.. సుప్రీంకోర్టు తెచ్చింది. సింగరేణికి తాడిచర్ల-2 బ్లాక్‌ను కేంద్రం కేటాయించింది. ఇటీవల కాలంలో సింగరేణి బొగ్గులో నాణ్యతా లోపముంది. మంచి గనులు లేకపోవడం వల్ల నాణ్యమైన బొగ్గు లభించడం లేదు. సింగరేణికి చేయూత అందించాలని మోదీని అనేకసార్లు కలిసి కోరాను. సింగరేణికి 45 ఏళ్లపాటు తాడిచర్ల-2 అందుబాటులో ఉంటుంది. ఇది తెలంగాణకు భరోసా. అత్యంత నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి కానుంది. భవిష్యత్తులో విద్యుత్ సమస్యలు రాకూడదని ఈ గని కేటాయించారు. రాజకీయాలకు అతీతంగా సింగరేణి కార్మికులకు అండగా ఉండాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## బిఆర్ఎస్ ఖాతాలోని 1400 కోట్లు పంచాలి

ఆ డబ్బు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చింది కాదాఅని ప్రశ్నించారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మా పార్టీతో భయం లేదంటూనే ఈసీకి వెయ్యికి పైగా ఫిర్యాదులు ఇచ్చారు. టీఆర్ఎస్ పేరు నాకు రాకుండా కుట్రలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి నీతినియమాలు అంటూ ఏమీ లేవా తల్లి, చెల్లి అనే సభ్యత మరిచి పార్టీ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. నా కంఠంలో ప్రాణముండగా మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లను. నా పోరాటాలు ప్రజల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్, భాజపా చేతులు కలిపాయని ఆరోపించారు. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు క్విడ్ ప్రోకో కింద కేటీఆర్ అక్రమ పర్మిషన్లు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో హరీశ్‌రావు అనకొండ. బీఆర్ఎస్ పార్టీ ఇంకా ఆయన్నే ముందు పెడుతోంది. ఆ పార్టీ ఈ జన్మలో బాగుపడదు.. అధికారంలోకి రాదు. పెద్దాయనకు మరకలు అంటించిన ఆయనకు 3 నెలలు మంత్రి పదవి కావాలంట. కేటీఆర్ ఇటీవల రూ.188 కోట్లతో ఓ ఇంగ్లిష్ పత్రిక కొన్నారు. ఫీనిక్స సంస్థకు రూ.80వేల కోట్ల విలువైన భూముల కట్టబెట్టారు. ఆ సంస్థ రూ.33 లక్షల టన్నుల కలప కొట్టేస్తోందని కవిత ఆరోపించారు.

## బిఆర్ఎస్ రాజ్యసభ నేతగా వద్దిరాజు

**హైదరాబాద్,జూలై9(సింగిడి):**

రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఫ్లోర్ లీడర్ గా నియమితులయ్యారు. రాజ్యసభ సభ్యుడుగా, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కేఆర్ సురేష్ రెడ్డి పదవీకాలం ముగియడంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్రను ఫ్లోర్ లీడర్‌గా నియామకం పట్ల తెలంగాణ మున్నూరు కాపు సంఘం నాయకులు పార్టీ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వద్దిరాజు నియామకం బీసీల, తెలంగాణ హక్కుల సాధనలో కీలకంగా మారుతారని సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ అన్నారు. వద్దిరాజు రవిచంద్ర సేవలను గుర్తించి కీలకమైన బాధ్యలు అప్పగించిన కేసీఆర్‌కు మున్నూరు కాపు సమాజం కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన రాజ్యాంగపరమైన హక్కుల సాధనలో వద్దిరాజు కృషి మరింత పెరగడానికి అవకాశం దక్కిందని పేర్కొన్నారు.

## దక్షిణాదికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా బీబీనగర్ ఎయిమ్స్

ఎయిమ్స్ పనులను వేగవంతం చేసి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు గాను ఆయన వైద్యులు, నిర్మాణ పనులు చేపట్టిన ఎన్సీసీ ప్రతినిధులతో మాట్లాడారు. పనులు వేగం పెంచేందుకు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం హాస్పిటల్, మెడికల్ కాలేజీ, ఇతర భవనాలను బ్యాటరీ కారులో తిరిగి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు 87 శాతం పనులు పూర్తయ్యాయని... ఈ ఏడాది చివరి నాటికి ఎయిమ్స్ పనులన్నీ పూర్తి అవుతాయని తెలిపారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శుక్రవారం
10-7-2026

# మంత్రి సీతక్కను కలిసిన నాయకులు



**వికారాబాద్, జూలై 9 (సింగిడి):** పుట్టినరోజు సందర్భంగా జిల్లా పరిధిలోని ఆయా మండలాలకు చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం నగరానికి వెళ్ళి మంత్రి సీతక్క కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శాఖకు సం బంధించిన పలు అంశాలను వారు పంచుకున్నారు. ఆనతి కాలంలో ఉన్నత శిఖరాలు అధిరోయించిన మంత్రి సీతక్క మహిళలకు ఆదర్శనీయులని నాయకులు కొనియాడారు. మొక్కవోని ధైర్యం తో మన్నెం సమస్యలపై పోరాడి గెలిచిన ఆమె నైజం పోరాటానికి నిదర్శనమని అన్నారు. పలకరింపులో స్వచ్ఛత మాటల్లో మంచితనం, సేవలో పెద్దరికం కలబోసిన దీరవనీత మంత్రి సీతక్కని కొనియాడారు.

# నడిరోడ్డు మీద గొయ్యి..

## అదమరిస్తే ప్రమాదమే



**చేర్యాల జూన్ 9 (సింగిడి):** చేర్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ కాలనీ నందు నడిరోడ్డుపై మురికి పైపు పగిలి గొయ్యి ఏర్పడింది కొన్ని రోజులు గడుస్తున్నా ఇప్పటికీ దానిని సరిచేసే నాథుడు లేడు నిత్యం చేర్యాల నుండి ఆకునూరికి ఇతర మార్గాలకు వాహనాల ద్వారా వెళుతుంటారు అక్కడ గోతి ఉంది అని ప్రమాద హెచ్చరిక బోర్డు కూడా అధికారులు ఏర్పాటు చేయలేదు అనేక ప్రమాదాలుజరుగుతున్నాయి మురికి నీరు కూడా పోవడం లేదు కొత్త పైపు వేసినచేస్తే ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అధికారులు దృష్టి పెట్టిఎప్పటికైనా మార్గం సరిచేయాలని అధికారులు కోరుతున్నారు.



# ప్రజాస్వామ్యానికి జర్నలిజం

# నాలుగో స్తంభం

## జర్నలిస్టుల హెల్త్‌కార్డుల సమస్యను త్వరలో పరిష్కరిస్తాం

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో, జూలై 9 (సింగిడి):** ప్రజాస్వామ్య వ్యవస్థకు జర్నలిజం నాలుగో స్తంభమని, వార్తల ప్రసారంలో వేగం ఎంత అవసరమో విశ్వసనీయత అంతకంటే ముఖ్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సత్యం, నైతికత, సామాజిక బాధ్యతలను జర్నలిజం ఎల్లప్పుడూ పరిరక్షించాలని ఆయన సూచించారు. గురువారం సంగారెడ్డిలోని టీఎన్‌జీవో భవన్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సంగారెడ్డి జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, సంగారెడ్డి వేదికగా జర్నలిస్టుల మహాసభ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టులు ప్రజల గొంతుకగా, సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా బాధ్యతాయుత పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. వేగవంతమైన సమాచార ప్రసారంతో పాటు వార్తలలో వాస్తవికత, విశ్వసనీయత, నైతిక విలువలు పాటించడం జర్నలిజం యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల సమస్యను ప్రభుత్వం సమీక్షిస్తోందని, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకొని సమస్యను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. మీడియా ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంతో పాటు సమాజంలో చైతన్యం కల్పించే కీలక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, జిల్లా అధ్యక్షులు బండారి యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, మాజీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్షులు, నాయకులు ఫైజల్, పానుగంటి కృష్ణ, అనిల్ కుమార్, ఆసిఫ్ , సిద్దన్న పాటిల్, మునిపల్లి యాదగిరి, మున్సిపల్ చైర్మన్ లు వనిత, అంజమ్మ, జిల్లా సీనియర్ జర్నలిస్టులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# దుబ్బాక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక, జూలై 9(సింగిడి):** దుబ్బాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాక బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి రోడ్లు, మున్సిపల్ అభివృద్ధి, విద్యా రంగం, మౌలిక వసతుల కల్పనపై నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిని పలుమార్లు కలిసి పలు ప్రతిపాదనలు సమర్పించామని చెప్పారు. దుబ్బాకకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి దుబ్బాక ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ విద్యాసంస్థ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇరిగేషన్ కాలువలు, తాగునీటి వనరులు, ఇతర అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు తెలిపారు. రైతులకు యూరియా, డీఏపీ వంటి ఎరువులు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. దుబ్బాక పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్నామని, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని సూచించారు. అలాగే కేసీఆర్ స్కూల్ భవనంలో డిగ్రీ కళాశాల తరలింపునకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గానికి అభినందనలు దుబ్బాక చేనేత సహకార సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అంకం మధు, కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కలిసి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత రంగ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# పల్లెల సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి

## అడిషనల్ కలెక్టర్ పాండు

**సంగారెడ్డి బ్యూరో, జూలై 9 (సింగిడి):** గ్రామాల సర్వతోముఖ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు. గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, ఎంపీ ఓలు, ఎంపీడీవోలు, ఏపీఎం లు, ఏపీవోలు, డీపీవోలకు గురువారం మల్లాపూర్‌లోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్, ఆయా శాఖల అధికారులు గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై, పంచాయతీరాజ్ చట్టం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు తీసుకోవాల్సిన చర్యల తదితర అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఆయా అధికారులు పరస్పర సమన్వయంతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి నిర్దేశిత లక్ష్యాలతో ముందుకు సాగాలని అన్నారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి అవసరాలను ప్రభుత్వం సమగ్రంగా అంచనా వేసేందుకు గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ప్రణాళికల ఆధారంగా అవసరమైన నిధులు, వనరుల కేటాయింపు సులభతరం అవుతుందని చెప్పారు. 2026--2029 కాలానికి సంబంధించిన మూడు సంవత్సరాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికను ప్రాధాన్యతా క్రమంలో రూపొందించాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని గ్రామాల ఆదాయ వనరులను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిధులు, విధులను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల సర్వతోముఖ అభివృద్ధిని సాధించాలని ఆయన కోరారు . ఈ అవగాహన సదస్సులో జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత ఆఫ్టర్ స్కూల్ ప్రోగ్రాం ప్రారంభం

**కుత్బుల్లాపూర్, జూలై 9 (సింగిడి):** శ్రీ కళ్యాణ్ ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక, సుందరయ్య భవన్ కమిటీ సంయుక్త నిర్వహణలో ప్రభుత్వ పాఠశాల బాలికల కోసం ఆఫ్టర్ స్కూల్ ప్రోగ్రాం (ఉచిత ట్యూషన్) ప్రగతి నగర్‌లోని సుందరయ్య భవన్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఈ కార్యక్రమం ఎంతో విజయవంతంగా కొనసాగుతోందని, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో ప్రారంభించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలో మరింత రాణించాలని వారు కోరారు. సుందరయ్య భవన్ కమిటీ అధ్యక్షులు మల్లయ్య చారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులు తమ విద్యా నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యతో పాటు విద్యార్థినుల వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యం ఇస్తూ, వివిధ రంగాలకు చెందిన మేధావులను ఆహ్వానించి వారికి ప్రేరణాత్మక ప్రసంగాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. శ్రీ కళ్యాణ్ ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థినుల విద్యా పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడంతో పాటు అవసరమైన స్టేషనరీ సామగ్రిని కూడా ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి శంకర్ రావు అధ్యక్షత వహించగా మల్లేష్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రతి విద్యార్థిని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు రాజేశ్వరరావు కృష్ణ శ్రీ, సాధనాల వెంకటస్వామి నాయుడు, నవీన్, ఆఫ్టర్ స్కూల్ ప్రోగ్రాం ఉపాధ్యాయిని ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.



# సర్వసత్తాక గణతంత్ర ప్రజాస్వామ్యానికి... ఓటే వజ్రాయుధం

**జవహర్ నగర్, జూలై 9(సింగిడి):** సర్వసత్తాక గణతంత్ర ప్రజాస్వామ్యానికి ఓటే వజ్రాయుధమని ఓటు ద్వారానే ప్రజాస్వామ్య పరిధ విల్లుతుందని జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ పల్లకి రవి పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని నావారం ఫైర్ విక్టిమ్ కాలనీలోని అంగన్వాడి స్కూల్లో మాజీ కార్పొరేటర్ పల్లపు రవి ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ సందర్భంగా పల్లపు రవి మాట్లాడుతూ జవహర్ నగర్ లో అర్హులందరూ ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి భవన్ నావారం బిఎల్వోలు అనసూయ, అనురాధ, కళావతి అనసూయమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి నామకరణం చేయాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినయ్ కిషోర్ యాదవ్ వినతి

**ఎల్బీనగర్, జూన్ 9 (సింగిడి):** చంచల్‌గూడా ముద్రణాలయం నుంచి ఐఎస్ సదన్ మీదుగా సంతోష్‌నగర్ వరకు నిర్మితమవుతున్న సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి ప్రముఖ సంఘసేవకురాలు దివంగత సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలని తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సైదాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వినయ్ కిషోర్ యాదవ్ మాట్లాడుతూ, సంగం లక్ష్మీబాయి నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం దశాబ్దాల క్రితమే అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పేరుతో ఇందిరా సేవా సదన్ విద్యాసంస్థలను స్థాపించారని గుర్తుచేశారు. ఆ విద్యాసంస్థల్లో చదువుకున్న వేలాది మంది నేడు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. సంఘసంస్కర్తగా, రాజకీయ నాయకురాలిగా, విద్యావేత్తగా విశేష గుర్తింపు పొందిన సంగం లక్ష్మీబాయి సైదాబాద్ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆమె సేవలకు గుర్తింపుగా సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి ఆమె పేరు నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్‌కు మద్దతుగా ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, సంబంధిత ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు స్వాభిమాన్ పరిషత్ ప్రతినిధులు రాజు యాదవ్, సంతోష్‌లక్ష్మీ నారాయణ, దయానంద, వేణు, రాకేష్, శ్రీకాంత్, ప్రభాకర్, శ్రీనివాస్, శేఖర్, సురేష్, ప్రమోద్ తెలిపారు.



## జాతీయ పునర్నిర్మాణమే

# ఏబీవీపీ లక్ష్యం

## సావుల ఆదిత్య




**దుబ్బాక, జూలై 9 (సింగిడి):** జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకుని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) దుబ్బాక నగర శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు సావుల ఆదిత్య మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో ఏబీవీపీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జులై 9 విద్యార్థులతో ప్రారంభమైన సంస్థ నేడు 78 లక్షల మంది సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత, దేశభక్తి, విద్యార్థుల్లో జాతీయవాద భావాలను పెంపొందించడంలో ఏబీవీపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కాశ్మీర్‌కు సంబంధించిన ఉద్యమాలు, ఈశాన్య రాష్ట్రాల్లో జాతీయ భద్రత అంశాలపై ఏబీవీపీ చేసిన పోరాటాలను ఆయన ప్రస్తావించారు. దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దే ప్రయాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి శేర్ల జశ్వంత్, నగర ఉపాధ్యక్షులు కుమార్, పవన్, నగర కార్యవర్గ సభ్యులు అఖిల్, భరత్, విద్యార్థులు, పూర్వ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ డైరీ పార్లర్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**మల్కాజిగిరి, జూలై 9 (సింగిడి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డా వి ఎస్ రావు నగర్ డివిజన్ ఐజిగడ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన కృష్ణ డైరీ పార్లర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. పార్లర్ నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపార రంగంలో అడుగుపెడుతున్న యువతకు ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. అత్యున్నత నాణ్యతతో ప్రజలకు పాలు, పాల ఉత్పత్తులను అందిస్తూ వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. స్థానికంగా కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం వల్ల ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మీ నారాయణ పటేల్, కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చార్టర్డ్ అకౌంటెంట్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మల్కాజిగిరి, జూలై 9 (సింగిడి):** కుషాయిగూడలోని ఎస్ అనిల్ కుమార్ & కో చార్టర్డ్ అకౌంటెంట్స్ ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలు, వృత్తి నిపుణులు తమ సేవలను విస్తరించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యాలయం విజయవంతంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, అశోక్, హమాలీ శ్రీనివాస్, ఎస్ అనిల్ కుమార్, ఎస్ సైదారావు, జిట్టు అంకరాజు, ప్రశాంత్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

Editorial

## గందరగోళంలో వ్యవసాయం

ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఆందోళన మరింత ఎక్కువయ్యింది. తాగు,సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడబోతున్నాయి. ఈయేడు సాగు సాగడమెలా అన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. జులై మధ్యలోకి వచ్చినగా గట్టి వర్షాలు లేవు. దీంతో వరిసాగు సాగదని రైతులే చెబుతున్నారు. నారు ఎండిపోతోంది. మహారాష్ట్రలో కురిసిన వర్షాలకు గోదావరిలో కొత్తో గొప్పో నీళ్లు వస్తున్నాయి తప్ప, కృష్ణా పివాహక పూర్తిగా ఎండిపోయినట్లే. ఇప్పటికే వ్యవసాయ రంగం ఎన్నో సవాళ్లతో సతమతమవుతోంది. దేశానికి అన్నం పెట్టే రైతు అనేక సమస్యలమధ్య జీవన పోరాటం సాగిస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలు, పెరు గుతున్న పెట్టుబడులు, నకిలీ విత్తనాల మోసం, ఎరువుల కొరత, పంటలకు మద్దతు దక్కకపోవడం వంటి సమస్యలు రైతుల ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తున్నాయి. రైతుకు ప్రకృతి శాపంగా మారుతోంది. ఒకవైపు కరవు, మరోవైపు ఆకాల వర్షాలు, వరదలు, వడగండ్ల వానల కారణంగా పంటలు నాశనమవుతున్నా యని అనుకుంటే ఇప్పుడు ఎల్‌నినో వాతావరణ మార్పుల ప్రభావంతో పంటల సాగు అనిశ్చితంగా మారింది. రైతు ఎంత కష్టపడి పంట పండించినా ప్రకృతి వైపరీత్యాలు అతని ఆశలను ఆవిరి చేస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభ మైన వ్యవసాయరంగం ప్రస్తుతం అనేక సవాళ్లతో కొట్టు మిట్టాడుతోంది. ప్రకృతి వైపరీత్యాల నుండి మొదలై మార్కెట్ మాయాజాలం వరకు ప్రతి ఒక్కటి రైతును అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. రైతు పెట్టుబడి పెట్టే కాలం నుండి పంట చేతికి వచ్చే వరకు అంతా ప్రకృతి చేతుల్లోనే ఉంటుంది. వాతావరణ మార్పుల వల్ల ఒక ఏడాది తీవ్రమైన కరువు ఏర్పడితే, మరో ఏడాది అకాల వర్షాలు, తుఫానులు, వరదలు పంటలను ముంచెత్తుతున్నాయి. చేతికి వచ్చిన పంట కళ్లముందే నీటిపాలు కావడం తో రైతులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఎల్‌కనినో తట్టుకునేలా రైతులకు అత్యవసర సాయానికి ప్రభుత్వాలు రంగంలోకి దిగాలి.

ఇకపోతే వ్యవసాయంలో పెట్టు బడులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు భారీగా పెరిగాయి. పంటదిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడం, మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. దీంతో అప్పులు చేయడం తప్ప రైతుకు మరో మార్గం కనిపించడం లేదు. పంటించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. ధాన్యం కొంటారన్న గ్యారెంటీ లేదు. దీనికితోడు నకిలీ విత్తనాల సమస్య రైతులను తీవ్రంగా వేధిస్తోంది. అధిక దిగుబడి వస్తుందని నమ్మించి విక్రయించే నకిలీ విత్త నాల వల్ల మొలక శాతం తగ్గిపోవడం, పంటలు దెబ్బతిన డంతో రైతు కుదేలవుతున్నాడు. మరోవైపు ఎరువుల కొరత రైతులకు తలనొప్పిగా మారింది. సీజన్ సమయంలో ఎరు వుల కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరి స్థితి ఏర్పడుతోంది. అవసరమైన సమయంలో ఎరువులు అందకపోవడంతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోంది. నేడు వ్యవసాయం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారింది. కూలీల ఖర్చులు, ట్రాక్టర్ల అద్దెలు, డీజిల్ ధరలు, విత్తనాలు, ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెట్టుబడి రెట్టింపవుతున్నా దానికి తగ్గట్టుగా పంటకు మద్దతుధర లభించడం లేదు. మార్కెట్ల లో దళారుల వ్యవస్థ, సిండికేట్లుగా మారిన వ్యాపారులు రైతు శ్రమను దోచుకుంటున్నారు. ఎంతో కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి రైతుది. పెట్టుబడులు పెరిగి, పంట చేతికిరాక, వచ్చిన పంటకు సరైన ధర దక్కకపోయేసరికి రైతు పూర్తిగా అప్పుల్లో మునిగిపోతాడు. బ్యాంకుల నుండి రుణాలు దొరకని చిన్న, సన్న కారు రైతులు గ్రామీణ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తారు. వారు విధించే చక్రవడ్డీలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు తీరే మార్గం కనిపించక సమాజంలో గౌరవం కోల్పోతామనే భయంతో ఎంతో మంది రైతులు పురుగుల మందుతాగి తనువు చాలిస్తున్నారు. ఇంకొందరు ఉరివేసుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. రుణాల విధానం సక్రమంగా లేకపోవడంతో బ్యాంకులతో పాటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులు తీసుకుంటున్నారు.

వంట నష్టాలు, ఆదాయం లేక పోవడం వల్ల అప్పులు తీర్చలేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మనోవేదనతో కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూ వారి కుటుంబాలను రోడ్డు పాల్జేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంనుంచి గట్టెక్కించా లంటే ప్రభుత్వాలు రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి. న కిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకో వాలి. ఎరువుల సరఫరాను సకాలంలో అందుబాటులో ఉంచాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన వ్యవసాయరంగం బలోపేతం కావాలంటే రైతు బాగుండాలి. రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి మూలాధారం అనే విషయాన్ని పాలకులు గుర్తించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎల్‌నినో నుంచి గట్టెక్కేందుకు తగన వ్యవసాయ ప్రణాళికలు అమలు చేయాలి.



## నటనకు ప్రత్యేక కోటను కట్టిన కోట

తెలుగు సినిమా చరిత్రలో కొంతమంది నటులు తమ అభినయ పటిమతో, ప్రత్యేక శైలితో, పాత్రలకు ఊపిరి పోసే నైపుణ్యంతో శాశ్వత గుర్తింపు పొందారు. అలాంటి నటుల్లో కోట శ్రీనివాసరావు అగ్రగణ్యులు. మూడు దశాబ్దాలుగా తెలుగు చిత్రసీమలో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్, హాస్య నటుడు, నాయక పాత్రలలోనూ తనదైన ముద్ర వేసిన అద్భుత నటనా శిరోమణి ఆయన.

750కి పైగా చిత్రాల్లో విభిన్నమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన కోట, తాపత్రయంగా కాక తపస్సుగా నటనను అర్థం చేసుకుని, ఆరాధించి, ప్రతి పాత్ర లోనూ కొత్త ప్రయోగాలు చేసి, నటనకు ఒక కోటను కట్టిన వారు.

కోట శ్రీనివాసరావు 1942 జూలై 10న కృష్ణా జిల్లాలోని కంకిపాడు గ్రామంలో జన్మించారు. చిన్నతనం లోనే నాటకాల పట్ల ఆసక్తితో రంగస్థలంపై నటనను అభ్యసించారు.

ఉద్యోగంగా స్టేట్ బ్యాంకులో పని చేసిన ఆయన, నటన పట్ల ఉన్న వ్యామోహం వదలకుండా, రాత్రిపూట నాటకాలకు, స్వతంత్ర ప్రదర్శనలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ రంగస్థల అనుభవమే ఆయనను వెండితెరపై అజరామర నటుడిగా మలిచింది.

తెలుగు సినిమా రంగంలోకి ఆయన ప్రవేశం 1978లో 'ప్రాణం ఖరీదు' చిత్రంతో జరిగింది. మొదట చిన్న చిన్న పాత్రలతో ప్రారంభమైన ఆయన ప్రస్థానం, 1985లో 'ప్రతిఘటన' చిత్రంలోని నీకృష్టమైన విలన్ పాత్రతో మలుపు తిరిగింది. అప్పటి నుంచి ఆయన నటించిన ప్రతి చిత్రంలో ప్రత్యేకత, ప్రజ్ఞ స్పష్టంగా కనిపించాయి.

కోట నటనలో నాటకీయతకు, సహజత్వానికి మధ్య సుమధుర సమతుల్యత ఉంటుంది. ఆయన సంభాషణ పఠనం... స్పష్టతతో, భావ వ్యక్తీకరణలో, పటుత్వంతో శ్రోతలను తడబడేలా చేస్తుంది. హాస్యానికి కొత్త ఉప మానం ఇచ్చిన ఆయన, బాబు మోహన్‌తో చేసిన ద్వి పాత్రలలో పలు సినిమాలు నవ రసాలకు ఊత మిచ్చాయి. కామెడీ, క్రూరత, కుయుక్తి, సమవేదన -- అన్ని భావాలను ఆయన అత్యద్భుతంగా పోషించ గలిగిన మేటి నటులు.

'ఆహా నా పెళ్లంట!', 'ఖైదీ నంబర్ 786', 'శివ', 'యమలీల', 'మనీ', 'గాయం', 'బొమ్మరిల్లు', 'అత్తడు', 'లీడర్', 'అత్తారింటికి దారేది', 'రక్త చరిత్ర' వంటి ఎన్నో చిత్రాలలో ఆయన నటన ప్రేక్షకుల మదిలో నిలిచి పోయింది. ఒక్కో పాత్ర ఒకో కోణాన్ని, ఒక్కడే చేయగల నైపుణ్యాన్ని సూచించాయి.

కోట రాజకీయ ప్రస్థానమూ ప్రశంసనీయమే. 1999లో భారతీయ జనతా పార్టీ తరపున విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ విప్‌గాను పనిచేశారు. సినిమా ద్వారా వచ్చిన లోక జ్ఞానం ఆయనను ప్రజా జీవితం లోనూ సేవాకర్తగా నిలిపింది. అయితే తరువాత రాజకీయాల నుండి నిష్క్రమించారు.

సినీ రంగంలో చేసిన సేవలకు గాను ఆయనకు ఎన్నో గౌరవాలు, పురస్కారాలు లభించాయి. 2015లో భారత ప్రభుత్వం ఆయనకు 'పద్మశ్రీ' పురస్కారాన్ని ప్రకటించింది. తొమ్మిది నంది అవార్డులతో పాటు,ా××హీా అవార్డు, ఇతర రాష్ట్రస్థాయి గౌరవాలు కూడా పొందారు. తెలంగాణ ప్రభుత్వం ఆయనకు 'రఘుపతి వెంకయ్య అవార్డు' ప్రకటించి సత్కరించింది.

అయితే 2025 జూలై 13న కోట శ్రీనివాసరావు అనారోగ్య కారణాలతో తుదిశ్వాస విడిచారు. 83 ఏళ్ల వయసులో తెలుగు సినీ ప్రేక్షకులు ఓ విలక్షణ నటుడిని కోల్పోయారు. ఆయన మరణం తెలుగు చిత్రసీమకు తీరని లోటు.

కోట చేసిన ప్రతి పాత్ర, ప్రతి సంభాషణ, ప్రతి హావ భావం -- ఇవన్నీ నటనకే నిధులు. ఆయన పాత్రల జ్ఞాపకాలు తెలుగువాళ్ల భావజాలంలో చిరకాలం నిలిచి ఉంటాయి. అభినయ పాఠశాలలకే ఆదర్శంగా నిలిచే నటనామూర్తి కోట శ్రీనివాసరావు జీవితం, వారసత్వం భారతీయ నటనకే ఒక విలువైన అధ్యాయం.


**-రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

## మండుతున్న హోర్ముజ్ జలసంధి

ప్రపంచ ఆర్థిక వ్యవస్థను వణికిస్తున్న చమురు మంటలు

వ్యూహాత్మక చదరంగంలో ట్రంప్ అంచనాలు తప్పాయా?

ఇరాన్ సైనిక వ్యూహాన్ని అమెరికా తక్కువ అంచనా వేసిందా?



ఇరాన్‌పై అమెరికా తీసుకున్న తాజా సైనిక–రాజకీయ చర్యలు, వాటి తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు ప్రపంచ రాజకీయాల్లో ఒక కీలక మలుపును సూచిస్తున్నాయి. ప్రారంభ దశలో ఈ ఘర్షణను "త్వరగా ముగిసే పరిమిత యుద్ధం"గా భావించిన అమెరికా వ్యూహకర్తలు, ఇప్పుడు దీర్ఘకాలిక సంఘర్షణ, గ్లోబల్ ఆర్థిక ప్రభావాలు, మిత్ర దేశాలపై ఒత్తిడి వంటి అనేక సంక్లిష్టతలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో "అమెరికా ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిందా?" అనే ప్రశ్నకు సమాధానం కోసం పూర్వాపరాలు, వ్యూహపరమైన అంచనాలు, ప్రస్తుత పరిస్థితులు అన్నీ విశ్లేషణకు వస్తాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన విధానం "శక్తి ప్రదర్శన ద్వారా వేగవంతమైన ఫలితం" అనే సిద్ధాంతంపై ఆధారపడి ఉంది. 2025లో ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు, 2026లో వ్యూహాత్మక మౌలిక వసతులపై లక్ష్యబద్ధ దాడులు, మరియు "మ్యాక్సిమమ్ ప్రెషర్" విధానం--- కలిసి ఇరాన్‌ను బలహీన పరచి త్వరగా వెనక్కి తగ్గిస్తుందని అమెరికా భావించింది. ట్రంప్ పలు సందర్భాల్లో ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని "తగ్గించాం, దాదాపు నిర్వీర్యం చేశాం" అని ప్రకటించడం కూడా ఈ అంచనాలకే సంకేతం.

కానీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. ఇరాన్ ప్రత్యక్ష యుద్ధానికి మాత్రమే కాకుండా అసమాన యుద్ధ వ్యూహాలకు ప్రసిద్ధి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం, గల్ఫ్ దేశాలపై పరోక్ష దాడులు, మిత్ర దేశాల ఆర్థిక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకోవడం వంటి చర్యల ద్వారా అది ప్రతిస్పందించింది. ప్రపంచ చమురు సరఫరాలో సుమారు 20% ఈ మార్గం ద్వారా జరుగుతుండటంతో, ఈ మార్గం మూసివేత ప్రపంచ మార్కెట్లను కుదిపేసింది

**అమెరికా మొదట భావించిన కీలక అంచనా..**
ఇరాన్ నాయకత్వంపై దాడి చేస్తే దేశం వెనక్కి తగ్గుతుందన్నది. కానీ ఇరాన్ రాజకీయ వ్యవస్థ వ్యక్తి ఆధారితమైనది కాదు; అది సిద్ధాంత ఆధారిత వ్యవస్థ. ఖమేని వంటి నాయకుడిని లేదా సైనిక నాయకులను లక్ష్యంగా చేసుకున్నా, వ్యవస్థ కొనసాగుతుంది. అంతేకాక, ఇరాన్‌లో "బాహ్య శత్రువు" భావన ప్రజలను ఒకే జెండా కింద చేర్చే సామర్థ్యం కలిగి ఉంది. అందువల్ల నాయకత్వంపై దాడులు దేశాన్ని బలహీన పరచడంలో కంటే ప్రతిఘటనను పెంచే అవకాశమే ఎక్కువ.

అమెరికా మరో పెద్ద పొరపాటు.
ఈ ఘర్షణ కాల వ్యవధిపై చేసిన అంచనా. ప్రారంభంలో ఇది కొన్ని రోజులు లేదా వారాల్లో ముగిసే ఘర్షణగా భావించ బడింది. కానీ ఇది నాలుగు వారాలకు పైగా కొనసాగుతూ, మరింత తీవ్రతరమవుతోంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, "త్వరగా ముగుస్తుంది" అన్న భావన ఇప్పుడు పూర్తిగా చెదిరి పోయింది. దీర్ఘకాలిక యుద్ధం వైపు పరిస్థితి మళ్లింది.

చమురు ధరల విషయంలో కూడా అమెరికా అంచనాలు తప్పి పోయాయి. యుద్ధం ప్రారంభానికి ముందు బ్యారెల్‌కు సుమారు వి70 ఉన్న చమురు ధరలు, ఇప్పుడు వి100--వి113 స్థాయికి చేరుకున్నాయి. ఇది కేవలం ఇంధన రంగానికే పరిమితం కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం, ఉత్పత్తి ఖర్చులు, రవాణా ఖర్చులు పెరగడానికి దారితీసింది. ఈ సంక్షోభం 1970ల ఎనర్జీ షాక్‌లను తలపించే స్థాయికి చేరే ప్రమాదం ఉంది.

అమెరికా వ్యూహకర్తలు దీర్ఘకాలంలో చమురు ధరలు తగ్గుతాయని కూడా భావించారు. ఇరాన్ ప్రభావాన్ని తగ్గిస్తే "టెరర్ ప్రీమియం" తగ్గి ధరలు పడిపోతాయని వాదనలు వినిపించాయి. కానీ తక్షణ ప్రభావం పూర్తిగా వ్యతిరేకంగా వచ్చింది--- మార్కెట్లలో అనిశ్చితి పెరిగి ధరలు మరింత పెరిగాయి.

మిత్ర దేశాల అంశంలో కూడా అమెరికా వ్యూహం చిక్కుల్లో పడింది. యూరప్ వంటి దేశాలు ఇంధన దిగుమతులపై ఎక్కువగా ఆధార పడటంతో, ఈ సంక్షోభం వారికి తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని తెచ్చింది. గ్యాస్ ధరలు రెట్టింపు కావడం, పరిశ్రమలపై ప్రభావం, వ్యవసాయ రంగంలో ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదల---కలిసి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి.

ఇక ఆర్థికంగా కూడా అమెరికా తానే ఒత్తిడిని ఎదుర్కొంటోంది. పెట్రోల్ ధరలు పెరగడం, స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి, వడ్డీ రేట్లపై ఒత్తిడి--- కలిసి దేశీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. అంతేకాక, దీర్ఘకాల యుద్ధం జరిగితే అమెరికా సైనిక ఖర్చులు కూడా పెరిగే అవకాశం ఉంది.

ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిన అంశం ఇక్కడ స్పష్టమవుతుంది. ఇరాన్ కేవలం ఒక దేశం మాత్రమే కాదు; అది ఒక ప్రాంతీయ ప్రభావ వ్యవస్థ. హిజ్బుల్లా, హూతీలు, షియా మిలీషియాలు వంటి మిత్ర బలగాల ద్వారా పరోక్ష యుద్ధాన్ని కొనసాగించే సామర్థ్యం ఉంది. ఈ "మల్టీ–లేయర్డ్ వార్ స్ట్రాటజీ"ను అమెరికా పూర్తిగా అంచనా వేయలేక పోయింది.

ట్రంప్ ప్రభుత్వం మూడు ప్రధాన అంచనాల్లో పొరపాటు చేసింది. మొదటిది---త్వరగా ముగిసే యుద్ధం అనే అంచనా. రెండవది---నాయకత్వంపై దాడి చేస్తే ఇరాన్ వెనక్కి తగ్గుతుందనే భావన. మూడవది---చమురు ధరలు మరియు గ్లోబల్ మార్కెట్లపై ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయడం.

ప్రస్తుత పరిస్థితి చూస్తే, ఇది పరిమిత యుద్ధం నుండి విస్తృత ప్రాంతీయ ఘర్షణగా మారే ప్రమాదం కనిపిస్తోంది. హోర్ముజ్ జలసంధి సమస్య పరిష్కారం కాకపోతే, చమురు సరఫరా మరింత క్షీణించి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశముంది.
అందువల్ల "అమెరికా ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిందా?" అనే ప్రశ్నకు సమాధానం---అవును, వ్యూహాత్మకంగా కొన్ని కీలక అంశాల్లో తక్కువ అంచనా వేసింది అని చెప్పాలి. అయితే ఈ ఘర్షణ ఇంకా ముగియలేదు; తదుపరి పరిణామాలు అమెరికా వ్యూహం ఎంతవరకు మారుతుందో, ప్రపంచ శక్తి సమీకరణాలు ఎలా మారుతాయో నిర్ణయిస్తాయి.

**-రామ కిష్టయ్య సంగన భట్ల , సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**



## కన్నీటితో ఉక్కిరిబిక్కిరవుతున్న... హైదరాబాద్

### కిరీటంలోని"వజ్రం" హుస్సేన్ సాగర్

హైదరాబాద్ అనగానే చార్మినార్ తర్వాత గుర్తొచ్చేది హుస్సేన్ సాగర్. 450 ఏళ్ల చరిత్ర, 5. 7 చ. కి. మీ విస్తీర్ణం. ప్రపంచంలోనే అతి పెద్ద మానవ నిర్మిత సరస్సుల్లో ఒకటి. కానీ ఈరోజు "హైదరాబాద్ కిరీటంలోని వజ్రం" కాలుష్యపు బురదలో కూరుకుపోతోంది.

**చరిత్ర:** ప్రేమతో కట్టిన చెరువు. 1562 లో ఇబ్రహీం కుతుబ్ షా పాలనలో ఇమాదుల్ ముల్క్ హుస్సేన్ షా నిర్మించాడు. పట్టణానికి తాగునీరు ఇవ్వడం కోసం, వరదలను అరికట్టడం కోసం. గోల్కొండ నుండి హైదరాబాద్ కు నీటిని తెచ్చిన జీవనాడి ఇది.

"సాగర్" పేరు వెనుక ఒక ప్రేమ కథ ఉంది. హుస్సేన్ షా తన గురువు పేరు మీద దీనికి పేరు పెట్టాడు.

**నేటి హుస్సేన్ సాగర్:**
సౌందర్యం.. సమస్యలు సౌందర్యం ఏంటి?
మధ్యలో 18 మీటర్ల బుద్ధ విగ్రహం – ప్రపంచ శాంతికి చిహ్నం...
ట్యాంక్ బండ్ – సాయంత్రం లక్షల మంది వచ్చే సందడి
లంబీ, ఫ్లీట్ బోట్లు, జల క్రీడలు – టూరిజం హబ్

**సమస్యలు ఏంటి?**
**కాలుష్యం:** రోజుకు 2. 5 కోట్ల లీటర్ల మురుగునీరు, పరిశ్రమల వ్యర్థాలు నేరుగా సాగర్ లోకి. ఫాస్ఫేట్, నైట్రేట్ లతో నీరు పచ్చగా మారింది.
ఆక్రమణలు: 1960 లో 6 చ. కి. మీ ఉన్న సాగర్, ఇప్పుడు 5. 7 చ. కి. మీ కు తగ్గింది. చుట్టూ కట్టడాలు వచ్చేశాయి.
నిమజ్జనం: గణేష్ నిమజ్జనం సమయంలో 1 లక్ష టన్నుల పీఓపీ విగ్రహాలు, రంగులతో చేపలు చనిపోతున్నాయి.
4 మంది ఆటగాళ్లు – సాగర్ ను ఆడిస్తున్నవారు...

**ప్రభుత్వం:** HMDA, GHMC శుభ్రం చేస్తామంటాయి. కానీ సమన్వయం లేదు.
**పరిశ్రమలు:** లాభాల కోసం జ్యూ లు పెట్టకుండా వ్యర్థాలు వదులుతున్నాయి.
ప్రజలు: ప్లాస్టిక్, పూజా సామాగ్రి నీటిలో వేయడం
**రాజకీయాలు:** ఎన్నికల ముందు "సాగర్ ను కాపాడతాం" అంటారు. తర్వాత మర్చిపోతారు.

**"స్మార్ట్ సాగర్" కావాలి**

**100% మురుగు శుద్ధి:** STPs పెట్టి, శుద్ధి చేసిన నీటినే వదలాలి.
**ఇకో–టూరిజం:** బోటింగ్ తో పాటు, సాగర్ చుట్టూ సైక్లింగ్ ట్రాక్, పక్షుల పరిశీలన **కేంద్రాలు.** **గ్రీన్ నిమజ్జనం:** మట్టి విగ్రహాలు, కృత్రిమ చెరువులు తప్పనిసరి చేయాలి.
**ప్రజల భాగస్వామ్యం:** "నా సాగర్, నా బాధ్యత" అనే ఉద్యమం రావాలి.

హుస్సేన్ సాగర్ కేవలం నీళ్లు కాదు. ఇది హైదరాబాదీల గుండెచప్పుడు. ఇది కాలుష్యమైతే నగరం ఊపిరాడదు. "బుద్ధుడు ప్రపంచానికి శాంతి సందేశం ఇస్తున్నాడు. కానీ మనం ఆ సాగర్ కు శాంతి ఇవ్వలేకపోతున్నాం". అభివృద్ధి అంటే ఆకాశహర్మ్యాలు కట్టడం కాదు. మన చరిత్రను, మన ప్రకృతిని కాపాడుకోవడమే అసలైన అభివృద్ధి.

**ఉక్కల్కర్ రాజేందర్ నాథ్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9440287170.**



ప్రభాతవర సింగిడి ప్రతి రంగూ ఓ నిజం Singidi శుక్రవారం 10-7-2026

## ఆత్మీయులకు అండగా..
## బాధితులకు భరోసాగా ఎమ్మెల్యే

### పలు శుభకార్యాల్లో పాల్గొన్న కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, జూలై 9 (సింగిడి) :** హుజురాబాద్ శాసనసభ్యులు వాడి కౌశిక్ రెడ్డి గురువారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పట్టణంలోని ఎం పి ఆర్ గార్డెన్ లో అపర భద్రాద్రి ఇల్లంతకుంట దేవస్థానం ప్రధాన అర్చకులు శేషం రామాచార్యుల కుమారుడి వివాహం జరగగా ఆ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. అనంతరం పట్టణంలోని లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను స్వయంగా తీసుకువెళ్లి అందించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పేద ప్రజలకు అందించే మహత్తరమైన కార్యక్రమాన్ని గత ప్రభుత్వము కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిందని నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే బిఆర్ఎస్ లక్ష్యమని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండా శ్రీనివాస్ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ వైస్ చైర్మన్ మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్ మంద రాజేష్ బచ్చు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం..

### రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్

### ప్రతి జిల్లాలో 70 గ్రామాల ఎంపిక



**పెద్దపల్లి, జూలై 9(సింగిడి):** రాష్ట్రంలో భూముల యాజమాన్య హక్కులను స్పష్టంగా నమోదు చేసి భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టనున్న భూముల రీ సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికతతో రీ సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని సూచించారు. సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అనంతరం రీ సర్వే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అదే సమయంలో భూ భారతి దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశాలపై గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## సైబర్ నేరాల పట్ల..
# అప్రమత్తంగా ఉండండి

### కోరపల్లి, సైదాబాద్‌లలో సీసీ కెమెరాలు ప్రారంభం

### యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి

### విద్యార్థులతో సిపి గౌస్ అలం మాటామంతి

**జమ్మికుంట, జూలై 9 (సింగిడి):** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని కరీంనగర్ సిపి గౌస్ అలాం అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి, సైదాబాద్ గ్రామాలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను సిపి ప్రారంభించారు. అదేవిధంగా కోరపల్లి గ్రామంలో గల ఎంపీపీ ఎస్ లో ప్రీ ప్రైమరీ పాఠశాలను సిపి ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో ప్రతివారం జరిగే స్నేహిత కార్యక్రమంలో భాగంగా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా పోలీసు అధికారులకు తెలియజేయడం కానీ లేదా కంప్లైంట్ బాక్స్ లో చిట్టి రాసి వేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో చదువుకునే విద్యార్థులు మట్టిలోని మాణిక్యాలని దేశ భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని ఉపాధ్యాయులు బోధించే పాఠాలను బాగుగా విని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం జమ్మికుంట కాలేజ్ గ్రౌండ్ లో వాలీబాల్ పోటీలలో గెలుపొందిన యువతకు బహుమతులను అందజేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో సిపి గౌస్ అలం పాల్గొని యువతకు మార్గదర్శకం చేశారు. ప్రస్తుతం యువత మత్తు పదార్థాలకు బానిసలు కావడం వల్ల వారి జీవితాలను కోల్పోవడమే కాకుండా తల్లిదండ్రులకు సైతం భారంగా తయారవుతున్నారని అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల విక్రయాలు కనుక కొనసాగించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, మత్తు పదార్థాలు విక్రయించే వారి సమాచారాన్ని పోలీస్ శాఖకు అందించాలని కోరారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో గ్రామ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కరీంనగర్ జిల్లాలో 700 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే ప్రణాళికలో ఉన్నామని ప్రతి గ్రామంలోని పాలకవర్గం సభ్యులు ముందుకు వచ్చి గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతోని సమానమని నేర పరిశోధన సమయంలో సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, సిఐలు రామకృష్ణ గౌడ్ పులి వెంకట్, ఎస్సైలు రాజేష్ రమేష్ సంజయ్ మండల విద్యాధికారి హేమలత, సర్పంచులు మధుసూదన్, రాజారాం, ప్రధానోపాధ్యాయుడు దెబ్బేట రవీందర్, బలరాం, కుమారి శైలజ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం





### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం

### సైదాబాద్‌లో సీసీ కెమెరాల ప్రారంభం

**జమ్మికుంట, జూలై 9 (సింగిడి):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణ అదుపులో ఉంటుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం అన్నారు. గురువారం జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో గ్రామ పాలకవర్గం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలను ఆయన హుజరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, సైదాబాద్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం 11 నిఘా నేత్రాలను గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. సైదాబాద్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు పంచాయతీ పాలకవర్గాలు దాతల సహకారంతో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణ అదుపులో ఉంటుందని నేరం జరిగితే నిఘా నేత్రాల ద్వారా నిందితులను గుర్తించ వచ్చునని పేర్కొన్నారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి లాంటి నిషేధ మాదక ద్రవ్యాలను ఎవరైనా వినియోగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎవరైనా అనుమానితులు గ్రామములో కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

**పంచాయతీ పాలక వర్గాన్ని అభినందించిన సీపీ..**

సుమారు ఒక లక్ష 50 వేల రూపాయల గ్రామపంచాయతీ నిధులతో 11 నిఘా నేత్రాలను ఏర్పాటు చేసి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్న సైదాబాద్ గ్రామ సర్పంచ్ పుప్పాల రాజారాం తోపాటు ఉప సర్పంచ్ వారి పాలకవర్గాన్ని పోలీస్ కమిషనర్ అభినందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రాజారాం మాట్లాడుతూ, హుజరాబాద్ ఏసిపి జమ్మికుంట పట్టణ సిఐ ఇలా ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తుల సహకారంతో ఈ మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని గ్రామానికి చెందిన కొప్పుల ప్రవీణ్ ఎన్నారై 40 వేల రూపాయల విలువచేసే టీవీని గ్రామపంచాయతీకి బహుమతిగా ఇవ్వడం జరిగిందని వారికి గ్రామపంచాయతీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఏసిపి మాధవి జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఎస్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రారంభించిన సిపి గౌస్ అలం



**జమ్మికుంట, జూలై 9 (నినాదం):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో 2026--2027 విద్యా సంవత్సరంనుంచి తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ప్రీ-ప్రైమరీ పాఠశాలను గురువారం కరీంనగర్ పోలీస్ ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం కరీంనగర్ సిపి గౌస్ అలం హుజురాబాద్ ఏసిపి మాధవి మండల విద్యాధికారి మంతెన హేమలత లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికగా మొక్కలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బలమైన పునాది ప్రీ ప్రైమరీ విద్యా అని పిల్లలను క్రమం తప్పకుండా ప్రైమరీ స్కూలుకు పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తుందని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధుసూదన్ ఉపసర్పంచ్ రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డబ్బుట రవీందర్ సీనియర్ ఉపాధ్యాయులు గుడిమిల బలరాం సంగసాని కుమారి ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు శైని శైలజ సి ఆర్ పి గుర్రప్ప వీవి రేఖ వార్డు సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలి

### రైతులకు నిరంతరం సాంకేతిక సూచనలు అందించాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, జులై9(సింగిడి):** జిల్లాలో లోటు వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, వానాకాలం సాగు, తదుపరి కార్యాచరణపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిర్వహించిన వీడియో సమావేశంలో పాల్గొన్న అనంతరం కలెక్టర్ జిల్లా వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతు వేదికల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ఆరుతడి పంటలు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో బావులు, బోరుబావుల ఆధారంగా సాగు విస్తృతంగా జరుగుతున్నందున తక్కువ నీటితో పండే పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. యూరియా విక్రయాలు ఆన్‌లైన్ విధానంలో కొనసాగుతున్నందున ఎరువుల కొరత ఉండదని, పంపిణీని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వడ్లను మాత్రమే సాగు చేస్తే బోనస్ లభిస్తుందని, ఈ విషయాన్ని ప్రతి రైతుకు తెలియజేయాలని అన్నారు. రైతు వేదికలను సమర్థంగా వినియోగించుకొని స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో రైతులకు వానాకాలం సాగుకు సంబంధించిన సూచనలు అందించాలని సూచించారు. నీటి లభ్యత, విడుదలపై నీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, వ్యవసాయ--నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సాంకేతిక సలహాలు, వాతావరణ సమాచారం, పంటల ఎంపికపై మార్గదర్శకాలు నిరంతరం అందించాలని, మండలాల వారీగా పరిస్థితిని సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. రైతులు అధికారుల సూచనలను పాటించి వదంతులను నమ్మవద్దని సూచిస్తూ, ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందన్నారు. అలాగే, వీబీజీరామ్‌జీ పథకం అమలుకు సమగ్ర ప్రణాళిక రూపొందించి గ్రామీణ కూలీలకు వీలైనంత ఎక్కువ పని దినాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ విజయవంతానికి..
# రాజకీయ పార్టీల సహకారం అవసరం

### కరీంనగర్ నగరపాలక సంస్థలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం

### నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, జులై9(సింగిడి):** కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, గణనాధికారులు దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, ఓటరు దరఖాస్తుల పూరణ తదితర అంశాలపై ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల సంఘం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. నగర పరిధిలో పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని, ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మండల రెవెన్యూ అధికారులు (ఎంఆర్ఓలు) పాల్గొన్నారు.



## ఎస్‌బీఎస్ ఫంక్షన్ హాల్, కలెక్టరేట్ మధ్య
# కాలువపై స్లాబ్ నిర్మాణానికి చర్యలు

- పనులు వేగవంతం చేయాలని

అధికారులను ఆదేశించిన డిప్యూటీ మేయర్




**కరీంనగర్, జులై9(సింగిడి):** నగరంలోని ఎస్‌బీఎస్ ఫంక్షన్ హాల్ నుంచి కలెక్టరేట్ వరకు ఉన్న బహిరంగ వర్షపు నీటి కాలువను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నివాసాల మధ్యగా ఉన్న ఈ బహిరంగ కాలువ కారణంగా ప్రతి వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుమారు 22 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ కాలువ నగరంలోని వరద నీటిలో గణనీయమైన భాగాన్ని తరలిస్తూ, పరిసర ప్రాంతాలను ముంపు నుంచి రక్షిస్తోందన్నారు. ప్రస్తుతం కాలువ పలు చోట్ల దెబ్బతిని శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు, గతంలో ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా దెబ్బతిన్న ప్రాంతాలను పునర్నిర్మించి, అవసరమైన చోట రక్షణ గోడలు నిర్మించడంతో పాటు మొత్తం కాలువపై స్లాబ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో దుర్వాసన తగ్గడంతో పాటు ప్రమాదాలు నివారించబడతాయని, వరద నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు చేపడతామని చెప్పారు. ఈ పనులకు సంబంధించిన అంచనాలను వెంటనే సిద్ధం చేసి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేసి ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో మున్సిపల్ అధికారులు గట్టు స్వామి, ఖాలిద్, కాలనీవాసులు ఆంజనేయులు, వామన్‌రావు, శంకరయ్య, సత్యం, సురేందర్, లక్ష్మణమూర్తి, నారాయణ గౌడ్, కనకయ్యతో పాటు పలువురు మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## బాక్స్ క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ



**గోదావరిఖని, జూలై 09(సింగిడి):** మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆవిష్కరించారు. వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ టోర్నీలో విజేతలకు రూ.30 వేల, రన్నరప్‌కు రూ.15 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. గోదావరిఖని పరిసర ప్రాంతాల యువత పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు, క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.

## ఘనంగా పటేల్‌గూడ ఇందిరమ్మ కాలనీలో దుర్గమ్మతల్లి దేవాలయ భూమిపూజ



**అమీన్పూర్, జూలై 9 (సింగిడి):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్పూర్ సర్కిల్ బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్‌గూడ ఇందిరమ్మ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ తల్లి దేవాలయ భూమిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు ఆలయ నిర్మాణానికి తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు దేవానందం, మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు మల్లేష్, జ్ఞానేశ్వర్, గోపాల్, శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## స్వయం సహాయక సంఘాల

# ఉత్పత్తులు భేష్

రాష్ట్ర గవర్నర్ ప్రశంసలు
స్టాళ్లను సందర్శించి ఉత్పత్తులను కొనుగోలు చేసిన గవర్నర్

**హనుమకొండ, జూలై 09,(సింగిడి):** హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లను రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం సందర్శించి, తయారుచేసిన వస్తువులను తిలకించి అభినందించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( సెర్ప్), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లలో ప్రదర్శించిన వివిధ ఉత్పత్తులను గవర్నర్ ఆసక్తిగా పరిశీలించారు. మహిళలు స్వయంగా తయారు చేసిన ప్రతి ఉత్పత్తి గురించి అడిగి తెలుసుకుంటూ, వాటి తయారీ విధానం, నాణ్యత, మార్కెటింగ్ అవకాశాలపై వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా మిల్లెట్లతో (చిరుధాన్యాలు) తయారు చేసిన ఆహార ఉత్పత్తులు, చేతితో నేసిన వస్త్రాలు, స్వచ్ఛమైన నెయ్యి, వంట నూనెలు, ఇతర విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులను పరిశీలించి ప్రశంసించారు. మహిళల శ్రమకు ప్రోత్సాహంగా పలు ఉత్పత్తులను స్వయంగా కొనుగోలు చేశారు.అలాగే ప్రసిద్ధ వరంగల్ దరీ స్టాల్‌ను సందర్శించి, దరీల ప్రత్యేకత, తయారీ ప్రక్రియ, వాటి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవకాశాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. దరీ ఉత్పత్తుల నాణ్యతను కొనియాడుతూ వాటిని కూడా కొనుగోలు చేసి మహిళా కళాకారులను ప్రోత్సహించారు.స్వయం సహాయక సంఘాల ద్వారా తయారవుతున్న నాణ్యమైన ఉత్పత్తులకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహాన్ని అందిస్తోందని, ఇలాంటి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని గవర్నర్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, గవర్నర్ కార్యదర్శి దాన కిషోర్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, సిపి శ్వేతా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రణాళికలు తయారుచేయాలి

**•ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**భూపాలపల్లి ప్రతినిధి, జూలై 09(సింగిడి):** గ్రామాభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పంచాయతి అభివృద్ధి ప్రణాళికలు అంశంపై చిట్యాల, కొత్తపల్లి గోరి, రేగొండ, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన అవగహన సదస్సును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు, ప్రజలకు ఉపయోగపడే ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతిలు ఆదాయ వనరులు సొంతంగా సమకూర్చుకోవాలని సూచించారు. గ్రామాల నుండి దేశ, విదేశాలలో నివసిస్తున్న ప్రముఖులు ద్వారా గ్రామాలు అభివృద్ధికి నిధులు సమకూర్చుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ధేందుకు పోటీతత్వంతో కృషి చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 320 కోట్లతో మొరంచపల్లి వాగుపై చెక్ డ్యామ్ లు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పంట కాలువలు సిమెంట్ లైనింగ్ కొరకు 55 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. టిబిఎం 38 ద్వారా 44700 ఎకరాలకు సాగునీరు అందించేందుకు డిపిఆర్ సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు లీడ్ తీసుకోవాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మొదటి, రెండు, మూడు సంవత్సరాలకు ప్రణాళికలు తయారు చేయాలని, అట్టి ప్రణాళిక సంవత్సరం వారీగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామ, మండల ప్రణాళికలు కనుగుణంగా జిల్లా స్థాయి ప్రణాళిక తయారు చేయనున్నట్లు తెలిపారు. మిషన్ భగీర ద్వారా మంచినీటి సరఫరా చేయాలని ఎక్కడైనా నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైనట్లయితే ప్రత్యామ్నాయంగా మంచినీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచినీటి సమస్య ఎట్టి పరిస్థితిలోను నీటి ఎద్దడి రావోద్దని స్పష్టం చేశారు. తడి, పొడి వ్యర్థాలు నిర్వహణ 16 ఆర్థిక సంఘం నిధులు వినియోగం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. గ్రామాల నుండి అభివృద్ధి జరగాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఇట్టి శిక్షణ కార్యక్రమాలను వినియోగించి గ్రామాలు అభివృద్ధిని సాధించాలని సూచించారు. జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అట్టి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతను బట్టి మొదటి, రెండవ, మూడు సంవత్సరాలలో పరిష్కరించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, ఆయా మండలాల సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి



**గోదావరిఖని, జూలై 09(సింగిడి):** గోదావరిఖని పట్టణంలో అర్బన్ తహసీల్దార్ (ఎంఆర్వో) కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, రామగుండాన్ని పూర్తిస్థాయి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ప్రజలకు రెవెన్యూ సేవలు చేరువయ్యేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఐక్యవేదిక ప్రతినిధులు మద్దెల దినేష్, డాక్టర్ దుర్గం నగేష్, అయిత శివకుమార్ హెచ్చరించారు.

## విద్యా బంద్‌కు డివైఎఫ్ఐ మద్దతు



**గోదావరిఖని, జూలై 09(సింగిడి):** రాష్ట్రంలోని విద్యా సమస్యల పరిష్కారం కోసం జూలై 10న వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్‌కు డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించడం వంటి డిమాండ్లతో బంద్‌ను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ గోదావరిఖని పట్టణ కార్యదర్శి అట్ల శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గుండెబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రుణాలు పెండింగ్ వద్దు



**పెద్దపల్లి,జూలై 09(సింగిడి):** పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ప్రయోజిత రుణ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా అర్హులైన వారికి వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బ్యాంకర్లను ఆదేశించారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, పీఎం స్వనిధి రుణాల పంపిణీని వేగవంతం చేయడంతో పాటు ప్రతి అర్హ బ్యాంకు ఖాతాదారుడికి సామాజిక భద్రత బీమా పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామ స్థాయిలో ఆర్థిక అక్షరాస్యత శిబిరాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు.

## భూముల రీసర్వే ప్రక్రియను సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించాలి





**రెవిన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్ ఆదేశం**

**వనపర్తి ప్రతినిధి, జులై 9 (సింగిడి):** జిల్లాల్లో భూముల రీ సర్వే ప్రక్రియను సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.భూ రీసర్వే ప్రక్రియ, భూ భారతి కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సీసీఎల్ఏ లోకేష్ కుమార్ గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు.డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు. రీ సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ఆయా గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు. రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం నుంచి సర్వేయర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందికి బ్యాచ్‌ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు.జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని, డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని, పెండింగ్ దరఖాస్తులను అత్యంత త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సర్వే సంబంధిత ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. భూ రీసర్వే పనులు, భూ భారతి పెండింగ్ ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందేలా కృషి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఏవో భాను ప్రకాష్, సర్వే ఏడి శ్రీనివాసులు, రెవెన్యూ సెక్షన్స్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## పెండింగ్ సీసీసీ ఫిర్యాదులపై సీపీ గౌష్ ఆలం సమీక్ష



**జమ్మికుంట, జూలై 9 (సింగిడి):** హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న సీసీసీ ఫిర్యాదులపై పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం గురువారం హుజురాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో నేరాల నియంత్రణలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని చూరగొనాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో హుజురాబాద్ ఏసీపీ మాధవితో పాటు సీఐలు కరుణాకర్, వెంకట్, రామకృష్ణ ఎస్సైలు శేఖర్, క్రాంతి, స్వాతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో

## ఓటరు పేరు నమోదు

**మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



**అమరచింత, జూలై 9, (సింగిడి):** ఆత్మకూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి సర్ కార్యక్రమంలో ఓటర్ పేరు నమోదు అత్యంత ముఖ్యమని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ నివాసంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు . ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు కావడం అత్యంత ముఖ్యమని తెలిపారు. అర్హుడైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు దక్కేలా ప్రజలు సర్వే అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమాన్ని విజయవంతం బీఆర్ఎస్ బి ఎల్ ఏ లు బాధ్యతయుతంగా భాగస్వామ్యులు కావాలని, తమ వివరాలను సహకారంలో నమోదు చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సర్ కార్యక్రమానికి సమయం చాలా తక్కువగా ఉన్నందున ప్రతి వార్డు సభ్యుడు, ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ బిఎల్ఎ, ప్రతి బిఎల్ఓ, పరస్పర సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ కోటేష్, మాజీ కౌన్సిలర్ మండల రామకృష్ణ, వీరేశలింగం రియాజ్ అలీ మా దేవరపల్లి పాండు మాసన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, ఎస్పీ



**భూపాలపల్లి ప్రతినిధి, జూలై 09(సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గౌరవనీయులు శ్రీ జె. జీవన్ కుమార్ గారిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న వివిధ కోర్టు కేసుల పురోగతిపై చర్చించారు. కేసుల త్వరితగతిన పరిష్కారానికి, న్యాయ ప్రక్రియ మరింత వేగవంతం కావడానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల గారు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో 862 కిలోల గంజాయి దగ్ధం



**హన్మకొండ,జూలై9, (సింగిడి):** హైదరాబాద్‌లోని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలోవరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 86 కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సుమారు రూ 4.31కోట్ల విలువ గల 862 కిలోల గంజాయిని హనుమకొండ జిల్లా, అమ్మవారిపేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ వద్ద దగ్ధం (ఇన్సినరేషన్ పద్ధతి) చేశారు.ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అంకిత్ కుమార్ సంక్వార్, ఐపీఎస్, డీసీపీ ఈస్ట్ జోన్, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, పి.డేవిడ్ రాజు, ఏసీపీ సీసీఆర్బీ, ఇన్స్ స్పెక్టర్లు సంజీవరావు, ఎస్.ఐ నరేష్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణలో ప్రజలకు అండగా కాంగ్రెస్ కార్యకర్తలు

**కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు నాగేశ్వర్ శ్రీనివాసులు**



**అమరచింత, జూలై 9,(సింగిడి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పర్యవేక్షణలో భాగంగా ఆత్మకూర్ మున్సిపల్ ప్రజలు,ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా సేవలందిస్తున్నాయని కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు నలుసాయి నాగేష్ వీర్లదిన్నె శ్రీనివాసులు తెలిపారు .తెలంగాణ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి శాసనసభ్యులు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలు, సూచనల మేరకు ఆత్మకూర్ మున్సిపల్ పరిధిలో పార్టీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు,తప్పుల సవరణ,తొలగింపుల ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి అనుమానాలు ఉన్నా నివృత్తి చేసేందుకు మా పార్టీ కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉంటున్నారన్నారు.ఇందులో భాగంగానే మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లను ప్రభుత్వ బూత్ లెవెల్ అధికారులతో అనుసంధానం చేశామన్నారు.ఓటర్లకు ఎదురవుతున్న సాంకేతిక,ఇతర సమస్యలను బిఎల్ఏలు, బిఎల్ఓలతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారన్నారు.కొత్త ఓటర్ల నమోదు,మార్పుల కోసం అవసరమైన ఎస్ఐఆర్ పత్రాలను నింపడంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఓటర్లకు దగ్గరుండి సహాయంఅందిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు శ్రేణులు కష్ట పడుతున్నారాని,ప్రజలకు సేవ చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని,ఈ సవరణ ప్రక్రియను ఆత్మకూర్ మున్సిపల్ పరిధిలోని ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ,వార్డుల ఇన్‌చార్జులు, బిఎల్ఏలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డైట్‌లో చియా సీడ్స్..

ఎండ వేడిని తట్టుకోవడానికి ఇవి ఎంత అవసరమో తెలిస్తే..





**శరీరానికి హైడ్రేషన్:**
చియా సీడ్స్ తన బరువు కంటే 10 రెట్లు ఎక్కువ నీటిని పీల్చుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. వీటిని నీటిలో నానబెట్టి తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూస్తాయి. ఇది వేసవిలో వచ్చే డీహైడ్రేషన్ సమస్యను అరికడుతుంది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:**
వేసవిలో సాధారణంగా వచ్చే మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో చియా సీడ్స్‌లోని ఫైబర్ (పీచు పదార్థం) కీలక పాత్ర పోషిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను శుభ్రపరిచి, మెరుగైన జీర్ణక్రియకు సహకరిస్తుంది.

**బరువు తగ్గడానికి సహకారం:**
చియా సీడ్స్ తిన్న తర్వాత కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తాయి. దీనివల్ల అనవసరమైన స్నాక్స్ తినాలనే కోరిక తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ మార్నింగ్ డ్రింక్‌లో వీటిని చేర్చుకోవడం ఉత్తమం.



**ఎలా తీసుకోవాలి?:**
ఒక గ్లాసు నీటిలో ఒక స్పూన్ చియా సీడ్స్ వేసి 30 నిమిషాలు నానబెట్టి, అందులో కొంచెం నిమ్మరసం కలిపి తాగాలి. లేదంటే, స్మూతీలు, షేక్స్‌లలో కూడా యాడ్ చేసుకోవచ్చు. మీరు తాగే పండ్ల రసాలు లేదా స్మూతీలపై వీటిని చల్లుకోవచ్చు. పెరుగులో కలిపి లేదా పాలు, పండ్లతో చియా పుడింగ్ తయారు చేసుకుని అల్పాహారంగా తీసుకోవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**
చియా సీడ్స్‌ను ఎప్పుడూ పొడిగా (ఐతీఎ) తినకూడదు. అవి గొంతులో అడ్డుపడే ప్రమాదం ఉంది, కాబట్టి కచ్చితంగా నానబెట్టే వాడాలి. అతిగా తీసుకుంటే కడుపు ఉబ్బరం లేదా డయేరియా వచ్చే అవకాశం ఉంది. రోజుకు 1-2 టీస్పూన్లు సరిపోతాయి. గర్భిణీలు లేదా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. ఈ వేసవిలో చియా సీడ్స్‌ను మీ డైట్‌లో భాగం చేసుకుని ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండండి!

# అదిగో భద్రాద్రి.. ఇదిగో వీరభద్రుడు



పావన గోదావరి తీరాన లివెలసిన పుణ్యక్షేత్రాలు
బద్రుని తపస్సుతో లిఆవిర్భవించిన భద్రాచలం
రాములోరి కళ్యాణానికి కమనీయంగా మారిన ఆలయాలు

**మణుగూరు, (సింగిడి):**
**తెలంగాణ రాష్ట్రానికి దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన రెండు పుణ్యక్షేత్రాలు అదిగో భద్రాద్రి, ఇదిగో వీరభద్రుడు ఆలయాలు తలమానికంగా ఉన్నాయి. భద్రాచలం క్షేత్రం రాముడి సీత, లక్ష్మణులతో ముడిపడిన అత్యంత పవిత్రమైన దక్షిణ అయోధ్యగా పేరుపొందింది. భద్రుడు అనే భక్తుని తపస్సుకు ప్రసన్నమైన రాముడు వెలసిన స్థలంగా, రామదాసు భక్తికి రాముడు ప్రత్యక్షమై భద్రాచలం క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. గోదావరి నది ఒడ్డున ఉన్న ఈ ఆలయ చరిత్ర మరియు భక్త రామదాసు కథలు తెలుగువారిని ఎంతో ఆత్మీయ పరుస్తుంది.**

పవిత్ర పావన గోదావరి తీరా మధ్యలో కొండ ద్వీపంపై మోతె గడ్డ వీరభద్రుడు స్వామి ఆలయము ప్రసిష్టత కలిగి ఉంది. ఈ రెండు పుణ్యక్షేత్రాల విశిష్టమైన ప్రదేశాలుగా పేరుపొందాయి. భద్రాచలానికి గోదావరి తీరంలో ఐదు కిలోమీటర్ల దూరంలో వెలసిన వీరభద్రుడు స్వామి ఆలయయాలు భక్తులకు విశిష్టత కలిగి ఉన్నాయి. మేరు పర్వతపుత్రుడైన భద్రుడు శ్రీరాముని పై భక్తితో దండకారణ్యంలో గోదావరి తీరాన తపస్సు చేశాడు. బద్రుని కోరిక మేరకు రాముడు తన వనవాస కాలంలో అతనికి దర్శన మిచ్చిన, సీతా లక్ష్మణ సమేతుడై బద్రుని శిర స్సుపై వెలిశాడు. అందుకే ఈ ప్రాంతానికి భద్రాచ లం బద్రుని పర్వతం అని పేరు వచ్చింది. భక్త రామ దాసు కంచర్ల గోపన్న కథ 17వ శతాబ్దంలో తాసిల్దా రుగా పనిచేసిన కంచర్ల గోపన్న, రాముని పై అపారమైన భక్తితో పన్ను వసూలు చేసిన సొమ్ముతో భద్రాచలం రామాల యాన్ని నిర్మించాడు. దీనికి రాజు తానిష్య అతని కారాగారంలో బంధించగా రాముడే స్వయంగా వచ్చి గోపన్న పడిన పన్నును చెల్లించి, అతని నిర్దోషని రాముడు నిరూపించారు. ఆపై రామదాసు ప్రతిజ్ఞ చెందాడని కథనం. వనవాస కాలంలో సీతారాములు రామాయణ కాలంలో సీతారామ లక్ష్మణులు తన 14 ఏళ్ళు ఇక్కడే ఉన్నట్లు విశ్వసినీయ సమాచారం. సీతమ్మ బం గారు లేడిని చూసినా ప్రదేశం కూడా ఇక్కడేనని రావణుడు సీతను అపహరించింది భద్రాచలం ప్రాంతం నుంచేనని అది పర్ణశాలగా గుర్తించడం జరిగింది. భద్రాద్రి రాముడు చతుర్భుజాలతో (నాలుగు చేతులతో) ఉంటాడు. మిగిలిన రెండు చేతుల్లో శంకు చక్రాలు ఉంటాయి. రాముడికి చతుర్భుజిడని పేరు కూడా ఉంది. భద్రాచలానికి గోదావరి మధ్యలో ఐదు కిలోమీటర్ల దూరంలోనే ఉంది మోతెగడ్డ వీరభద్ర స్వామి ఆలయం ఇది 13వ శతాబ్దానికి చెందిన ఒక









పురాతన పుణ్యక్షే త్రం. కాకతీయ రాజుల యుగంతో సంబంధం ఉన్న ఈ ఆలయం, దాని విశిష్టమైన ప్రదేశానికి వీరభద్రుడు అనే రాజు గిరిజన స్త్రీని ప్రేమించి వివాహం ఆడినట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది. ఆ తర్వాత వీరభద్రుడు అనే రాజు ఇక్కడ సమాజాన్ని ప్రజలను ఎంతో ప్రేమించాడు. ఆ గిరిజన సమాజ వారి బాగోగులు చూసేందుకు ఆలయాన్ని మోతిగడ్డ ప్రాంతంలో నిర్మించినట్టు పురాణ గాథల ద్వారా తెలుస్తుంది. ఆలయం మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ఇటు రాముడు అటు వీరభద్రుని దర్శించుకుని భక్తులు తరించిపోతారు. ఇక్కడ పక్కనే ఉన్న చత్తీస్గడ్, ఒరిస్సా, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి పావని గోదావరిలో వెలసిన వీరభద్రుని దర్శించుకుని ఆ తర్వాత రాముని దర్శించుకుని వెళ్లడం ఇక్కడ ఆచారం. నదీ గర్భంలో ఉన్న వీరభద్రుడు స్వామి ఆలయం గోదావరికి ఎన్నో వరదలు కోతలు నష్టాన్ని ఎదు ర్కొన్న ఇప్పటివరకు వీరభద్రుడు ఆలయం సురక్షి తంగా ఉందంటే వీరభద్రుడు మహాత్యమని ఇక్కడ భక్తులు విశ్వసిస్తారు. మోతె గడ్డ వీరభద్ర స్వామి ఆలయ స్థల పురాణ కథలు పురాణాల్లో రాసి ఉంది. దక్షిణ యజ్ఞ వినాశనం బ్రహ్మాండ పురాణ ప్రకారం, శివునిని అవమానించిన దక్ష యజ్ఞుని వీరభద్రుడు విధ్వంసం చేసిన ప్రదేశాల లో ఇది ఒకటిగా భావిస్తారుస్థానికులు. పురాతన కాలంలో వీరభద్రుడు అనే రాజు ఈ ప్రాంతంలో సంచరించాడని అందువలనఈ ప్రదేశానికి మోతె గడ్డం పేరు వచ్చినట్లు పూర్వీకులు ద్వారా తెలు స్తుంది. దక్షిణజ్ఞాన్ని విధ్వంసం చేసిన వీరభద్రు డుపై కన్నెర్ర చేసిన శ్రీరాముడు వీరభద్రుడుపై గోదావరి నది ద్వారానే యుద్ధం ప్రకటించినట్లు చరిత్రల ద్వారా తెలుస్తుంది. శివుడిని అవమా నించి దక్షిణ యజ్ఞాన్ని వీరభద్రుడు విధ్వంసం చేసిన సంఘటన రామాయణం విష వృక్ష చరిత్ర ద్వారా తెలుస్తుంది. రామబాణంతో రాముడు వీరభద్రుడుపై యుద్ధం ప్రకటించడంతో దక్ష యజ్ఞాన్ని పూర్తిస్థాయిలో అడ్డుకోలేకపోయాడనేది పురాణాల ద్వారా తెలుస్తుంది. ఇంత గొప్ప చరిత్ర ఉన్న అదిగో భద్రాద్రి, ఇదిగో వీరభద్రుడు, ఈ రెండు ఆలయాలు కీర్తి ప్రతిష్టలు తెలంగాణ రాష్ట్రంలో తలమానికంగా ఉన్నట్లు స్థానిక భక్తులు ద్వారా విశ్వసనీయ సమాచారం సుస్పష్టంగా తెలుస్తుంది. ఇక్కడకు వచ్చే సీతారామ భక్తులు మోతె గడ్డ వీరభద్ర స్వామి క్షేత్రానికి ఆధ్యాత్మిక సంబంధం ఉందని భక్తులు విశ్వసిస్తారు. అందుకే ఇక్కడకు వచ్చే భక్తులు రెండు క్షేత్రాలను దర్శించుకుంటారు. కారాగార విముక్తి తర్వాత రామదాసు భద్రాచలం రాముడి సేవలోనే గడిపారని చరిత్రల ద్వారా తెలుస్తుంది. అప్పుడు ఆయన రామదాసు కీర్తనలు తెలుగులో రామ సంకీర్తనలకు రాజుడిగా ఆయనకు పేరు ఉంది.

"ఏతీరుగానన్నుదయసూచదవో""పాహిమాం శ్రీరామ యందే""అడుగడుగునా ఎడమ కాలి ఎందెలు గళ్ళు మన"వంటి ఎన్నో సుప్రసిద్ధ కీర్తనలు ఆయన రచించారు. ఆయన భావ ప్రకటన రామాయణ చరిత్రని మార్చేసింది రామాయణంలో ఉన్న నిజాయితీ నీతి నియమాలను లోకానికి తెలియ జేసింది కూడా ఆయనే. ఆనాటి కాలంలోనే రాముడిని వర్ణిస్తూ ఆయన గుణగణాలు ఆయన గొప్పతనాలను రచనల రూపంలో రచించడం జరిగింది. "హక్కులకంటే బాధ్యత గొప్పదన్నదని రామతోత్వం తెలుపుతుంది. "కష్టంలో కలిసి నడవాలన్నది సీతమ్మ వారి తత్వమని ఉద్భవించారు. "కుటుంబ బాధ్యతలు పంచుకో మంటుంది లక్ష్మణుడి తత్వం. "నమ్మిన వారి కోసం తెగించమంటుంది ఆంజనేయ తత్వం.

# అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి మానవుడు...యూరీ గగారిన్

యూరీ అలెక్సియేవిచ్ గగారిన్ ఒక సోవియట్ పైలట్, వ్యోమగామి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అంతరిక్ష యాత్రికుడు. 1961 ఏప్రిల్ 12న, వోస్టోక్ 1 అనే అంతరిక్ష నౌకలో ప్రయాణించి, భూమిని ఒకసారి పరిభ్రమించిన మొదటి మానవుడిగా చరిత్ర సృష్టించాడు. ఈ ఘనత అతన్ని అంతర్జాతీయంగా ఒక మహావ్యక్తిగా నిలిపింది. అంతరిక్ష పరిశోధనలో ఒక కొత్త శకానికి నాంది పలికిన గగారిన్, మానవ జాతికి సరికొత్త దిశను చూపించాడు.

యూరీ గగారిన్ 1934, మార్చి 9న, సోవియట్ యూనియన్‌లోని రష్యాలోని స్మోలెన్స్క్ ప్రాంతంలోని క్లుషినో అనే చిన్న గ్రామంలో జన్మించాడు. ఆయన తండ్రి అలెక్సీ గగారిన్ ఒక పెదకారు (కార్పెంటర్), తల్లి అన్నా గగారినా ఒక పాల ఉత్పత్తి కార్మికురాలు. గగారిన్ బాల్యం సామాన్యమైనదే అయినా, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నాజీ ఆక్రమణ వల్ల ఆయన కుటుంబం తీవ్రంగా ప్రభావితమైంది. యుద్ధం తర్వాత, ఆయన విద్యను కొనసాగించి, ఓడ నిర్మాణ విద్యనభ్య సించేందుకు మాస్కోకు వెళ్లాడు. అక్కడే ఆయన విమానయానంపై ఆసక్తి కలిగి, ఒక వైమానిక క్లబ్‌లో చేరి తన మొదటి పాఠాలను అభ్యసించాడు. ఇది ఆయనను పైలట్‌గా మారే దిశగా నడిపించింది.




వోస్టోక్ క్యాబిన్‌లో సులభంగా కూర్చో గలుగుతాడని ఎంపికయ్యాడు.

1955లో, గగారిన్ సోవియట్ వైమానిక దళంలో చేరి, "ఒరేన్‌బర్గ్ పైలట్ స్కూల్"లో శిక్షణ పొందాడు. 1957లో, మిగ్-15 యుద్ధ విమానాన్ని నడిపే అర్హత పొందాడు. అదే సంవత్సరం, వలెంటినా గోర్యచేవా అనే యువతిని వివాహం చేసుకున్నాడు.

1960లో, అంతరిక్ష కార్యక్రమానికి సంబంధించి వ్యోమగాములను శిక్షించేందుకు, సోవియట్ యూనియన్ కొంతమంది పైలట్లను ఎంపిక చేసింది. 3,000 మందికి పైగా దరఖాస్తు చేసుకోగా, 20 మందిని ఎంపిక చేశారు. గగారిన్ తన ప్రతిభ, శారీరక స్థైర్యం, మానసిక మాన్యతలతో ప్రత్యేకంగా నిలిచాడు. ఆయన చివరి పోటీలో జర్మన్ టైటోవ్‌తో కలిసి ఉన్నా, తన చిన్న కదలికలతో కూడిన శరీర ఆకృతి (5 అడుగుల 2 అంగులాల ఎత్తు) వల్ల


1961, ఏప్రిల్ 12న, గగారిన్ "వోస్టోక్ 1" అనే అంతరిక్ష నౌకలో ప్రయాణించి, 108 నిమిషాల్లో భూమిని పూర్తిగా ఒకసారి చుట్టి వచ్చాడు. ఇది మానవాళి అంతరిక్ష యాత్రలో మొదటి ఘన విజయం.



వోస్టోక్ 1 వ్యోమనౌక బైకొనూర్ కాస్మోడ్రోమ్ నుంచి ప్రయాణమైంది. భూమి చుట్టూ సుమారు 27,400 కి.మీ వేగంతో తిరిగింది. గగారిన్ అంతరి క్షంలో 108 నిమిషాలు గడిపాడు. ఆయన భూమిని చూసి చెప్పిన ప్రముఖ మాట -- "పృథ్వీ ఎంత అందంగా ఉంది!"

తిరిగి భూమిపై దిగేటప్పుడు, ఆయన 7 కిలోమీటర్ల ఎత్తునుండి పారాచూట్ ద్వారా కిందకు దిగి భద్రంగా ల్యాండ్ అయ్యాడు.

ఈ ఘనత ప్రపంచాన్ని ఉర్రూతలూగిం చింది. సోవియట్ యూనియన్ గొప్ప విజయం సాధించిందని ప్రపంచ మంతటా గుర్తింపు లభించింది.



వోస్టోక్ 1 ప్రయాణం తరువాత, గగారిన్ ఒక అంతర్జాతీయ ప్రముఖు డిగా మారిపోయాడు. సోవియట్ యూనియన్ అతనికి "హీరో ఆఫ్ ద సోవియట్ యూనియన్" అనే అత్యున్నత పురస్కారం అందించింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలను సందర్శించి, శాంతి మరియు అంతరిక్ష పరిశోధన కోసం తన మద్దతును తెలిపాడు. సోవియట్ అంతరిక్ష యాత్రికుల శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయుడిగా చేరాడు. 1967లో "సోయుజ్ 1" అనే కొత్త అంతరిక్ష నౌకను పరీక్షించేందుకు ఎంపికయ్యాడు, కానీ దానికి బదులుగా అతని మిత్రుడు వ్లాదిమీర్ కొమరోవ్‌ను పంపారు. కొమరోవ్ ఆ ప్రయాణంలో మరణించడంతో, గగారిన్ తదుపరి అంతరిక్ష యాత్రకు ఎంపిక కావడానికి అవకాశం తగ్గిపోయింది.

1968, మార్చి 27న, గగారిన్ తన శిక్షణా పైలట్ వ్లాదిమీర్ సెరోగిన్‌తో కలిసి మిగ్-15 యుద్ధ విమానం నడుపుతున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. కిర్జాచ్ నగర సమీపంలో విమానం కూలిపోవడంతో, ఇద్దరూ మరణించారు.

ఆ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటికీ పూర్తిగా అర్థం కాలేదు. కొందరు ఇది వాతావరణ సమస్య కారణంగా జరిగిందని భావిస్తారు. మరికొందరు ఇతర యుద్ధ విమానం వద్దకు వచ్చినప్పుడు ఏర్పడిన గందరగోళం వల్లనే ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. కొన్ని వాదనలు అసలు ప్రమాదం ఒక కుట్ర అని కూడా చెబుతున్నాయి.

అయితే, గగారిన్ మృతితో అంతరిక్ష పరిశోధనలో ఒక గొప్ప ధైర్యవంతుడిని కోల్పోయింది. రష్యాలో అనేక అంతరిక్ష కేంద్రాలు, రహదారులు, శిల్పాలు గగారిన్ పేరుతో నామకరణం చేయబ డ్డాయి. ఏప్రిల్ 12ని "అంతర్జాతీయ మానవ అంతరిక్ష ప్రయాణ దినోత్స వం"గా పాటిస్తారు. గగారిన్ విగ్రహాలు ప్రపంచ వ్యాప్తంగా నిలబెట్టబడ్డాయి. 1980లో "స్టార్ సిటీ" అనే అంతరిక్ష శిక్షణా స్థలానికి అతని పేరు పెట్టారు బైకొనూర్ కాస్మోడ్రోమ్‌లోని అతను ప్రయాణించిన లాంచ్ ప్యాడ్‌కు ఈ పేరు పెట్టారు.

యూరీ గగారిన్ కేవలం ఒక వ్యోమగామి మాత్రమే కాదు; ఆయన మానవ సాహసానికి, శాస్త్రీయ పురోగతికి, మానవత్వానికి ఒక ప్రతీక. ఆయన చేసిన తొలి అంతరిక్ష యాత్ర మానవాళికి నూతన మార్గాలను చూపింది.

ఆయన పేరు ఎప్పటికీ మానవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుంది. గగారిన్ స్ఫూర్తితో, భవిష్యత్తులో మరిన్ని అంతరిక్ష యాత్రలు, పరిశోధనలు జరగనున్నాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాల మిస్ట్...**
**9440595494**

# 700 మందికి మెటా లేఆఫ్‌లు.. వారికి రూ.8,600 కోట్లు..!

స్టాక్ మార్కెట్ Stock Market

కృత్రిమ మేధ రాకతో టెక్ రంగంలోని ఉద్యోగులకు లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. తాజాగా ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా 700 మందిని ఉద్యోగాల్లో నుంచి తొలగించింది అయితే, ఈ లేఆఫ్‌లకు కొన్ని గంటల ముందే టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు కంపెనీ కొత్త స్టాక్ ఆప్షన్లు ప్రకటించడం చర్చనీయాంశమైంది.

రియాల్టీ ల్యాబ్స్, సేల్స్, రిక్రూటింగ్, ఫేస్‌బుక్ విభాగాల నుంచి 700 మందికి పైగా ఉద్యోగులకు మెటా (వీమ్ఞు) ఉద్వాసన పలికింది. ఈ మేరకు కంపెనీ విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడించింది. రియాల్టీ ల్యాబ్స్ డివిజన్‌లో కంపెనీ లేఆఫ్‌లు ప్రకటించడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈ



ఏడాది జనవరిలో ఈ విభాగం నుంచి 1000 మందిని మెటా తొలగించింది.

ఏఐ లో పెట్టుబడులు పెంచుతోన్న నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్యలో కోత పెట్టాలని మెటా భావిస్తోంది. ఇందులోభాగంగా ఈ ఏడాది దాదాపు 16 వేల మందికి లేఆఫ్‌లు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఇందులోభాగంగానే తాజాగా తొలగింపులు చేపట్టినట్లు సమాచారం. అయితే, లేఆఫ్‌లు ఎదుర్కొన్నవారిలో కొందరికి కంపెనీలోనే ఇతర విభాగాల్లో ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది.

వారికి రూ.8,600కోట్లు..
ఓవైపు, సిబ్బంది సంఖ్యను తగ్గించుకుంటోన్న మెటా.. టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు కొత్త ప్రోత్సాహకాలు కల్పిస్తోంది. లేఆఫ్‌ల ప్రకటనకు ఒకరోజు ముందే తమ కీలక ఎగ్జిక్యూటివ్‌లకు కొత్త స్టాక్ ఆప్షన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించింది. ఈ స్కీమ్‌తో కొంతమంది సీనియర్ ఉద్యోగులకు వచ్చే ఐదేళ్లలో వేతన పరిహారం దాదాపు 921 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.8,600 కోట్లు) మేర పెరగనుంది. ఏఐ శకంలో అత్యున్నత నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులు సంస్థను వీడకుండా ఉండేందుకు ఈ ప్రోత్సాహకాలు ప్రకటించినట్లు మెటా వర్గాలు వెల్లడించాయి.

మెటా, యూట్యూబ్‌కు జరిమానా
ఇదిలాఉండగా, సోషల్ మీడియా అడిక్షన్ కేసులో మెటా, యూట్యూబ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఈ ప్లాట్‌ఫామ్‌ల డిజైన్ కారణంగా ఓ యువతి సామాజిక మాధ్యమాలకు బానిసైందని, దానివల్ల ఆమె మానసిక ఆరోగ్యం దెబ్బతిందన్న ఆరోపణలపై నమోదైన కేసులో కాలిఫోర్నియా కేసు తాజాగా తీర్పునిచ్చింది. ఈ కేసులో మెటా, యూట్యూబ్ నిర్లక్ష్యంగా వ్యవహరించాయని కోర్టు నిర్ధరించింది. ఇందుకుగానూ 6 మిలియన్ డాలర్లు జరిమానా విధించింది. ఇందులో 70శాతం మెటా, 30 శాతం యూట్యూబ్ చెల్లించాలని ఆదేశించింది.

## ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు.. ఖండించిన రిలయన్స్




దిల్లీ: ఇరాన్ చమురుపై ఆంక్షలు తొలగిన ఆ దేశం నుంచి రిలయన్స్ ఇండస్ట్రీస్ చమురు కొనుగోలు చేసిందన్న వార్తలను ఆ సంస్థ ఖండించింది. సుమారు 5 మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేసినట్లు మీడియాలో వచ్చిన కథనాలపై ఆ సంస్థ స్పందించింది. "ఇరాన్ ముడి చమురును కొనుగోలు చేసినట్లు మీడియాలో వచ్చిన కథనాలను ఖండిస్తున్నాం. అవి పూర్తి నిరాధారమైనవి. తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయి. సంబంధిత మీడియా సంస్థలు ప్రచురణకు ముందు వాస్తవాలను సరిచూసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అంటూ రిలయన్స్ ఇండస్ట్రీస్ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. పశ్చిమాసియా సంక్షోభం ఫలితంగా అంతర్జాతీయంగా ముడిచమురు బ్యారెల్ ధర 100 డాలర్లు దాటిన నేపథ్యంలో ఇరాన్ చమురు కొనుగోలు చేసుకోవచ్చని అమెరికా ప్రకటించింది. ఆంక్షలు ఎత్తివేసిన నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ 5 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ చమురును నేషనల్ ఇరానియన్ ఆయిల్ కో (ఎన్ఐఓసీ) నుంచి కొనుగోలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ధర కూడా బ్యారెల్ బ్రెంట్ ముడిచమురుపై 7 డాలర్లు అదనంగా చెల్లించిందంటూ సదరు కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో ఆ వార్తలు అవాస్తవమంటూ రిలయన్స్ ఖండించింది.

## పెట్రో షాక్.. పెట్రోల్, డీజిల్ ధరలుల పెంచిన నయారా ఎనర్జీ

**దిల్లీ: ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదా రులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు వర్తిస్తుంది.**

కొన్ని రాష్ట్రాల్లో ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన



రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

మరో ప్రముఖ ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్-బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో-బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), బీపీసీఎల్ (భారత్ పెట్రోలియం), హెచ్‌పీసీఎల్ (హిందుస్థాన్ పెట్రోలియం) మాత్రం సాధారణ పెట్రోల్, డీజల్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. ప్రీమియం పెట్రోల్ ధరను మాత్రం రూ.2.30 మేరకు ఇటీవల సవరించాయి. ఇండస్ట్రియల్ డీజిల్‌ను లీటరుకు రూ.22 చొప్పున పెంచాయి.

## బంగారం క్వాలిటీ ఎన్ని రకాలు?

కొనే ముందు ఇవి తప్పక తెలుసుకోండి!

మన దేశంలో బంగారం కొనుగోలు ఒక సంప్రదాయం మాత్రమే కాకుండా పెట్టుబడిగా కూడా భావిస్తారు. అయితే బంగారం నాణ్యతపై సరైన అవగాహన లేకపోతే వినియోగదారులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయి.

నిపుణుల ప్రకారం బంగారం ప్రధానంగా క్యారెట్ ఆధారంగా విభజించబడుతుంది. అధిక నాణ్యత గల బంగారం 24 కేరట్లు (24K)గా పరిగణించబడుతుంది. ఇందులో 99.9 శాతం స్వచ్ఛమైన బంగారం ఉంటుంది. అయితే ఇది చాలా మృదువుగా ఉండటం వల్ల నగల తయారీలో ఎక్కువగా ఉపయోగించరు. అందువల్ల 22ఖ (91.6 శాతం స్వచ్ఛత) బంగారం నగల తయారీలో విస్తృతంగా ఉపయోగిస్తారు. 18K (75 శాతం స్వచ్ఛత), 14ఖ వంటి బంగారం రకాలు ప్రధానంగా డైమండ్ జ్యువెలరీ, డిజైనర్



ఆభరణాల్లో ఉపయోగిస్తారు. కేరట్ సంఖ్య తగ్గే కొద్దీ బంగారంలో ఇతర లోహాల మిశ్రమం పెరుగుతుంది.

బంగారం కొనుగోలు చేసే ముందు హాల్‌మార్క్ తప్పని సరిగా పరిశీలించాలని నిపుణులు సూచిస్తున్నారు. భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) హాల్‌మార్క్ నాణ్యతకు గుర్తుగా పరిగణించబడుతుంది. దీనిలో దీఐూ లోగో, కేరట్ వివరాలు, జ్యువెలర్ గుర్తింపు నంబర్ వంటి వివరాలు ఉంటాయి. ఇక బంగారం ధరలను కొనుగోలు చేసే రోజున మార్కెట్ రేట్లతో సరిపోల్చుకోవడం కూడా అవసరం. మేకింగ్ చార్జీలు దుకాణం వారీగా మారుతాయి కాబట్టి ముందుగా అవి తెలుసుకోవడం మంచిది. బిల్లుతో కొనుగోలు చేయడం ద్వారా భవిష్యత్తులో ఎక్స్ఛేంజ్ లేదా రీసేల్ సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుంది.

మరొక ముఖ్య అంశం.. రత్నాలు లేదా డైమండ్లు ఉన్న నగలు కొనుగోలు చేసే సమయంలో బంగారం బరువు, రత్నాల బరువును వేర్వేరుగా లెక్కించాలి. లేకపోతే అధిక ధర చెల్లించే ప్రమాదం ఉంటుంది. మొత్తంగా బంగారం కొనుగోలులో నాణ్యత, ధృవీకరణ, ధర వంటి అంశాలను జాగ్రత్తగా పరిశీలిస్తేనే వినియోగదారులు సురక్షితంగా, లాభదాయకంగా పెట్టుబడి పెట్టగలరు.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శుక్రవారం
10-7-2026

## మాజీ అధ్యక్షుడు సమక్షంలో
# నూతన కమిటీ సభ్యుల పరిచయం

### యూనియన్ సమస్యలపై డీఎస్పీకి వినతి



**మల్లూర్,(సింగిడి):** యూనియన్ బలోపేతం, సభ్యుల సంక్షేమం దిశగా నూతన కమిటీ కృషి చేస్తుందని మాజీ అధ్యక్షుడు గిరినేని రాజేశ్వర్ రావు, తెలిపారు. ఈ రోజు ఆయన సమక్షంలో నూతన కమిటీ అధ్యక్షులు లకావత్ సవేందర్, ఉపాధ్యక్షులు శెనిగరం రమేష్, ప్రధాన కార్యదర్శి అజమిరా రవి నాయక్, పెద్దలు వాల శెంకర్ రావు,ని డీఎస్పీ కి అధికారికంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా యూనియన్‌కు సంబంధించిన కీలక సమస్యలను-ప్రత్యేకంగా కార్మికుల భద్రత, విధుల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, పరిపాలనా అంశాలు--డీఎస్పీ శ్రీశికి వివరించారు. సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నుంచి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తదనంతరం డీఎస్పీని, సీఐ ని, ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, యూనియన్ ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను పరిశీలించి, చట్టపరమైన పరిధిలో తక్షణ చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, సభ్యుల మధ్య ఐక్యతతో పనిచేస్తూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. యూనియన్ అభివృద్ధికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో సాగగా, యూనియన్ సభ్యులు, నాయకులు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాఫ్ట్ సర్వే వాలంటీర్లకు
# గౌరవ వేతనం కల్పించాలి..

– మంత్రి తుమ్మల నాగేశ్వరావును విన్నవించుకుంటున్న డిజిటల్ క్రాఫ్ట్ సర్వే వాలంటీర్లు..



**డోర్నకల్ (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ క్రాఫ్ట్ సర్వేవాలంటీర్లను నియమిం చుకున్నారు. తానంచర్ల రెవెన్యూ గ్రామంలో తేజావత్ గణేష్ నాయక్ రిక్రూట్ అయ్యారు.. సుమారు 3800 సర్వే నెంబర్లు కలిగి ఉన్నాయని,తానంచర్ల గ్రామం ప్రతి సర్వే నెంబర్లులో ఏ పంట ఉందో డిజిటల్ క్రాప్‌సర్వే ద్వారా నమోదు చేయనున్నారు. రాళ్లు,రప్పలు,వాగు, చెరువు,ఇండస్ట్రీలు,కోళ్ల ఫారం,ఇల్లు, రోడ్లు,బీడు భూములు,ఫుట్ ఖరాబ్, డిజిటల్ క్రాఫ్ట్ సర్వే మరియు శాటిలైట్ ద్వారా ఆన్లైన్లో ఫోటోలు క్యాప్చర్ చేసి నమోదు చేయనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లుగా వ్యవసాయ శాఖలో పని చేస్తున్న వారిని ప్రతి నెల 10,000 వేలరూపాయల గౌరవ వేతన ఇచ్చి ఆదుకోవాలని ,వాలంటీర్లను మూడు సంవత్సరాలకు పొడిగించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను వాలంటీర్లుఅందరూ విన్నవించుకుంటున్నారు.

## మూలమల్లలో బిజెపి ఆవిర్భావ వేడుకలు

**అమరచింత, (సింగిడి):** భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపడడమే బిజెపి లక్ష్యమని ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ బిజెపిపార్టీ అధ్యక్షులు రవి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ ఏకాత్మ మానవత సైతాంతిక పునాదులపై ఏర్పడి దేశ నిర్మాణంలోసమర్పణ భావంతో అంకుటిత దీక్షతో కృషి చేస్తున్న కార్యకర్తల బలమున్న పార్టీబిజెపి అని అన్నారు. సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తూదేశానికి పూర్వ వైభవం తీసుకురావడమే బిజెపి ముఖ్య లక్ష్మని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో చరిత్రను తిరగరాస్తు మూడవసారి సొంతమెజార్టీతో కేంద్రంలో అధికారం చేపట్టడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలుకేంద్రంలోనే కాకుండా కుటుంబ పాలన అంతం చేస్తూ తెలంగాణలో బిజెపిఅధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణఅభివృద్ధి కోసం కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంచిల్లి గవ్వ ఇవ్వడం లేదని దుష్ప్రచారం చేయడం తగదని అన్నారు. రానున్నరోజుల్లో పార్టీ బలోపేతం కోసం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతికార్యకర్త ప్రతిజ్ఞ తీసుకొని ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల నాయకులు భగవంతు రెడ్డి, వార్డు మెంబర్ సైక అరుణ చంద్రాయుడు యువ నాయకులు శివశంకర్, దేవేందర్, సతీష్, అరుణ్, మధు, భాస్కర్,శ్రీకాంత్, మహేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ఆర్టీసీ బస్టాండ్ ఎండీ ఆకస్మిక తనిఖీ



**కోదాడ,(సింగిడి):** కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌ను టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా డిపో ఆవరణలో మొక్కను నాటి, అనంతరం బస్టాండ్‌లోని ప్రయాణికుల సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. టికెట్ కౌంటర్లు, వేచి ఉండే ప్రదేశాలు, పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కోవిడ్ అనంతరం ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, అవసరానికి అనుగు ణంగా మరిన్ని బస్సులు నడపాలనే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో అదనపు సర్వీసులు ఏర్పాటు చేసి, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బస్సులు సమయపాలనతో నడవడం తప్పనిసరి అని, ఎటువంటి ఆలస్యాలు జరగకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం అందేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభమైన, అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాలు కల్పించడం సంస్థ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రయాణికుల అభిప్రాయాలను సేకరించి, సేవలను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఆర్ ఎం జాన్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ సుచరిత, జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు ఉన్నారు.

## డీసీఎంఎస్, సిఈఓపై
# చర్యలు తీసుకోవాలి

**నల్లగొండ (సింగిడి):** :డీసీఎంఎస్, సి ఈ ఓ పై చర్యలు తీసుకోవాలని సోమవారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకెపి సెంటర్లు గతంలో పిఏసిఎస్, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడిచేవని నేడు డి సి ఎం ఎస్ ల ద్వారా అవి నడుపుతున్నారని వాటి కేటాయింపుల్లో 50% డీసీఎంఎస్లకు 50 శాతం బయట వ్యక్తులకు కట్టబెట్టుతున్నారని వారు ఆరోపించారు. ఈ కేటాయింపులతో మహిళా సంఘాలకు,ప్యాస్ తీవ్ర నష్టం జరుగుతుందని వారన్నారు. దీంతో రైతులకు కూడా నష్టమే అని వారు ఆరోపించారు వినతి పత్రం అందించిన వారిలో కిరణ్ జయరాజ్, కందుల లక్ష్మయ్య, మమ్మద్ నజీర్, కత్తుల సన్నీ, స్వామి తదితరులు ఉన్నారు.

# ఆగిన మగ్గాలు... అగమ్యగోచరంగా నేతన్నల బతుకులు

### రూ.250 కోట్ల యూనిఫాం ఆర్డర్లు రద్దు .. చేనేత కుటుంబాల్లో ఆందోళన

**నల్లబెల్లి,(సింగిడి): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ప్రభుత్వంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న చేనేత కార్మికుల బతుకులు ఒక్కసారిగా సంక్షోభంలోకి నెట్టివేయబడ్డాయి. విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీకి సంబంధించిన భారీ ఆర్డర్లను ప్రభుత్వం రద్దు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా నేతన్నల మగ్గాలు ఆగిపోయాయి. ఇప్పటికే తయారవుతున్న వస్త్రాలు మధ్యలోనే నిలిచిపోవడంతో వేలాది కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడిపోయాయి.**





గత 40 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్‌ల తయారీ బాధ్యతలను అప్పటి ఆప్కో, ప్రస్తుతం టెస్కో ద్వారా చేనేత సహకార సంఘాలకు అప్పగిస్తూ వస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి లభిస్తూ వచ్చింది. అయితే ఈ ఏడాది విద్యాశాఖ ఈ ఆర్డర్లను రద్దు చేయడం రంగంపై తీవ్ర ప్రభావం చూపింది. రాష్ట్రవ్యాప్తంగా చేనేత సొసైటీలకు విద్యాశాఖ, గురుకులాల నుంచి వచ్చిన సుమారు రూ. 250 కోట్ల విలువైన ఆర్డర్లను నిలిపివేయడంతో ఉత్పత్తి ప్రక్రియ అస్తవ్యస్తమైంది. ఇదే సమయంలో పీఎంయూ ద్వారా ఓపెన్ టెండర్లను ఆహ్వానించడం కార్మికుల్లో మరింత ఆందోళన రేకెత్తిస్తోంది. ఇప్పటికే మగ్గాలపై సగం వరకు తయారైన వస్త్రాలు నిల్వలుగా పేరుకుపోయాయి. తయారైన వస్త్రాన్ని ఏమి చేయాలి? చేసిన అప్పులు ఎలా తీర్చాలి? అన్న ప్రశ్నలకు సమాధానం లేక సొసైటీ ప్రతినిధులు, కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది నేతన్నలు అప్పులపాలై, పనిలేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఉమ్మడి వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్, సిద్దిపేట జిల్లాల్లో లక్షకు పైగా కుటుంబాలు చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నాయి. ఇప్పటికే అనేక సొసైటీలు మూతపడగా, తాజా పరిణామం మరింత ప్రమాదకరంగా మారిందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం యూనిఫామ్ ఆర్డర్ల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభించేది. సంక్షేమ వసతి గృహాలకు టవల్స్, దుప్పట్లు వంటి వస్త్రాలను కూడా చేనేత సంఘాలే తయారు చేసేవి. ఈసారి ఆర్డర్ రద్దుతో ఆ ఉపాధి పూర్తిగా దెబ్బతింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఓపెన్ టెండర్లను రద్దు చేసి, గతంలాగే టెస్కో ద్వారా ఆర్డర్లు కేటాయించాలని చేనేత కార్మికులు, సొసైటీ ప్రతినిధులు కోరుతున్నారు. లేకపోతే నేతన్నల జీవనోపాధి పూర్తిగా కుప్పకూలే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

మంత్రి కమలాకర్, చేనేత కార్మికుడు, కొత్తవాడ (వరంగల్):
"ఆర్డర్లు రద్దు చేయడం వల్ల నేత కార్మికులు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది.

వెంటనే టెండర్లు రద్దు చేసి టెస్కో ద్వారా కొనుగోలు చేయాలి."
తాటి సంపత్, చేనేత కార్మికుడు:

"ఈ ఆర్డర్లు లేకపోతే మాకు ఉపాధి లేదు. కుటుంబాన్ని పోషించడం కష్టమవుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

"పూర్ణ చందర్, చేనేత కార్మికుడు:
"పనిని చేనేత సహకార సంఘాలకు అప్పగించి మమ్మల్ని కాపాడాలి. లేకపోతే మేమంతా రోడ్డున పడతాం.

## మునుగోడులో 6 గ్యారంటీలను అమలు చేయలేని
# రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం

**మునుగోడు, (సింగిడి):** మునుగోడు మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, ఎలక్షన్ల సమయంలో ఉదయ సముద్రం ప్రాజెక్ట్ నుండి మునుగోడు మండలానికి కాలువ పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తానని స్వంత డబ్బులతోనే చేస్తానని డబ్బా కొట్టి హామీ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి ఇప్పటి వరకు ఆ పనులు పూర్తి చేయకపోవడం దురదృష్టకరం అన్నారు. రైతుల పక్షాన నిలబడి ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలను బెదిరిస్తూ, తొక్కిపట్టి నారా తీస్తా మని హెచ్చరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. మునుగోడును అభివృద్ధి చేయలేని రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండు చేశారు. శివన్నగూడెం ప్రాజెక్ట్ నుండి మునుగోడు కు నీళ్లు అందిం చలేని రాజ గోపాల్ రెడ్డి వెంటనే రాజీనామా చేసి వారు వాళ్ల ఇంటికి పరిమితం కావాలని అన్నారు. మునుగోడు కాంగ్రెస్ నాయకులారా ఖబర్దార్ మీ తాటాకు సప్పులకు భయపడే వాళ్లం కాదు. బి ఆర్ ఎస్ పార్టీ



ప్రజల పార్టీ... ప్రజలు ఉద్యమం చేసి కొట్లాడి తెచ్చుకున్న పార్టీ అలాంటి పార్టీకి ఆపత్తి వస్తే ప్రజలందరూ ఒకటై కాంగ్రెస్ పార్టీని భూమి లో కప్పేస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలాడి అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, ఇప్పటికి కూడా మోసం చేస్తూనే ఉందని, త్వరలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఎమ్మెల్యే సార్... ! మునుగోడు అభివృద్ధి ప్రజల కండ్లలో చూడండి అభివృద్ధి ఎలా జరుగుతుందో తెలుస్తుంది. మీ నాయకుల కళ్ళల్లో నుంచి చూస్తే చెయ్యనిది కూడా చేసినట్టుగా కనిపిస్తుం దని ఎద్దేవ చేశారు. ప్రజలే ముఖ్యం, ప్రజలు చెప్పిందే చేయాలి.. ప్రజల మాట వినాలి. అప్పుడే మునుగోడు బాగుపడుతుంది. అధికారం లోకి వచ్చి మీరు మూడు సంవత్సరాలు కావొస్తుంది. మునుగోడు మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. మీరు అభివృద్ధి చేస్తారేమో అని కండ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురు చూసిన ప్రజలు ఒత్తులు కాలిపోయాయి తప్ప అభివృద్ధి ఏ మాత్రం జరగలేదని... ప్రజలకు కూడా అర్థమయిపోయింది రాజ గోపాల్ రెడ్డి అభివృద్ధి చేయడని... నియోజకవర్గ వ్యాప్తంగా తెలిసిపోయింది మునుగోడు పని ఇంతేనని. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వేసిన శిలాఫలకలను పీకి మానసిక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు. మందుల సత్యం, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, మండల నాయకులు మదనబోయిన పరమేష్ యాదవ్, సర్పంచ్ నన్నూరి భూపతి రెడ్డి, సర్పంచ్ పొలగొని సైదులు గౌడ్, సర్పంచ్ గజ్జల బాలరాజ్, సర్పంచ్ జంగిలి సాంబయ్య, నల్గొండ అంజి, మారగొని అంజయ్య, పందుల రవి, దెందె మల్లేష్, లింగస్వామి, జిట్టగొని మల్లేష్, గుర్రాల సురేష్, లోకేష్, కరుణాకర్, పందుల సురేష్, రాంబాబు, యాదగిరి, నరసింహా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికన్ సామ్రాజ్య వాద దాడులను వ్యతిరేకిద్దాం

### ప్రపంచ శాంతి కోసం కృషి చేద్దాం

**గద్వాల (సింగిడి):** అమెరికన్ సామ్రాజ వాద దాడులను ముక్తకంఠంగా వ్యతిరేకిద్దామని ప్రపంచ శాంతి కోసం జరిగే పోరాటంలో భారతదేశ ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అఖిల పక్ష పార్టీలు, ఉద్యోగ ఉపాధ్యాయ, సామాజిక ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ లోని వైయస్సార్ చౌరస్తా వరకు యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో చమురు నిల్వ లపై ఆధిపత్యం కోసం అమెరికా చేస్తున్న వలసవాద సామ్రాజవాద దాడులను భారతదేశ ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. భారతదేశం కూడా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడిందని, భారత రాజ్యాంగంలో విదేశాంగ విధానంలో వలసవాద సామ్రాజ్యవాద దాడులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు ఉద్యమాలకు అండగా ఉంటామని రాసుకున్నా మన్నారు. విదేశాంగ విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం, బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రపంచ యుద్ధాల వల్ల ఆర్థిక రాజకీయ సామాజిక వ్యవస్థలు కుప్పకూలుతున్నాయని, ఆకలి పేదరికం దారిద్రం పెరిగి ప్రపంచ వినాశనానికి కారణం అవుతున్నాయని తక్షణమే అమెరికా ఇరాన్ పై




చేస్తున్న దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, న్యాయవాది మధుసూదన్ బాబు,ప్రభాకర్,ఏ. వెంకటస్వామి,కుర్వ పల్లయ్య, ఉప్పేర్ నరసింహ,వీవీ నరసింహ, మాల శ్రీనివాస్,వినోద్ ,హుస్సేన్, నర్మద, అరుణ, రవి,వాల్మీకి ,మోహన్,మాచర్ల ప్రకాష్ ప్రవీణ్,కార్తిక్, ఏసు రాజు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన







**వనపర్తి ప్రతినిధి,(సింగిడి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని జెడ్‌పి హెచ్ ఎస్ బాలుర పాఠశాలలో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగాఫుడ్ సేఫ్టీ వాకతాన్ ర్యాలీని విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అధికారులు తనిఖీ చేశారు. అనంతరంఫుడ్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, సీఎంఓప్రతాప్ రెడ్డి, ఏఎమ్ఓ మహానంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీ,మధ్యాహ్న భోజన ఇంచార్జ్ సి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్సిసి సాయిబాబా, రవీందర్ గౌడ్, నరేష్, నిరంజనయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఈస్టర్ పండుగ... ఎద్దుల బండలాగుడు పోటీలు



**గద్వాల (సింగిడి):** సోమవారం అయిజ మున్సిపాలిటీ ఎస్సీ కాలనీలో ఈస్టర్ పండుగ వేడుక సందర్భంగా ఎడ్ల బండలాగుడు పోటీలను స్థానిక ఎం బి బేతేలు చర్చి రెవ.సీమోను ప్రార్థనలు చేసిన అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి మరియు సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి హాజరై బండ లాగా పోటీలను ప్రారంభించారు బండలాగుడు పోటీల బహుమతుల దాతలుమొదటి బహుమతి 20వేలు 15వార్డు కౌన్సిలర్ సులోచనమ్మ రవీందర్,రెండో బహుమతి 15వేలు 16వార్డు కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి మూడోవ బహుమతి 10వేలు3 వార్డు కౌన్సిలర్ సంతోషమ్మ మైనర్ బాబు, నాలుగో బహుమతి 8వేలు నాలుగో వార్డ్ ఇంచార్జ్ బి జ్యోతి ఐదో బహుమతి 6వేలు జీవరత్నం అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్ మద్దిలేటి, మైనర్ బాబు , సులోచనమ్మ రవీంద్ర, మహబూబ్ పాష, చిన్ని కృష్ణ, నాలుగో వార్డ్ ఇంచార్జ్ బి జ్యోతి, మాజీ




కౌన్సిలర్ రాజు నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబశివుడు, దేవేందర్, తెలుగు రాముడు, రఘు గౌడ్, ఈరన్న, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షాలు, మైబు తదితరులు పాల్గొన్నారు.

## బూత్‌స్థాయిలో ఓటర్ సవరణ త్వరలో ప్రారంభం
## తహశీల్దార్ పి. చంద్రశేఖర్



**కోహెడ, (సింగిడి):** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ఓటర్ జాబితా ప్రక్షాళన కార్యక్ర మంపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీలార్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో "సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమం--2026" త్వరలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానుందని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ఓటర్ జాబితాలో ఉన్న లోపాలను సవరించడం, బోగస్ ఓటర్లను తొలగించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం అని పేర్కొ న్నారు. ప్రతి బూత్ పరిధిలో బూత్ లెవెల్ అధికారుల ద్వారా ఈ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించబడుతుం దని చెప్పారు. రాజకీయ పార్టీలు కూడా తమ బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, పారదర్శకంగా నిర్వహించేం దుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగులు



**చింతపల్లి, (సింగిడి):** దేవరకొండ ఆర్టీసీ డిపో ఉద్యోగులు తమ విధుల పట్ల నిజాయితీ చాటుకున్న సంఘటన సోమవారం జరిగింది. దేవరకొండ నుంచి బయలుదేరిన నడిగడ్డ మ్యారేజ్ స్పెషల్ బస్సులో ఓ ప్రయాణికుడు రూ. 50,000 విలువైన లాప్ టాప్ తో కూడిన బ్యాగును బస్సులో మర్చిపోయి నడిగడ్డ లో దిగిపోయినాడు. బస్సులో ఉన్న బ్యాగును గమనించిన డ్రైవర్ బి. యాదయ్య బ్యాగును భద్రపరిచి డిపో అధికారులకు తెలియజేశారు. విచారణ జరిపి దేవరకొండ డిపో లో బాధిత ప్రయాణికునికి లాప్ టాప్ తో కూడిన బ్యాగును అందజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ యాదయ్యను డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఐ3దీప్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ
# టీకాలు తప్పనిసరి



**చింతపల్లి,(సింగిడి):** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం ఉచిత టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్య అధికారి డా. భాను కిరణ్ మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యం కోసం తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి టీకా పశువులకు ఎంతో ముఖ్యమని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు , ఎల్ ఎస్ ఏ రాహుల్, గణేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా డబుల్ ఇండ్లను
# లబ్ధిదారులకు అందిస్తాం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ (సింగిడి):** ఈ నెలాఖరులోగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్. అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ ఇండ్లను పరిశీలించారు. వారు ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల పనుల పురోగతిని సమీక్షించారు. తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, ప్లంబింగ్ పనులు, టాయిలెట్లు, కిచెన్ ఏర్పాట్లు, రోడ్లు మరియు డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వారు మాట్లాడుతూ ఇళ్లన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం చేసి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. లబ్ధిదారులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా గృహ నిర్మాణం పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ఆర్ అండ్‌బిఎస్ఈ శ్రీధర్‌రెడ్డి,కలెక్టర్ వెంట ఉన్నారు .

## కొట్లాట కేసుల్లో ఇరు వర్గాలకు జైలు

**కోదాడ(సింగిడి):** కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో జరిగిన ఇరువర్గాల ఘర్షణ కేసుల్లో కోదాడ మొదటి అదనపు న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఒక కేసులో 6 మందికి ఒక్కొక్కరికి రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ. 2,000 జరిమానా విధించగా, మరో కేసులో నలుగురికి ఒక్కొక్కరికి రూ. 1,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి మహమ్మద్ ఉమర్ తీర్పు ప్రకటించారు. వివరాల్లోకి వెళితే, 2017జూలైలో కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో కలకుంట రంగయ్య వర్గం, కలకుంట సర్వయ్య వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనపై కలకుంట కృష్ణయ్య, కలకుంట వెంకట రాములు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు అప్పటి ఎస్ఐ ఎం. విజయ ప్రకాష్ రెండు కేసులు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి అభియోగ పత్రాలను కోర్టులో సమర్పించగా, న్యాయమూర్తి సాక్ష్యాధారా లను పరిశీలించి ఈ మేరకు తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున ఎండీ గౌస్ పాషా, కె. కళ్యాణి వాదనలు వినిపిం చగా, కోర్టు కానిస్టేబుల్ పల్లా నరేష్ సహకరించారు. ఈ విషయాన్ని కోదాడ రూరల్ ఎస్ఐ సీహెచ్ గోపాల్ రెడ్డి వెల్లడించారు.

## మరాఠీ మణిదీప్‌కు 'దళిత రత్న' అవార్డు



**కోహెడ, (సింగిడి):** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన సామ్రాట్ అశోక ఫౌండేషన్ వ్యవస్థాప కులు మరాఠీ మణిదీప్‌కు ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డు లభించింది. దళిత హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన చేస్తున్న నిరంతర పోరాటానికి గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానం చేశారు. మణిదీప్ గత కొన్నేళ్లుగా దళిత, బహుజన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ పేదలకు ఉచిత విద్య, వైద్య సదుపాయాలు అందించేందుకు విశేషంగా పనిచేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డుతో సత్కరించింది. బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ అల్లిబిల్లి మహేందర్, ఇటుక రాజు చేతుల మీదుగా మణిదీప్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, మణిదీప్ సేవలు సమాజానికి ఆదర్శం గా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈఅవార్డు తనపై ఉన్న బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి కృషి చేస్తానని మణిదీప్ తెలిపారు. ప్రభుత్వానికి, అవార్డు కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### యాదవ సంఘం అధ్యక్షుడిగా
## మళ్లీ సంతోష్ యాదవ్



**కోహెడ, (సింగిడి):** సిద్దిపేట జిల్లా కోహెడ మండల యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సంతోష్ యాదవ్‌ను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఆయన అందించిన సేవలను గుర్తించి సభ్యులు రెండోసారి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచిన యాదవ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతంతో పాటు నిరుపేద యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటానని, సామాజిక ఐక్యత కోసం కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. సంతోష్ యాదవ్ ఎన్నికపై మండలంలోని యాదవ సంఘం నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## పత్తిపాకలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం.



**ధర్మారం, (సింగిడి):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంద్భంగా ఈ రోజు పత్తిపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి మిఠాయి పంచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ధర్మారం మండల ఉపాధ్యక్షులు బైరి చంద్రశేఖర్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం మాట్లాడుతూ దేశంలో బీజేపీ ఘనంగా విస్తరిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంది అని అన్నారు., రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా ప్రభుత్వం వస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యమంలో గ్రామ సీనియర్ నాయకులు ఆకుల లచ్చయ్య, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సూత్రపు మహేష్, శేఖర్, గంగరాజు,అజయ్, మహేందర్ , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**కొల్చారం (సింగిడి):** భారతీయ జనతా పార్టీ ఇద్దరితో మొదలైన ప్రయాణం నేడు కోట్ల మందికి చేరువైన విజయప్రస్థానం ... జాతీయవాదమే మా పార్టీకి పునాది – కుహనా లౌకిక వాదానికి సమాధి.– భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఏటిగడ్డ మాందాపూర్ లో బూత్ అధ్యక్షుడు తలారి శేఖర్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంతుల హరీష్ పటేల్ మండల్ ఉపాధ్యక్షుడు ఎలాకుర్తి వెంకట్ అలాగే కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఉషయ్య మరియు జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్ రాంపూర్ మాజీ ఎంపిటిసి యాదగిరి కిష్టాపూర్ బూత్ అధ్యక్షుడు సాదుల దుర్గాప్రసాద్ రాంపూర్ భూత అధ్యక్షుడు ఆకుల కృష్ణ అలాగే మందాపూర్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సివిఎంసి నూతన కార్యవర్గం ఎన్నిక




**కొడంగల్, (సింగిడి)::** దళిత బహుజన శ్రామిక యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కొడంగల్ (సివిఎంసి)సిటిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డిబిఎస్ యు జిల్లా కార్యదర్శి లింగం సాయిలు తెలిపారు. సివిఎంసి కన్వీనర్ గా చింతల్ దిండి శేఖర్, కోకన్వీనర్ కావలి ఆశమ్మ, కార్యవర్గ సభ్యులు గా ప్యాలమద్ది మొగులప్ప, సాయప్ప, అంజిలప్ప, భారతమ్మ, హన్మంతు లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో డిబిఎస్ యు నాయకులు నరసింహ, బాలరాజు, కొత్తూరు బాలు,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### నాకు బతకాలని ఉంది
# అన్నా.. కాపాడండి!
## నిరుపేద యువతికి అండగా నిలిచిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి (సింగిడి)::**
"నాకు బతకాలని ఉంది అన్నా.. ఎలాగైనా నా ప్రాణాలు కాపాడండి" అంటూ కన్నీళ్లతో వేడుకున్న ఒక యువతి ఆవేదన జగ్గారెడ్డి మనసును కరిగించింది. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

**క్యాన్సర్‌తో పోరాటం.. కన్నీళ్లలో కుటుంబం**

జహీరాబాద్ నియోజకవర్గం, కోహిర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒక యువతి గత కొంతకాలంగా ప్రాణాంతక వ్యాధితో పోరాడుతోంది. క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధి సోకడంతో, ఆమె తల్లిదండ్రులు ఉన్నదంతా అమ్మి ఇప్పటివరకు 5 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. చికిత్స పూర్తి కావాలంటే మరో 5 లక్షల రూపాయలు అవసరమని, లేకపోతే ప్రాణాలు దక్కవని వైద్యులు చెప్పడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది.

**జగ్గారెడ్డి 'దర్బార్'లో ఆర్తనాదం**

ప్రతి శనివారం తన నివాసం వద్ద ప్రజల సమస్యలు వినేందుకు జగ్గారెడ్డి నిర్వహించే 'దర్బార్' కార్యక్రమానికి ఆ యువతి తన



తల్లిదండ్రులతో కలిసి వచ్చింది. జగ్గారెడ్డిని చూడగానే ఆ యువతి కన్నీరు మున్నీరు అవుతూ, "నేను ఇంకా బతకాలి అన్నా.. మమ్మల్ని ఆదుకోండి" అని ప్రాధేయపడింది. వెంటనే స్పందించిన జగ్గారెడ్డి, ఆ యువతిని దగ్గరకు పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఏ ఆస్పత్రిలో చికిత్స జరుగుతోంది? ఇంకా ఎంత కాలం ట్రీట్మెంట్ అవసరం? వంటి వివరాలు తెలుసుకున్న ఆయన, ఆ కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయారు.

**"నేను ఉన్నాను.. భయపడకు!"**

"నువ్వు అధైర్యపడకు చెల్లెమ్మా.. నీ ప్రాణాలు కాపాడే బాధ్యత నాది" అంటూ జగ్గారెడ్డి ఆ యువతికి కొండంత భరోసా ఇచ్చారు. చికిత్సకు అవసరమైన మిగిలిన 5 లక్షల రూపాయలను తానే స్వయంగా అందిస్తానని అక్కడికక్కడే హామీ ఇచ్చారు.

**కదిలించిన జగ్గారెడ్డి మానవత్వం**

ఆపదలో ఉన్నామంటూ వచ్చిన వారిని ఖాళీ చేతులతో పంపని జగ్గారెడ్డి మనసును చూసి అక్కడ ఉన్నవారంతా భావోద్వేగానికి లోనయ్యారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమ బిడ్డకు పునర్జన్మ ప్రసాదించిన జగ్గారెడ్డికి ఆ యువతి ఆమె తల్లిదండ్రులు చేతులెత్తి మొక్కి, కృతజ్ఞతలు తెలుపుతూ వెనుదిరిగారు. రాజకీయ నాయకుడంటే కేవలం అధికారం మాత్రమే కాదు, ప్రజా సేవలో దైవత్వాన్ని చూసే గొప్ప మనసు ఉండాలని జగ్గారెడ్డి మరోసారి నిరూపించారు.

## కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు
### ఘనంగా బి టి రణదివే వర్ధంతి

**కల్వకుర్తి, (సింగిడి):::** కార్మిక హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడు బి టి రణదివే అని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణం లోని సివిల్ సప్లై గోదాం ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో,సి ఐ టి యు ఆవిర్భావ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదివే 36వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు బి టి రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ బిటి ఆర్ గొప్ప కమ్యూనిస్టు నాయకుడని ఈ దేశకార్మికవర్గానికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. సిఐటియు ఆవిర్భావ జాతీయ అధ్యక్షులు బి టి రణదివే మన మధ్య లేకపోయినా ఆయన వదిలి వెళ్లిన ఆశయాలు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్క సి ఐ టి యు కార్మికుని బాధ్యతఅని అన్నారు. బి.టి. రణ దివే దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ప్రభుత్వ రంగ పరిశ్రమలకు పరిరక్షణ కోసం కార్మికుల హక్కుల కోసం, శ్రామిక, మహిళల హక్కుల కోసం కృషి చేశారని తెలిపారు. 1904లో బొంబాయిలో జన్మించిన బిటి రణదివే 1970లో సిఐటియు ఏర్పాటు చేసి దేశ వ్యాప్తంగా కార్మికులను ఏకం చేసి ఎన్నో ఉద్యమాలు చేపట్టారన్నారు. ముఖ్యంగా 1974లో రైల్వే కార్మికుల సమ్మె దేశంలో సంచలనం సృష్టించిందన్నారు. సమ్మెపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించగా రైల్వే కార్మికులకు దేశవ్యాప్తంగా ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. రైతులు, వ్యవసాయ కూలీల పోరాటాలకు సిఐటియు కార్మిక వర్గం అండగా ఉండాలని 1973లో కరువు వచ్చినప్పుడు కార్మిక వర్గం మొత్తం రైతులకు రైతు కూలీలకు అండగా ఉండాలని, శ్రామిక మహిళల హక్కుల కోసం వారి సమస్యల పట్ల ప్రత్యేక వేదిక అవసరమని 1979లో మొదటిసారిగా చెన్నైలో సదస్సు నిర్వహించారు. బీటీ రణదివే గొప్ప ధైర్యశాలి అని 1931లో బొంబాయిలో గాంధీజీ ఒక బహిరంగ సభలో ప్రసంగం ఇస్తుండగా వేదిక ఎక్కి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ఉరిశిక్ష మీరట్ కుట్ర కేసు విషయంలో గాంధీజీని బహిరంగంగా వేదికపై నిలదీసిన వ్యక్తిఅని అన్నారు. 1990లో ఆయన మరణించే వరకు భారత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లపై చివరి వరకు పోరాడిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఐసిఈయు కల్వకుర్తి బ్రాంచ్ కార్యదర్శి లక్ష్మణాచారి, సివిల్ సప్లై గోదాము హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ బాలయ్య,ఎల్ఐసి యూనియన్ అధ్యక్షులు పాషా, నాగేష్ వ్యవసాయ కార్మికసంఘం నాయకులు మీసాల వెంకటయ్య,డబల్‌బెడ్‌రూమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి నరసింహ్మ, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు జగన్, బాల స్వామి, సిఐటియు నాయకులు యాదయ్య, నరేష్,కృష్ణ, బీరయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు వేతనాల పెంపుదల

### శంషాబాద్ జోనల్ కమిషనర్ డి చంద్రకళ

**రాజేంద్రనగర్ (సింగిడి)::** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతనాల పెంపుదలకు సోమవారం శంషాబాద్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిలింగ్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు జోనల్ కమిషనర్ డి చంద్రకళ అన్నారు. శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని నిర్వహించిన స్టాండింగ్ కౌన్సిలింగ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... గతంలో మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తూ ప్రస్తుతం జిహెచ్ఎంసి పరిధిలో కొనసాగుతున్న పారిశుద్ధ కార్మికుల వేతనాల పెంపు అంశంపై ఆమోదం లభించిందని ఆమె అన్నారు. ఈ నిర్ణయం ద్వారా , ఇప్పటివరకు పాత మున్సిపాలిటీ వేతనాలు పొందుతున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇకనుంచి జిహెచ్ఎంసి వేతనాల ప్రకారం జీతాలు చెల్లించబడతాయని అన్నారు. ఈ పెంపు నిర్ణయం పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి, వారి కుటుంబ ఆర్థిక భద్రతకు ఎంతో మేలు చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు. నిత్యం నగర పరిశుభ్రత, ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం జిహెచ్ఎంసి ఈ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని తెలియజేశారు. జిహెచ్ఎంసి పారిశుద్ధ్య విభాగం బలోపేతానికి, కార్మిక సంక్షేమ సంస్థ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## చేవెళ్లలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**చేవెళ్ల (సింగిడి):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రం లో చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పార్టీ స్థాపకులు అటల్ జీ అద్వానీ గుర్తుచేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ సేవే లక్ష్యంగా ఏర్పడి నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీగా ఎదిగిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని రాబోయే రోజుల్లో భారతదేశం మొత్తం కూడా బీజేపీ అధికారం లోకి వస్తుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ కోసం పని చేయాలని అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి భూత్ లో జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్స్ పేదోళ్ల దయాకర్ మనీషా అనంత్ రెడ్డి మీనాక్షి సత్యనారాయణ బీజేపీ నాయకులు మాణిక్య రెడ్డి ఇంద్రసేన రెడ్డి అశోక్ పత్తి సత్యనారాయణ విఠల్ రెడ్డి జయశంకర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రమణ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి సత్యనారాయణ బాలయ్య మధుసూధాన్ రెడ్డి రిషికేశ్ శివరాం చందు ప్రవీణ్ శేఖర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి అభిలాష్ మహిపాల్ రెడ్డి పాగా వెంకటేష్ కృష్ణ రెడ్డి పవన్ కరుణాకర్ ప్రకాష్ జయసింహ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



### అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన 30వ వార్డు కౌన్సిలర్
### డ్రైనేజీ ల నిర్మాణానికి ప్రణాళికలు



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30వ వార్డు లో గల కాసిం గల్లీలో మురికి కాలువల నిర్మాణం కోసం మున్సిపల్ ఏ ఈ తో కలిసి పరిశీలించిన కౌన్సిలర్ చందా రాజు. ఈ సందర్భంగా చందా రాజు మాట్లాడుతూ, వార్డు ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించాల్సిన మురికి కాల్వలల ప్రాంతాలను మున్సిపల్ అధికారితో కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు. కాల్వల నిర్మాణానికి అంచనాల సిద్ధం చేసి తదుపరి వచ్చే నిధులను లభ్యతను బట్టి త్వరలోనే నూతన మురికి కాలువ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వార్డు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తాను పనిచేస్తానని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.

## "ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే" అవగాహన ర్యాలీ



**కొత్తగూడెం, (సింగిడి):** ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం పట్టణంలో విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముర్రేడు వాగు బ్రిడ్జి నుంచి రైల్వే స్టేషన్ వరకు సాగిన ఈ ర్యాలీకి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, ప్రజలు ఆహార విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆహార భద్రతకు సంబంధించిన నిబంధనలను కచ్చితంగా పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మార్కెట్లలో లభించే అనారోగ్యకరమైన ఆహార పదార్థాలను నివారించి, పరిశుభ్రమైన మరియు సురక్షితమైన ఆహారాన్ని మాత్రమే వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ర్యాలీ ద్వారా ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహన పెంపొందించడం ముఖ్య లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ ప్రసాద్, ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎన్‌సీడీ) డాక్టర్ మధువరణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శరత్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ప్రతాప్, డాక్టర్ హరీష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ దినేష్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, డిపిఎంవో మోహన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హెల్త్ సూపర్వైజర్లు, ఏఎనఎంలు, ఆశా వర్కర్లు, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.



### అత్తింటి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



**జమ్మికుంట, (సింగిడి):** అత్తింటి వేధింపులు భరించలేక ఓ వివాహిత మహిళ పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందింది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన శివరాత్రి కవిత కొమురయ్యల కూతురు వాణి(29) అనే మహిళను దామెర గ్రామానికి చెందిన అలకుంట కుమార్ కు ఇచ్చి వివాహం చేశారు. ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత అదనపు కట్నం కోసం అల్లుడు కుమార్ వాణిని వేధింప సాగాడు. అదనంగా 5 లక్షల రూపాయల కట్నం తీసుకురావాలని వేధించడంతోపాటు పుట్టింటికి పంపించాడు. పుట్టింటికి వచ్చిన అల్లుడు కుమార్ కట్నం తీసుకొని రాకపోతే ఇక్కడే ఉండాలని చెప్పి వెళ్లిపోవడంతో ఆ బాధను భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్స చేయించి అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తన కూతురు సోమవారం మృతి చెందినట్లు తండ్రి కొమురయ్య ఫిర్యాదు చేశాడు. బాధితురాలు తండ్రి ఫిర్యాదు మేరకు అల్లుడు కుమార్, తల్లి లచ్చమ్మ ,తండ్రి సారయ్య, అన్న రాజులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

### కబ్జా చేసిన వారిపై
## చర్యలు తీసుకోవాలి



**సిద్దిపేట (సింగిడి):** సిద్దిపేట జిల్లా మద్దూర్ మండలం గాగిళ్లపూర్ గ్రామం లో జీపీ స్థలాన్ని వాటర్ ప్లాంట్ నిర్మాణం పేరుతో కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ గౌడుగు బాలరాజు, వార్డు సభ్యులు సోమవారంప్రజావాణిలో అధికారులకుఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ పంచాయతీకి చెందిన స్థలాన్ని వాటర్ ప్లాంట్ ఏర్పాటు పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించారనిఆరోపించారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గౌడుగు బాలరాజు మాజీ సర్పంచ్ మేక సంతోష్, బొల్లు చంద్రమౌళి వార్డ్ మెంబర్లు మేక రామాంజనేయులు ఏలూరు పరుశరాములు పాల్గొన్నారు .

### ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోమల
## నివారణ చర్యలు చేపట్టండి
### ప్రజావాణిలో వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నేత వీరారెడ్డి నరేందర్ రెడ్డి.




**కుత్బుల్లాపూర్, (సింగిడి)::** ప్రజల ఆరోగ్య రక్షణకు దోమల నివారణ చర్యలు చేపట్టాలని సోమ వారం నిర్వహించిన జీడిమెట్ల సర్కిల్ కార్యాలయం ప్రజావాణి లో బి ఆర్ ఎస్ నేత వీరారెడ్డి నరేందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. సుచిత్ర పరిసర ప్రాంతాల్లోని వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, వెన్నలగడ్డ, బౌధానగర్, దుర్గా ఎస్టేట్, జీడిమెట్ల గ్రామం, గోదావరి హోమ్స్ సమీప కాలనీలలో గత కొన్ని నెలలుగా ఫాగింగ్ నిర్వహించక పోవడంతో దోమల సమస్య తీవ్రంగా పెరిగింది. దీంతో ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులను వెంటనే స్పందించి, ఈ ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని వీరారెడ్డి నరేందర్ రెడ్డి ప్రజావాణిలో అందించిన వినతిపత్రంలో వివరించారు.

### పెరుగుతున్న ఉష్ణోగ్రతల పట్ల
## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**వికారాబాద్ (సింగిడి):** పెరుగుతున్న ఉష్ణగ్రతలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నవాబుపేట తహసీ ల్దార్ జెవాళ్ళ బుచ్చయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ కార్యా లయానికి రిజిస్ట్రేషన్ కోసం వచ్చే రైతులు ఉదయం 9:15 గంటల నుండి 6 గంటలకు వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అదే విధంగా కుల,ఆదాయ,మొదలైన రెవిన్యూ సమస్యల పై సంప్రదించాలని అన్నారు. మండుతున్న ఎండల దృశ్య అదనంగా 9.15 నిమిషా లకే అధికారులు ఆఫీస్ కు రావడం జరుగుతుందని, రైతులకు సేవ చేయాలనే ఉద్యేశంతోనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. రిజిస్ట్రేషన్ కోసం అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శుక్రవారం
10-7-2026

## నా ఎదుగుదల జీర్ణించుకోలేక ఆరోపణలు..

-సముద్రాల ఉపసర్పంచ్ సింగరయ్య



**కోహెడ, (సింగిడి):** కోహెడ మండలం సముద్రాల గ్రామ ఉపసర్పంచ్ సింగరయ్యపై వెల్లుల బాలవ్వ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు.గతంలో బాలవ్వ గ్రామైక్య సంఘంలో వివో కార్యదర్శిగా పనిచేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో అధికారులకు తెలియజేయకుండా వార్డు సభ్యురాలిగా నామినేషన్ వేసిందని, ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు రాజీనామా చేయాలని సూచించగా ఆమె రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఆమె ఓడిపోయినప్పటికీ మళ్లీ కార్యదర్శిగా కొనసాగాలని ప్రయత్నించడం సరికాదన్నారు. గ్రామసభలో కార్యదర్శి నియామకంపై ఎలాంటి ప్రశ్నలు లేవనెత్తలేదని, అనంతరం ఐకెపి అధికారి ఆదిగా కొత్త వ్యక్తిని నియమించినట్లు తెలిపిందన్నారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యత మేరకు స్పందించానని, కానీ దీనిని రాజకీయంగా మలుస్తున్నారని ఆరోపించారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సమస్యను ప్రేరేపిస్తున్నారని తెలిపారు.తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, తాను ఎవరినీ బెదిరించలేదని సింగరయ్య స్పష్టం చేశారు.

## అడవిలో నీటి కొరత నివారణకు సాసర్ పిట్లు


అటవీశాఖ ప్రత్యేక చర్యలు



**అశ్వాపురం, (సింగిడి):** మణుగూరు డివిజన్ అశ్వాపురం రేంజ్ పరిధిలో ఎరవెండి సెక్షన్కు చెందిన తుమ్మలచెరువు బీట్లో వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో సాసర్ పిట్లలో నీటిని నింపే కార్యక్రమాన్ని చేపట్టారు.వేసవి కాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అడవుల్లో సహజ జలవనరులు ఎండిపోవడం వంటి జంతువులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అటవీశాఖ ముందస్తు చర్యగా సాసర్ పిట్లను ఏర్పాటు చేసి, వాటిలో నిరంతరంగా నీటిని నింపే కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి రమేష్ ఆధ్వర్యంలో మొండికుంట గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో నీటి సరఫరా ఏర్పాటు చేశారు. పిట్లలో నీరు అందుబాటులో ఉండటంతో తరచూ వన్యప్రాణుల సంచారం పెరుగుతుందని, వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు కోరారు.వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటమే కాకుండా అడవుల్లో జీవవైవిధ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.

## 365 ఫుడ్కోర్ట్ నూతన ప్రాజెక్ట్కి భూమిపూజ

శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ..



**పాలేరు,(తల్లంపాడు),(సింగిడి):** ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు నందు నూతనంగా ఎస్వీఎస్ గ్రూప్ నిర్మిస్తున్న 365 ఫుడ్ కోర్టు నూతన ప్రాజెక్ట్ బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించా రారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమకు విచ్చేసిన ఖమ్మం రూరల్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ టేకులపల్లి మాజీ సొసైటీ అధ్యక్షుడు బీరెడ్డి నాగ చంద్రారెడ్డి కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి నాగండ్ల కోటేశ్వరరావు వికెపాటి జనార్దన్ మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ పోట్ల శ్రీకాంత్ యూత్ అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో

## కేసు నమోదు

కీసర మండల డివిజన్ అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్



**కీసర,(సింగిడి)::** కీసర సర్కిల్, కీసర మండల డివిజన్ అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఓటు బ్యాంక్ రాజకీయాలలో భాగంగా ముస్లిమ్ లను రెచ్చ గొడుతు భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ నాయకులను కార్యకర్తలను చంపాలని, లేకుంటే మమ్మల్ని కాపాడే వారు ఎవ్వరులేదని, నాగపూర్ నమాజ్ చేసే సమయంలో దగ్గరకి వచ్చి చంపాలని ఖురాన్ లో రాసి ఉన్నదని, రెచ్చ గొట్టే మాటలు మాట్లాడినందుకు కీసర పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగారం మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి, జిల్లా సెక్రెటరీ బోడ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రాగుల అశోక్ ముదిరాజ్, మెట్టు కృష్ణ యాదవ్, కొంటూకూరి నాగేష్, మండల ప్రధాన కార్యదర్శులు నల్ల వెంకటరెడ్డి, అబ్బబోయిన నారాణ్ ముదిరాజ్, గోసుల శ్రీనివాస్, నక్క కిషోర్, కోల మల్లేష్ యాదవ్, బర్డవార్ అంజనేయులు, కోల శ్రీనివాస్ యాదవ్, బత్తుల అంజనేయులు, దుర్గం వేణు యాదవ్, బత్తుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపన్నులో 5%రిబేట్ను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, (సింగిడి):** ఇంటి పన్ను వసూళ్లలో రాష్ట్ర ప్రభు త్వం 5% రిబేట్ ఏర్పాటు చేయగా మున్సిపల్ పరిధిలోని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ వార్డులలో ఇంటి పన్ను వసూళ్లలో పాల్గొని ప్రజలకు ఇంటి పన్ను వసూళ్లలో 5% రిబేట్ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అందులో భాగంగా జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి ముక్క జితేందర్ గుప్తా ఐదుశాతం రిబేట్తో రూ.69వేలను మున్సిపల్ అధికారులకు చెల్లించి పట్టణ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఆయన మాట్లా డుతూ, పట్టణం అభివృద్ధి చెందాలంటే ప్రజల సకాలంలో పన్నులు చెల్లించాలని రాష్ట్రప్రభుత్వం ముందస్తుగా పన్నులు చెల్లిస్తే 5శాతం రిబేట్ ప్రకటించడం అభినందనీయమని అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి పట్టణ ప్రణాళిక అధికారి శ్రీధర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానేరు రివర్ఫ్రంట్ పనులు వేగవంతం చేయాలి

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి నగరానికి కొత్త అందం తీసుకురావాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్, పర్యాటక, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పనుల పురోగతిని సమీక్షించారు. పూర్తైన పనులు, పెండింగ్ పనుల స్థితి, అవసరమైన నిధులు, భూ సేకరణ పురోగతి వంటి అంశాలపై చర్చించారు.భూ సేకరణను త్వరగా పూర్తి చేసి, అందుబాటులో ఉన్న బడ్జెట్ ప్రకా రం మిగిలిన పనులను చేపట్టాలని తెలిపారు. అందంగా తీర్చిదిద్దే పనులు, రెలింగ్, తోటల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే బైపాస్ రోడ్ నుండి రివర్ ఫ్రంట్ వరకు రహదారి కనెక్టివిటీ పనులను ప్రాధాన్యంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఇరిగేషన్, పర్యాటక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రాజెక్టును పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

ఐపీఎస్ విద్యాసంస్థల అధినేతలు. మాటేటి కృష్ణప్రియ, సంజీవ్ కుమార్

ఐపీఎస్ లో ఫేర్వెల్ డే వేడుకలు







**సుల్తానాబాద్, (సింగిడి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగా లని ఐపీఎస్ అ ధినేతలు మాటేటి కృష్ణప్రియ, సం జీవ్ కుమార్ పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ మం డల కేం ద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠ శాలలో బుధవారం ఫేర్వెల్ డే వేడుకలను అత్యంత ఘ నంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ నిర్వహించినఈకార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆక ట్టుకున్నాయి. ప్రత్యేకంగా నృత్య ప్రదర్శ నలు, పాటలు, వినోదాత్మక కార్యక్ర మాలు హాజరైన వారిని అలరిం చాయి. విద్యార్థులు తమ పాఠ శాల జీవితంలోని అనుభవాలను పంచుకుం టూ భావోద్వేగానికి లోనయ్యారు. ఐపీఎస్ అధినేతలు మాట్లా డుతూ,విద్యార్థు లు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించా రు.పాఠశాల అందించిన విలువలను ఎప్పటికీ గుర్తుంచుకో వాలన్నారు.ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# పదవ వార్డులో ముమ్మరంగా ప్రజా పాలన అభివృద్ధి పనులు

మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత... ప్రజాపాలనతో సమస్యల పరిష్కారం




**సుల్తానాబాద్, (సింగిడి):** పదవ వార్డులో పురవీధుల్లో ముమ్మరంగా అభివృ ద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో సమస్యలు పరిష్కారం చేసుకోవడంతోపాటు, అభి వృద్ధి పనులు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్ర భుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవా రం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. జూ నియర్ కళాశాలతో పాటు పలు వాడలో ప్రజా పా లన ప్రగతి ప్రణాళిక నిర్వహించారు, ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాల య చైర్మన్ అంతటి అ న్నయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ప లువురు కౌన్సిలర్లు, వాకర్స్, మునిసిపల్

### అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రం



**మంథని (సింగిడి):** గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ ఆర్జీ 1జీఎం లలిత్ కుమార్ను కలిసి వినతిపత్రం అందజేశారు. బుధవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్, సీనియర్ నాయకులు కుదుదుల రవి, నరేష్రావులు ఆర్జీ 1 జీఎం లలిత్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలవతో సన్మానించి సత్కరించారు. జీఎం నూతనంగా ఎన్నికైన సర్పంచు లను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు పలు విషయా లపైన చర్చించారు. దుబ్బపల్లి, చిల్లపల్లి గ్రామాలలో నిరుపేదలకు ఉపాధి హామీ పథకం లేనందున పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంగా పేద ప్రజలకు ఉపాధి నిమిత్తం సింగరేణి ప్లాంటేషన్ లో ఉపాధి పని చూపించగలరని కోరారు. గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలించేందుకు సహకరించాలని తెలిపారు. గ్రామపంచాయతీ లో పలుఅభివృద్ధి పనులకునిధులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఉద్యోగంలేని నిరుద్యోగులకు విటిసి ఇవ్వ డం కొరకు కృషి చేయాలని వారు తెలిపారు. గ్రామస్తులకు మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసుకున్నందుకు సహకరించాలని తెలి పారు. పదోతరగతి, ఇంటర్మీడి యట్ ఉత్తీర్ణత అయిన మహిళలకు నూతనంగా జీవనోపాధి పొందేందుకు సహకరించాలని వారు జీఎం తో కలిసి చర్చించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను వంచిస్తోంది...

దళిత బంధు సాధన నేతల ఆగ్రహం



**మంథని, (సింగిడి):** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైం దని, దళితులను బీసీలను మైనారిటీ వర్గాలను వంచిస్తోందని దళిత బంధు సాధన సమితి నాయకులు తీవ్రంగా విమర్శించారు. మంథని ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత బంధు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గద్దల శంకర్, మంథని డివిజన్ దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు ఊట్ల శ్రీను మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రకటించిన 'అంబేద్కర్ అభయహస్తం' పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే అధికారం లోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల కాలం గడిచినా ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని ఆరోపించారు. మంథని నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే అర్హులైన 132 కుటుంబాలకు దళిత బంధు నిధులు మంజూరైనా, వాటిని విడుదల చేయకుం డా నిలిపివేశా రని నేతలు ఆరోపించారు. కలెక్టర్ ఖాతాలో పడిన నిధులను కూడా విడుదల చేయకుండా ఆలస్యం చేస్తున్నా రని తక్షణమే ఆ నిధులను విడుదల చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో దళితులకు అండగా ఉంటామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించడం సరికాదని నేతలు హెచ్చరించారు. తక్షణమే దళిత బంధు, అభయహస్తం పథకాల నిధులను విడుదల చేసి, అర్హులైన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.దళితులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగిస్తున్నా రని ఆరోపిస్తూ, సమస్యను వెంటనే పరిష్కరించకపోతే గ్రామ గ్రామాన ప్రజ లను చైతన్య పరచి ప్రభుత్వంపై ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని నేతలు హెచ్చ రించారు. ఈ విలేకరుల సమావేశంలో మంతెన లక్ష్మణ్, మంథని డివిజన్ దళిత సంఘం సీనియర్ నాయకులు,అవునూరి రాజలింగం కమాన్పూర్ మండల దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు, మంత్రి రాజబాబు రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి తోటపల్లి రాజబాబు, దళిత బంధు మంథని డివిజన్ నాయకులు జూల రమేష్, మేకల వెంకటస్వామి, గువ్వల రాజు, జనగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాలు





**పెద్దపల్లి (సింగిడి):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా పి.సి.పి.యన్.డి.టి.అడ్వైజరి కమిటి సమావేశంను డా.కె.ప్రమోద్కుమార్, అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినయని పేర్కొన్నారు. వీటిలో ప్రతి నెల 5 నుండి10 కేంద్రాలను తనిఖీ చేస్తూ,అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు.ఈనెల కూడా తనిఖీ నిర్వహించామన్నారు. గర్భస్థ శిశువు లింగనిర్ధారణ వ్యతిరేక చట్టం-1994 పి.సి.పి.ఎన్.డి.టి.ప్రకారం పుట్టబోయే బిడ్డ అడ,మగ అని చెప్పడంనేరం.లింగనిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగినవారికి మూడు 3 సం,రాల జైలు శిక్ష, రూ.10,000ల జరిమానా విధిం చడం జరుగుతుందన్నారు.జిల్లా వైద్య ఆరో గ్యశాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను కూడా ఫారం ఎఫ్ నింపడం ద్వారా వారి వివరాలను పొందుపరిచాలని కమిటీ సభ్యులు అన్నారు.ఈ సమావేశంలో డా.వి వాణిశ్రీ ప్రోగ్రాం అధికారి,ఎం.ఎచ్.ఎన్ డా.బి శ్రీరాములు డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ,డా.బి కిరణ్ ప్రోగ్రాం అధికారి,డా.యం.అనూష రెడ్డి,పిల్లల వైద్య నిపుణులు,శ్రీ కె.రాజగోపాల్,రెడ్ క్రాస్ సోసైటి,అధ్యక్షులు,స్వప్న జిల్లా సమైక్య అధ్యక్షురాలు,ఎస్.వెంకటేశ్వర్లు,జిల్లా మాస్ మీడియా ఉప అధికారి పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై సమావేశం




**కోదాడ,(సింగిడి):** కోదాడ ఆర్టీసీ డిపోలో ఎస్సీ, ఎస్టీ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిపో కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా రీజియన్ నాయకులు కొర్ర లింగా నాయక్, డి.వి. రత్నం, కడియం రమేష్ మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం సాధించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిపో నాయకులు కె.వి. రత్నం, అంజలి, రామ్మూర్తి, రాంబాబు, జ్యోతి, సుధ, సంజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత..

అండగా నిలిచిన ఆటో యూనియన్



**జమ్మికుంట (సింగిడి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికిచెందిన నేరెళ్ళ రంజిత్ ఆకస్మికంగా మరణించడంతో వారి కుటుంబానికి అండగా ఉన్నామంటు కొత్తపల్లి ఆటోయూనియన్ ప్రెసిడెంట్ పసరగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు మడిపల్లి కొత్తపల్లి శ్రీరాములపల్లి కనగర్తి గుండేడు ఆటో డ్రైవర్లు నేరెళ్ళ రంజిత్ కుమారుడుఅభిబార్య అనితని కలిసి 20.000 ఇరువదివేలరుపాయలు పోస్టుఆపీసులోపిక్స్.డు డిపాజిట్. చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో ల్యాదల్ల మల్లేష్ దరుగుల కుమార్.సురేష్ శ్రీహరి శ్రీదర్ శ్రావన్ రాము బద్రి అనిల్ శ్రీనాద్ రాజు అభిబ్ ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

అమరచింతలో సిపిఐ 3వరోజు

## గడపగడపకు ప్రచారం




**అమరచింత, (సింగిడి):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏప్రిల్ ఒకటి నుండి పది వరకు గడపగడపకు సిపిఐ అనే కార్యక్రమాన్ని అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో పార్టీ నాయకులు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. బుధ వారం మున్సిపాలిటీ కేంద్రంలోని పలు వార్డులో గడపగడపకు సిపిఐ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సిపిఐ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని కరపత్రాల ద్వారా ప్రచారం చేపట్టారు. అలాగే పార్టీ బలోపేతానికి సమస్యల పరిష్కారానికి విరాళాల సేకరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వి భాస్కర్, పట్టణ కార్యదర్శి రవీందర్, శ్యాంసుందర్ లక్ష్మినారాయణ, సౌలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకలు పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్

**మహాదేవపూర్, (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాచకట్ల మురళి మనవరాలు పెళ్లివేడుకలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్ అస్రార్, కాంగ్రెస్ నాయకుడు సమ్మయ్యలు పాల్గొన్నారు.

## దళితులకుఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



**మిర్యాలగూడ (సింగిడి):** ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమములో భాగంగా బుధవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కలిసి ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు మాదిగ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకపంగు కాశయ్య మాదిగ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ చీమలపాటి వెంకటయ్య జిల్లా నాయకులు పరంగీ రంజిత్ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు అందుగుల లక్ష్మణ్ కొండేటి మధు ఏర్పుల వెంకన్న ఎడ్ల నాగరాజు పాలడుగు క్రాంతి, వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

అనంతగిరి ఉద్యమకారుల

## ఫోరం అధ్యక్షుడిగా సైదులు



**కోదాడ, (సింగిడి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో అనంతగిరి మండల కమిటీని బుధవారం ప్రకటించారు. ధారావత్ సైదులను అధ్యక్షుడిగా, రాజ్యంను ఉపాధ్యక్షురాలిగా, బచ్చల సుధాకర్ను ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమం, అమరుల కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏలేశ్వరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 34వ డివిజన్ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం




**మంచిర్యాల, (సింగిడి):** మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేయర్ మధుకర్ పేర్కొన్నారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 34వ డివిజన్ లో పర్యటించారు. డివిజన్ లో సమస్యలను తెలుసు కొని పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. 34వ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ అగ్గు సాగర్, మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ఆఫీసర్ ,అధికారులు,సిబ్బంది , స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్-అలైవ్' కార్యక్రమం

## 13 నుంచి 18 వరకు వారాంత అవగాహన చర్యలు

### ప్రజల సహకారం కీలకం: సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్, (సింగిడి):** రోడ్డు ప్రమాదాల రహిత సమాజం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 'అరైవ్--అలైవ్' రహదారి భద్రతా కార్యక్రమంపై పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా 99 రోజుల కార్యాచరణలో ఈ నెల 13 నుంచి 18 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రోజువారీ కార్యాచరణను అధికారులకు వివరించారు. తొలి రోజు గ్రామ స్థాయిలో రహదారి భద్రత కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. రెండో రోజు వాహనదారులు, విద్యార్థులతో ట్రాఫిక్ నిబంధనల పాటనపై ప్రమాణ స్వీకారం నిర్వహిస్తారు. మూడో రోజు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు, జీబ్రా దాటులు, రహదారి గుర్తులను సరిచేస్తారు. నాల్గో రోజు పాఠశాలల వద్ద భద్రత చర్యలు చేపట్టి విద్యార్థుల్లో ట్రాఫిక్ క్రమశిక్షణపై అవగాహన పెంచుతారు. ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు తనిఖీలు నిర్వహించి హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై దృష్టి సారిస్తారు. ఐదో రోజు ప్రమాదం జరిగిన తొలి గంటలో చికిత్స ప్రాముఖ్యతపై ప్రజలకు వివరించనున్నారు. చివరి రోజు జరిమానాలు విధించకుండా కేవలం కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకురావాలని నిర్ణయించారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత అని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. నిబంధనల పట్ల నిర్లక్ష్యం ప్రాణనష్టానికి దారితీస్తుందని హెచ్చరించారు. సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర సహకార బ్యాంకు పురోగతిపై కలెక్టర్ సంతృప్తి

## వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి సమన్వయంతో జిల్లా అభివృద్ధికి దిశానిర్దేశం

**కరీంనగర్, (సింగిడి)** శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ చిత్ర మిశ్రా కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు సిబ్బంది చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఆర్థిక ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. ఉత్పత్తి సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి బ్యాంకు సహకారం అందించాలని కోరారు. అలాగే నమూనా రైతు ఉత్పత్తిదారుల సంస్థల క్షేత్ర సందర్శనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలులో చురుకైన పాత్ర పోషించాలని సూచిస్తూ, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో నిర్మితమైన భారీ ధాన్య నిల్వ గోదాములు, వరి మిల్లులు, జలవనరుల అభివృద్ధి పథకం, అలాగే ప్రధానమంత్రి కుసుమ్ పథకం కింద ఐదు సంఘాలలో నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సౌర విద్యుత్ కేంద్రాల పురోగతిని సమీక్షించారు. ఈ విధానాలను ఇతర ప్రాంతాల్లో కూడా అమలు చేయాలని ఆదేశించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన రూ.10,000 కోట్ల వ్యాపార లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో



బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్లు శ్రీధర్, రియాజోద్దీన్, ఉప జనరల్ మేనేజర్లు, సహాయ జనరల్ మేనేజర్లు, విభాగాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గసాగర్‌కు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం కావాలి...

### పరిసర 11 గ్రామాల రైతులకు ఉపశమనం

### మంత్రికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వినతి



**మెట్‌పల్లి, (సింగిడి)** మండలం జగ్గసాగర్ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కోరారు. శుక్రవారం మెట్‌పల్లి వ్యవ సాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా జగ్గసాగర్ సర్పంచ్ పుల్ల సాయగౌడ్ ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం సమర్పించారు. జగ్గసాగర్‌లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే పరిసర 11 గ్రామాల రైతులకుసౌకర్యం కలగడమే కాకుండా, రవాణా ఖర్చులు తగ్గి సమయానికి పంటను విక్రయించే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పిస్తూ ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేపట్టాలని, మార్క్‌ఫెడ్ అధికారులు తక్షణమే స్థలాన్ని పరిశీలించి కేంద్రం ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో పుప్పాల గంగాధర్, అల్లూరి మహేందర్ రెడ్డి, నర్సారెడ్డి, రాజారెడ్డి, నరసయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక రోగం హోమియోతోనే మాయం

## కొండూరి రవీందర్ రావు.. త్రైస్విద హోమియో కేర్ ఆస్పత్రి ప్రారంభం






**కరీంనగర్, (సింగిడి)** దీర్ఘకాలిక వ్యాధులకు సంపూర్ణ ఆరోగ్యం హోమియో వైద్యంతోనే సాధ్యమని, రాబోయే రోజుల్లో హోమియో వైద్యంపై ప్రజల్లో అవగాహన మరింత పెరుగుతుందని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ డాక్టర్స్ స్ట్రీట్‌లో ట్రైస్విద హోమియో కేర్ ఆస్పత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పూర్వ కాలంలో ఇంగ్లీష్ మందులు అందుబాటులో లేని సమయంలో అనేక రోగాలను హోమియోపతి ద్వారా నయం చేసేవారని తెలిపారు. భవిష్యత్తులో కూడా దీర్ఘకాలిక వ్యాధులకు హోమియో, ఆయుర్వేద వైద్యం శాశ్వత పరిష్కారం చూపగలవని అభిప్రాయపడ్డారు. కరీంనగర్ పట్టణానికి చెందిన పింగళి అన్వేష్, పింగళి అలేఖ్య అన్నాచెల్లెలు స్థాపించిన ఈ ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు సంపాదించాలని సూచించారు. కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ పింగళి రమేష్ సంతానమైన అలేఖ్య, అన్వేష్‌లు వైద్య రంగంలో నైపుణ్యం సాధించి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

**తక్కువ ఖర్చుతో మెరుగైన సేవలు**

జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతం నుండి పట్టుదలతో చదివి హోమియో వైద్యులుగా ఎదిగిన అలేఖ్య,



అన్వేష్‌లకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ప్రస్తుతం ప్రజలు ఇంగ్లీష్ మందుల కంటే హోమియో వైద్యంపై ఆసక్తి చూపుతున్నారని, దీర్ఘకాలిక రోగాలకు హోమియో వైద్యం మంచి పరిష్కారంగా మారుతోందని తెలిపారు.

**మెరుగైన సేవలే లక్ష్యం**

కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ పింగళి రమేష్ మాట్లాడుతూ, పేదలకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఆసుపత్రి లక్ష్యమని తెలిపారు. 24 గంటల వైద్య సేవలు అందిస్తామని, సాధారణ చికిత్సలతో నయం కాని రోగాలకు కూడా హోమియోపతి ద్వారా ఉపశమనం కలిగించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వైద్యులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో

## స్కూల్ యూనిఫామ్ కుట్టడంలో శిక్షణ



**జమ్మికుంట(సింగిడి)** రాష్ట్ర ప్రభుత్వం, మిషన్ డైరెక్టర్ ఆఫ్ మెప్మా ఆదేశాల మేరకు మహిళా సంఘాల సభ్యులకు స్కూల్ యూనిఫాం కుట్టడంలో నైపుణ్యాభివృద్ధి కల్పించేందుకు జమ్మికుంట మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. స్వరూప రాణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిడి స్వరూప రాణి మాట్లాడుతూ, మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు పెంపొందించి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యం. మహిళలు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పెంచుకోవాలి" అని పేర్కొన్నారు. మహిళలు ఇప్పటికే ఇంటి వద్ద టైలరింగ్ పనులు చేస్తున్నారని, ఈ శిక్షణ ద్వారా వారికి మరింత సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో 41 మంది మహిళా సంఘ సభ్యులు పాల్గొంటున్నారని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాలుగు రోజులపాటు శిక్షణ కొనసాగుతుందని వివరించారు. శిక్షణ పొందుతున్న సభ్యులకు మధ్యాహ్న భోజనంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ శ్రీవాణి, ఇంచార్జ్ ష్ర జ్యోతి, స్వరూప, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ పారిశుద్ధ్యంలో

# సరికొత్త అధ్యాయం..

## ఏండ్ల నాటి పూడికకు సర్పంచ్ పోలు సంపత్ చెక్!



**హుస్నాబాద్, (సింగిడి)** హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామ అభివృద్ధిలో భాగంగా పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ పోలు సంపత్ వినూత్న కార్యక్ర మాన్ని చేపట్టారు. గ్రామంలోని మురుగు కాలువల్లో ఏండ్ల తరబడిగా పేరుకుపో యిన మట్టి, పూడికను తొలగించే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. సాధారణంగా ఇలాంటి పనులను పారిశుద్ధ్య కార్మికులకు అప్పగించి వదిలేయకుండా, సర్పంచ్ స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి దగ్గరుండి పనులను పర్యవేక్షించడం విశేషం. దశాబ్ద కాలంగా కాలువల్లో పేరుకుపోయిన మట్టి వల్ల మురుగునీరు నిలిచిపోయి, దుర్వాసనతో పాటు దోమల బెడద తీవ్రంగా ఉన్న తరుణంలో, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ బృహత్తర కార్యం కోసం ఆయన ప్రత్యేకంగా లేబర్‌ను ఏర్పాటు చేసి, కాలువల లోపలి పొరల్లో గడ్డకట్టిన మట్టిని సైతం పూర్తిగా వెలికితీయిస్తున్నారు. సర్పంచ్ పోలు సంపత్ స్వయంగా ప్రతి గల్లీ తిరుగుతూ, ఎక్కడెక్కడ కాలువలు పూడిపోయాయో గుర్తించి, కూలీలకు తగిన సూచనలు ఇస్తూ పనులను వేగవంతం చేస్తున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఆయన గంటల తరబడి అక్కడే ఉండి, ప్రతి అడుగు కాలువ శుభ్రపడేలా చూస్తున్నారు. నిధుల సమస్యను సాకుగా చూపకుండా, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఆయన చూపిస్తున్న ఈ చొరవ పట్ల గాంధీనగర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏండ్ల తరబడిగా పేరుకుపోయిన మట్టిని తీయించడం వల్ల మురుగునీటి పారుదల సాఫీగా జరగడమే కాకుండా, అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉండదని భావిస్తున్నారు. ఒక ప్రజా ప్రతినిధి ఇలా స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ, అంకితభావంతో పనిచేస్తుండటం హుస్నాబాద్ మండలంలోని మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామాన్ని పారిశుద్ధ్యంలో మేటిగా నిలబెట్టే వరకు తన కృషి కొనసాగుతుందని సర్పంచ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రైతు పంటకు న్యాయం: మంత్రి లక్ష్మణ్ కుమార్

## ప్రభుత్వం హామీతో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మెట్ పల్లి (సింగిడి)** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రా లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఊరట కలిగించేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. మొక్కజొన్న పంటకు ప్రభుత్వం రూ.2400 మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు మధ్యవర్తుల పాలవకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు వచ్చి పంటను విక్రయించుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వాల ప్రాధాన్యత అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తూకం, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రైతులు తమ పంటను తేమ ప్రమాణాలకు అను గుణంగా శుభ్రంగా తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారులు, తహసీల్దార్లు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో యూకేజీ

# విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక

### విద్యను ఆనందదాయకంగా మార్చే లక్ష్యంతో సృజనాత్మక కార్యక్రమాలు

**కరీంనగర్, (సింగిడి)** భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో యూకేజీ పూర్తిచేసుకున్న విద్యార్థుల కోసం గ్రాడ్యుయేషన్ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు చిన్ననాటి నుంచే విషయాలపై సమగ్ర అవగాహన కల్పిస్తూ విశ్లేషణాత్మక బోధన అవసరమని పేర్కొన్నారు. తదుపరి తరగతిలోకి ప్రవేశించే సందర్భంగా ఈ వేడుకను నిర్వహిస్తారని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆసక్తిని పెంపొందించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ల ప్రదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యను ఆనందదాయకంగా మార్చేందుకు, విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల అభ్యాసం, అభివృద్ధికి ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. పాఠశాల స్థాపననాటి నుంచి ఈ వేడుకను సంప్రదాయంగా నిర్వహిస్తూ, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం

## అఖిలపక్షం సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



**జమ్మికుంట, (సింగిడి)** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మున్సిపల్ కార్యాలయంలో దళిత సంఘాల నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి సమావేశం నిర్వహించేవారు. ఈ సంవత్సరం నూతనంగా ఏర్పడిన మున్సిపల్ పాలకవర్గం అంబేద్కర్ జయంతి వేడుకలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు దళిత సంఘాల నేతలతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల సలహాలు సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారికంగా తూతూ మంత్రంగా నిర్వహించకుండా ఒక ప్రత్యేకత చాటుకునే విధంగా నూతన ఒరవడికి ఈ పాలకవర్గం ఆధ్వర్యంలో నాంది పలకడం జరుగుతుందని అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఉదయం వేళ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించి సాయంత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో భారీ సభను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ముందస్తుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా పాఠశాలలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వ హించి గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు అందజేయడం జరుగుతుందని వెల్లడిం చారు. ఉమ్మడి జమ్మికుంట మండలంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు దళిత సంఘాల నేతలు పెద్ద మొత్తంలో సభకు వచ్చి విజయవంతం చేయాలని తదుపరి మున్సిపల్ చైర్మన్ గా ఎవరు ఎన్నికైనప్పటికీ ఇదే తరహాలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండే విధంగా ఈ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి సీనియర్ కాంగ్రెస్



నాయకులు అరుకాల వీరేశలింగం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో అనేక సూత్రాలు రాసి వారి ఎదుగుదలకు కృషి చేయడం జరిగిందని ఆయన చూపిన మార్గంలో ఆయన యొక్క జయంతి వేడుకలను కనుల పండుగగా నిర్వహించేందుకు ఈ పాలకవర్గం తీసుకుంటున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 14న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే జయంతి సభను విజయవంతం చేయాలని దీనిలో భాగంగా ప్రముఖ పాటల రచయిత మిట్టపల్లి సురేందర్ తో పాటు స్థానిక గాయకులు రామంచ భరత్ అంబాల ప్రభాకర్ తో పాటు మరికొంతమందిని ఆహ్వానించి కళాబృందాల చేత అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులతోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు



**ధర్మపురి (సింగిడి)** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించినట్లుధర్మపురి ఎస్ఐ జి. మహేష్ తెలిపారు. శుక్రవారంజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు "అరైవ్ అలైవ్ " కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై దృష్టి సారించిన పోలీసులు, మైనర్‌లు వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి కేసులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. డ్రైవ్ సందర్భంగా మొత్తం 3 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 11 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసి సంబంధితులపై జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని ప్రజలకు పోలీసులు అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్ట విరుద్ధమని, దాని వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా వేసవి సెలవుల సమయంలో పిల్లలు ఖాళీగా ఉండే నేపథ్యంలో వారికి వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ కూడా నిర్వహించారు.

# సివిల్ ఇంజనీరింగ్‌లో క్షేత్రస్థాయి విధులు అత్యంత ముఖ్యం



**హుజురాబాద్, (సింగిడి)** హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ విభాగం చివరి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు క్షేత్రస్థాయి విధులు ఎంతో కీలకమని, కేవలం ఆఫీసు పనులకే పరిమితం కాకుండా నిర్మాణ ప్రదేశాలు మరియు నీటిపారుదల ప్రాజెక్టుల వంటి ఫీల్డ్ వర్క్‌లో పనిచేయడా నికి సిద్ధంగా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అనుభవం గడించడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన వేతనాలు పొందే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విభాగాధిపతి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ చివరి సంవత్సరం విద్యార్థులకు ఇప్పటికే పలు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా ఉద్యోగ అవకాశాలు లభించాయని, కెరీర్ ప్రారంభంలో వచ్చే చిన్న అవకాశాలను కూడా అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ జి. మల్లయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సివిల్ విద్యార్థులు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌లలో నైపుణ్యం సాధించడం అవసరమని వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రజ్ఞ, దివ్య, రాణి, నిశాంత్, ఆలియా, జగన్, నవీన్, కిరణ్, మనోజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట హుండీఆదాయం రూ.20.39 లక్షలు



**జమ్మికుంట, (సింగిడి)** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు శుక్రవారం జరిగింది. మార్చి 17 నుంచి ఏప్రిల్ 10 వరకు 24 రోజుల హుండీ ఆదాయం 20,39,551 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. మిశ్రమ బంగారం 6 గ్రాములు ,మిశ్రమ వెండి 225 గ్రాములు వచ్చినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివిజన్ పరిశీలకులు సత్యనారాయణ, అర్చకులు శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్ శర్మ , ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్, సిబ్బంది మోహన్,మల్లారెడ్డి, సురేందర్ రావు, రమేష్,రాజు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమేష్ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు వేడుకలు..



**జమ్మికుంట, (సింగిడి)** విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ అన్నారు. కళాశాలలో శుక్రవారం డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఘనంగా వీడ్కోలు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని కన్న తల్లిదండ్రులకు, గురువులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్రీయ, కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించి ఉన్నత చదువులు చదవాలన్నారు. అలాగే కళాశాలలోని విద్యార్థులు మాట్లా డుతూ తమ జ్ఞాపకాలను, అనుభవాలను పంచుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి, విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్మంలో) వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, డా. కె. రాజేంద్రం, డా. కె. గణేష్, డా.ఎం. శామల, డా.కె. మాధవి, డా.సి. రాజకుమార్, కె. ఉమాకిరణ్, డా. ఇ.రవి, ఎల్. రవిందర్, పి.శ్రీనివాస్ రెడ్డి, పి. రవిప్రకాశ్ రావు, ఎన్.మమత, డా. శ్రీనివాస్, రమేష్, సాయికుమార్, అరుణ్ రాజ్, అనూష, స్వప్న పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

# కఠిన చర్యలు

### అరైవ్ అలైవ్ కార్యక్రమంతో ప్రజల్లో అవగాహన పెంపు: కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, (సింగిడి)** కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణను ప్రథమ లక్ష్యంగా తీసుకుని అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఈ దిశగా జిల్లా రోల్ మోడల్‌గా నిలిచేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రహదారి భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో జరుగుతున్న ప్రమాదాలకు ప్రధానంగా అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి మానవ తప్పిదాలే కారణమని అధికారులు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన "అరైవ్ అలైవ్"ను ఈ నెల 13 నుంచి అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. గ్రామాలు, మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో బాధ్యతను పెంపొందిస్తామని చెప్పారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ప్రమాదాల ప్రబల ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్ ఏర్పాటు చేయడం, పాఠశాలల వద్ద భద్రతా చర్యలు, డ్రైవర్లకు తనిఖీలు, గోల్డెన్ అవర్‌లో సహాయంపై అవగాహన వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. అలాగే ఒక రోజు జరిమానాల బదులు కౌన్సెలింగ్ నిర్వహించి వాహనదారుల్లో మార్పు తీసుకురావాలని నిర్ణయించారు. రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజల సహకారం అవసరమని అధికారులు కోరారు.

# మరో సస్పెన్స్ థ్రిల్లర్... వదల



సీనియర్ నటుడు జగపతిబాబు ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న సైకలాజికల్ థ్రిల్లర్ 'వదల' విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం ఈ నెల 17వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుండగా, ప్రస్తుతం చిత్ర బృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. ఈ చిత్రంలో లయ కథానాయికగా నటించగా, హృతిక శ్రీనివాస్ అత్యంత కీలక పాత్రలో కనిపించనున్నారు.



కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ట్రైలర్‌ను గమనిస్తే, మొదట ఒక సాధారణ కుటుంబ కథలా సినిమా ప్రారంభమవుతుంది. ఇరవై ఏళ్లుగా సంతోషకరమైన దాంపత్య జీవితాన్ని గడుపుతున్న దంపతులుగా జగపతిబాబు, లయ కనిపిస్తారు. ఒకరిపై ఒకరికి అపారమైన ప్రేమ, ఆప్యాయతతో జీవిస్తున్న వారి జీవితంలోకి అనూహ్యంగా ఓ యువతి ప్రవేశించడం కథను పూర్తిగా మలుపుతిప్పుతుంది. పక్కింటికి వచ్చిన ఆ యువతి జగపతిబాబు పాత్రపై ప్రమాదకరమైన స్థాయిలో మోజు పెంచుకోవడం, క్రమంగా అది వ్యామోహంగా మారడం ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. అదే సమయంలో లయ పాత్రకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులు రావడం, కుటుంబంపై ముప్పు పెరగడం కథలోని సస్పెన్స్‌ను మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో కుటుంబాన్ని కాపాడుకోవడానికి పోరాడే వ్యక్తిగా జగపతిబాబు కనిపిస్తున్నారు. కుటుంబ బాధ్యతలు, అనుకోని ప్రమాదం మధ్య చిక్కుకున్న వ్యక్తి పాత్రలో ఆయన నటన ట్రైలర్‌లోనే ఆకట్టుకుంటోంది. లయ కూడా సహజమైన నటనతో కుటుంబ భావోద్వేగాలను బలంగా ఆవిష్కరించినట్లు కనిపిస్తోంది. మరోవైపు హృతిక శ్రీనివాస్ పోషించిన పాత్ర ట్రైలర్‌కే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆమె హావభావాలు, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ మరోసారి థ్రిల్లర్ జానర్‌పై తన పట్టు చూపించినట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. కథలో ఎక్కడా సస్పెన్స్ తగ్గకుండా, అదే సమయంలో కుటుంబ భావోద్వేగాలను కూడా సమతుల్యంగా చూపించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆ యువతి అసలు ఉద్దేశం ఏమిటి? ఆమె జగపతిబాబు జీవితంలోకి ఎందుకు వచ్చింది? ఈ సంఘటనల వెనుక అసలు నిజం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలనే ఆసక్తిని ట్రైలర్ చివరి వరకు కొనసాగిస్తుంది. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ చోటా కె. నాయుడు అందించిన విజువల్స్ థ్రిల్లర్ మూడ్‌ను మరింత బలపరిచాయి. డార్క్ టోన్స్, విజువల్ ఫ్రేమింగ్ కథలోని ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. సంగీత దర్శకుడు కార్తీక్ కోడకండ్ల అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రతి సన్నివేశానికి అదనపు థ్రిల్‌ను జోడించింది.

వర్షంలో 12 గంటలపాటు షూటింగ్

మైసా కోసం అండర్ వాటర్‌లో

# రష్మిక సాహసం

ప్రేక్షకులను అలరించడం కోసం నటీనటులు ఎంత కష్టాన్నైనా భరిస్తారు. పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా తీసుకుంటారు. ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో చిరంజీవి హీరోగా రానున్న మెగా158 ఒకటైతే.. రష్మిక ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'మైసా' మరొకటి. ఈ చిత్రాల కోసం అటు చిరు.. ఇటు రష్మిక ఎంతో కష్టపడుతున్నారు. తాజాగా ఈ రెండు సినిమాల అప్‌డేట్స్‌ను ఆయా చిత్రబృందాలు పంచుకున్నాయి. మెగా 158లో వర్షంలో సీక్వెన్స్ కోసం చిరంజీవి 12 గంటలు ఏకధాటిగా షూటింగ్ చేయగా.. 'మైసా' కోసం రష్మిక అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో మెగా158 (వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన ఓ భారీ సెట్‌లో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఉదయం 4 గంటలకు వ్యాయామంతో తన రోజును ప్రారంభించే చిరంజీవి నిబద్ధత చూసి మా చిత్రబృందం ఆశ్చర్యపోయింది. అత్యంత కఠినమైన యాక్షన్ సన్నివేశాలను షూట్ చేయడం కోసం 12 గంటలు పట్టింది. వర్షంలో ఉండే ఈ సన్నివేశాన్ని చిరు ఎంతో కష్టపడి పూర్తి చేశారు. అందుకే ఆయన మెగాస్టార్ అయ్యారు అని టీమ్ పోస్ట్ చేసింది. 'మైసా' కోసం మునుపెన్నడూ లేనివిధంగా రష్మిక శ్రమిస్తున్నారని దర్శకుడు రవీంద్ర పుల్లె తెలిపిన విషయం తెలిసిందే. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతోన్న ఈ చిత్రంలో ఆమె.. గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం సవాలుతో కూడిన స్టంట్స్ చేసిన నటి.. తాజాగా అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. సినిమాలో ఈ సన్నివేశం చాలా ఆసక్తిగా ఉంటుందని టీమ్ వెల్లడించింది. ఈ చిత్రం కోసం అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ కెచా ఖంపక్డీ ఆధ్వర్యంలో రష్మిక శిక్షణ పొందారు.




సిన్మా సింగిడి
Cinma Singidi

శుక్రవారం
10-7-2026

జన నాయగన్


# విడుదలకు సిద్ధం



విజయ్ 'జన నాయగన్' కోసం అభిమానులు ఎన్నో నెలల నుంచి ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. సెన్సార్ సర్టిఫికెట్ ఆలస్యం కారణంగా నిలిచిపోయిన ఈ చిత్రం.. ఈ నెలలోనే విడుదల కావడం దాదాపు ఖాయంగానే కన్పిస్తోంది. దీనిపై కెనడా డిస్ట్రిబ్యూటర్ హింట్ ఇవ్వడంతో మరోసారి విడుదల తేదీపై చర్చ మొదలైంది. కెనడాకు చెందిన ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ యార్క్ సినిమాస్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేసింది. 'ఎట్టకేలకు మన దళపతి విజయ్ 'జన నాయగన్' సినిమాతో వెండితెరపై మెరిసేందుకు సిద్ధమయ్యారు. జులై 24 నుంచి కెనడాలో యార్క్ సినిమాస్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేస్తోంది' అంటూ ఓ పోస్టర్ పంచుకుంది. త్వరలోనే టికెట్ బుకింగ్స్ కూడా ఓపెన్ అవుతాయని తన పోస్ట్‌లో తెలిపింది. దీంతో ఈ తేదీకి రావడం దాదాపుగా ఖాయమైనట్లు తెలుస్తోంది. ఇక, దీనికి ఒక రోజు ముందుగానే భారత్‌లోనూ విడుదలయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. సెన్సార్ బోర్డు సూచించిన మార్పులకు చిత్రబృందం అంగీకరించింది. రెండు రోజుల్లో సెన్సార్ సర్టిఫికెట్ వస్తుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పనులు పూర్తికాగానే చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లకు జులై 24 విడుదలకు సిద్ధంగా ఉండాలని ఇప్పటికే సమాచారం అందినట్లు తెలుస్తోంది.

నెట్‌ఫ్లిక్స్‌లోకి

# వచ్చేసిన పెద్ది




రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'పెద్ది' నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, థియేటర్ వెర్షన్ కంటే ఓటీటీలో కొన్ని సీన్స్ యాడ్ చేశారు. రన్‌టైం కారణంగా కట్ చేసిన సన్నివేశాలను, థియేటర్‌లో విడుదలైయ్యాక తొలగించిన సీన్స్‌ను కూడా ఇందులో యాడ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో అభిమానులు ఖుష్ అవుతున్నారు. తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి వచ్చింది. కథేంటంటే.. విజయనగరం జిల్లాలోని కొండ కింద ఊరు అది. వందల మంది జీవనం సాగిస్తున్నా.. ప్రభుత్వ రికార్డుల్లో ఆ ఊరికి గుర్తింపు లేదు. అందుకే ఆ ఊరు అన్నా, అక్కడి నుంచి వచ్చిన మనుషులన్నా అందరికీ చిన్న చూపు. ఆ ఊళ్లో పుట్టి పెరిగిన వాడే పెద్ది (రామ్‌చరణ్). రోజూ విజయనగరం వెళ్లి కూలి పనులు చేస్తాడు. పేరుకి కూలీ అయినా క్రికెట్‌లో మాత్రం రాటుదేలిన ఆటగాడు. అందుకే విజయనగరం, బొబ్బిలి క్రికెట్ జట్లు వేలంలో పెద్దిని కొనేందుకు పోటీపడుతుంటాయి. ఆరు బంతులకు ఆరు సిక్సర్లు కొట్టగలిగిన మొనగాడైన పెద్దిని అంతా ఆట కూలీ అని పిలుస్తుంటారు. అలాంటి పెద్ది క్రికెట్‌ని వదిలి కుస్తీ క్రీడాకారుడిగా ఎందుకు మారాల్సి వచ్చింది? ఈ కథలో అచ్చియమ్మ (జాన్వీ కపూర్) ఎవరు? తన గ్రామం కోసం పెద్ది ఏం చేశాడు? అన్నదే సినిమా కథ.

# భారీ బడ్జెట్ చిత్రంగా టాక్సిస్

కేజీఎఫ్' సిరీస్‌తో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన యశ్ ప్రస్తుతం నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'టాక్సిక్'. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా ప్రారంభం నుంచే భారీ అంచనాలు నెలకొల్పింది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందిస్తున్నారు. సినిమా నిర్మాణ వ్యయం దాదాపు రూ. 500 కోట్లకు పైగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. యాక్షన్, హింసాత్మక నేపథ్యం, భారీ విజువల్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన రెండు గ్లింప్స్‌తో పాటు ఒక పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. తాజాగా ఈ సినిమా బడ్జెట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రచారం ప్రకారం, మొత్తం బడ్జెట్‌లో దాదాపు రూ. 100 కోట్లు ప్రధాన తారాగణం, దర్శకురాలు, కీలక సాంకేతిక నిపుణుల రెమ్యూనరేషన్లకే వెచ్చిస్తున్నట్లు తెలుస్తోంది. హీరో యశ్ ఈ సినిమా కోసం సుమారు రూ. 50 కోట్ల పారితోషికం తీసుకుంటున్నారని, అంతేకాకుండా సినిమా లాభాల్లో కూడా వాటా ఉండేలా ఒప్పందం చేసుకున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కియారా అద్వానీకి సుమారు రూ. 15 కోట్లు పారితోషికంగా అందుతున్నట్లు సమాచారం. కీలక పాత్రలో కనిపించనున్న నయనతారకు రూ. 12 కోట్లు, మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తున్న రుక్మిణి వసంత్‌కి రూ. 3 కోట్లు ఇస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అలాగే తారా సుతారియా, హ్యూమా ఖురేషిలకు చెరో రూ. 2 కోట్ల వరకు పారితోషికం చెల్లిస్తున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌తో పాటు ఇతర కీలక సాంకేతిక నిపుణుల పారితోషికాలు కలిపితే మొత్తం రెమ్యూనరేషన్ వ్యయం రూ. 100 కోట్ల మార్క్‌ను దాటే అవకాశముందని చర్చ జరుగుతోంది. కేవలం నటీనటుల పారితోషికాలే కాకుండా సినిమా నిర్మాణంపైనా భారీగా ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి భారీ సెట్లు, ప్రత్యేక ఆర్ట్ డైరెక్షన్, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్ ప్రధాన ఆకర్షణలుగా ఉండనున్నాయి. అందుకే ఆర్ట్ డిపార్ట్‌మెంట్, యాక్షన్ సీక్వెన్స్‌లు, సాంకేతిక అంశాలపై కూడా నిర్మాతలు భారీగా పెట్టుబడి పెడుతున్నట్లు సమాచారం



Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737